

2లో

## అడవిని వీడి జనజీవనంలోకి
# కిషన్ జీ భార్య

సుజాతక్క లొంగుబాటు..
ప్రస్తుతం పార్టీ కేంద్ర కమిటీ
సభ్యురాలుగా విధులు.. వివరాలు
వెల్లడించిన డీజీపీ జితేందర్

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
ఆదివారం 14, సెప్టెంబర్ 2025 16 పేజీలు




# పేటకు మహర్దశ పట్టనున్నదా..!

అశ్వారావుపేట, ప్రభాతవార్త

జాతీయ రహదారికి దూరమై మధన పడుతున్న అశ్వారావుపేట పరిసరాలవారికి ఊరట కలిగించే అంశమిది. దీనికి ఆనుకుని పొరుగునున్న జీలుగుమిల్లి మండలంలో "అత్యంత ప్రతిష్ఠాత్మక నావెల్ ఆయుధ గిడ్డంగి" ఆగమనానికి ముహూర్తం దగ్గరపడబోతున్నది. దీన్ని "నావెల్ ఆర్సెనల్" అని వ్యవహరిస్తారు. షుమారుగా ఈ ప్రాజెక్ట్‌కోసం గరిష్ఠంగా రూ.2000కోట్ల ప్రతిపాదిత అంచనాలున్నాయి. 1166 ఎకరాల విస్తీర్ణాన్ని భూసేకరణ ద్వారా తీసుకోబోతున్నారు. 2023 సంవత్సరంలోనే నాటి ఏలూరు పార్లమెంట్ సభ్యులు కోటగిరి శ్రీధర్‌బాబు దీనికి సంబంధించి చాలావరకూ పనులు పూర్తిచేయడమే కాకుండా., జనవరి 2024లో భూమిపూజ చేస్తామని ప్రకటించడం ఆ తర్వాత ప్రభుత్వం మారిపోవడం జరిగిపోయింది. ఈ ప్రాజెక్ట్ సమగ్ర వివరాలను ప్రభాతవార్త ఆనాడే వెల్లడించిన విషయం తెలిసిందే.

2లో

- మేము సైతం దేశరక్షణలో
- త్వరలో నావీ ఆయుధ గిడ్డంగి
- కేంద్ర ప్రభుత్వ ఆమోదం
- రూ.2000 కోట్ల అంచనాలు
- ఉమ్మడి రాష్ట్ర హద్దుల్లో యువతకు వరం
- అనుబంధ వ్యాపారాలకు ఆస్కారం
- ప్రత్యక్ష పరోక్ష ఉపాధి మార్గాలు
- 1166 ఎకరాల భూసేకరణ
- విశాఖ, కాకినాడ తీరప్రాంత గస్తీకి వెన్నుదన్ను
- వివరాలు వెల్లడించిన ఏలూరు ఎంపి
- నాటి వార్త నేటి నిజం

## రైతుల భగీరథ ప్రయత్నం
# సక్సెస్..

కరుణించిన కట్ట మైసమ్మ తల్లి



- ఈ పోరాటంలో రైతులదే పై చేయి
- శ్రమకు దక్కిన ఫలితం
- తుమ్మల చెరువు షట్టర్ ఓపెన్
- రైతుల పొలాల్లోకి చేరిన సాగునీరు

2లో

అశ్వాపురం,ప్రభాతవార్త : విజయమో వీరస్వర్గమో అని తెగించి పోరాడిన రైతులు చివరికి విజయం సాధించారు. ఆదినుండి శ్రమను నమ్ముకున్న రైతులకు శ్రమనే ఫలితాన్ని అందించింది. ఎవరో వస్తారు, ఏదో చేస్తారు అని ఎదురుచూడక గత నాలుగు రోజులుగా తుమ్మల చెరువు షట్టర్ లు లేపటానికి ప్రయత్నిస్తున్న రైతులు షట్టర్ తెరుచుకోవటంతో ఉబ్బి తబ్బిబ్బయ్యారు. గత మూడు రోజులుగా కొనసాగుతున్న ప్రయత్నాల విఫలం కాగా, శనివారం సఫలీకృతులయ్యారు. శనివారం ఉదయం చెరువుకట్ట మీద కట్ట మైసమ్మ తల్లికి పూజలు చేసి పనులు ప్రారంభించారు.

## వింత గొర్రెపిల్ల జననం..!! వెంటనే మరణం..!!!



ఎనిమిది కాళ్లు, మూడు చెవులు, ఒక తలతో జననం
జన్యుపరమైన లోపాలే కారణమన్న వైద్యాధికారి నీలకాంత్
అరుదుగా జరుగుతాయని వెల్లడి..

15లో

# బ్రోకర్లతో భట్టి చిల్లర రాజకీయాలు చేయిస్తున్నాడు..



- మధిరలో బిఆర్ఎస్ పార్టీని ఇంచు కూడా కదిలించలేవు
- పోలీసులు ఫోన్లు చేసి మా నాయకులను బెదిరిస్తున్నారు
- అన్ని చూస్తున్నాం... కేసీఆర్ గారి పాలనలో ఏనాడు అలా జరగలేదు
- ముఖ్య నాయకుల సమావేశంలో బిఆర్ఎస్ లింగాల ఆగ్రహం

2లో

# పేటకు మహర్ధశ పట్టనున్నదా

మొదటిపేజీ తరువాయి

కాగా మళ్ళీ ఇన్ని నెల్ల తర్వాత బండి కదిలింది. ప్రస్తుత పార్లమెంట్ సభ్యులు పుట్టా మహేష్ యాదవ్ అధ్యక్షతన శుక్రవారం ఏలూరు కలెక్టరేట్‌లో జరిగిన అత్యున్నత స్థాయి సమావేశంలో ఆయన ఈ ప్రతిష్ఠాత్మక నావెల్ ఆయుధ గిడ్డండి ఏర్పాటుకి సంబంధించి స్పష్టమైన ప్రకటన చేశారు. పోలవరం ఎంఎల్ఏ చిర్రి బాలరాజూ ఇందులో పాల్గొన్నారు. నిజానికి ఈ ఆర్సినల్ ఆ నియోజకవర్గ పరిధిలోకే వస్తుంది. కేంద్ర ప్రభుత్వ ఆమోదం దొరికిందని, భూసేకరణ ప్రక్రియ పూర్తికాగానే పనులు మొదలెడతామని ఎంపి యాదవ్ తెలిపారు. 3 గ్రామాల పరిధిలోని గిరిజనులకు ఇబ్బంది కలిగినప్పటికీ, వారిని అన్నిరకాలుగా ఆదుకుంటామని, స్థానిక యువతకు ఉపాధి, వెనుకబడిన ప్రాంత ఆర్ధిక అసమానతల తొలగింపు వంటి ప్రధాన లక్ష్యాలు ఈ మంజూరులో ఉన్నాయని పుట్టా వివరించారు. అటు విశాఖ ఇటు కాకినాడ తీరప్రాంత రక్షణదళాలకు ఇక్కడ ఏర్పాటుచేయబోయే ఆయుధ గిడ్డండి, రవాణా వెసులుబాటుతో సహా అన్నిరకాలుగా సౌకర్యవంతమన్నారు.

### "ఆర్సినల్" ప్రతిష్ఠాత్మక ప్రాజెక్ట్

నావీ వారి ఆయుధ గిడ్డండి ఏర్పాటు అనేది ఒకరకంగా ఈ ప్రాంత అభివృద్ధికి మైలురాయి. మారుమూల గిరిజన గ్రామాల రూపురేఖలు మారిపోతాయి. ఎందరో స్థానిక యువతకు ఉపాధితోపాటు, అనుబంధ వ్యాపారాలకు సావకాశం చిక్కుతుంది. దేశ విదేశాలకు చెందిన అనేకమంది నిపుణుల రాకపోకలు, వారి స్థానిక అవసరాలు వంటి అంశాలు అనుబంధ వ్యాపారులకు మంచి అవకాశాన్నిస్తాయి. ఎందుకంటే గిడ్డంగి అనగానే ఇదేదో సాధారణ "గోదాం" అనే భావన సహజంగా కలుగుతుంది. కానేకాదు. దేశరక్షణకు ఉపకరించే నావీ ఆయుధ సంపత్తి ఇక్కడ తయారు కానప్పటికీ, ఆ అత్యంత శక్తివంతమైన ఆయుధాల మరమ్మతులు, ఇతర నిర్వహణ అంతా ఇక్కడే జరుగుతుంది. దీన్నిబట్టే అర్ధమయి ఉండాలి.,దీనికెంత ప్రాధాన్యత ఉంటుందో. ఇందులో చాలా విశిష్ఠమైన విభాగాలు ప్రధాన పాత్రపోషిస్తాయి. అమూల్యమైన ఆయుధాలను స్టోర్ చేయడం, వినియోగంలోని వెపన్స్‌ని మైంటెనెన్స్ చేసి, తిరిగి రక్షణ విభాగానికి తరలించడం జరుగుతుంది. ఈ ప్రక్రియ అంత ఆషామాషీ వ్యవహారం కాదు. ఇందులో ఎంతో భద్రతాంశాలు ఇమిడి ఉంటాయి. రహస్య విధానాలు అవలంబించాల్సిన పరిస్థితులు అనివార్యం. అనేక ప్రత్యేకతలు కలిగిన వివిధ శాఖల ఉన్నతాధికారుల, నిపుణుల పర్యవేక్షణ నిరంతరం సాగుతూ ఉంటుంది. "మిలటరీ వింగ్ లో సంబంధిత సీనియర్ లీడర్‌షిప్, ఛీఫాఫ్‌ది నావెల్‌స్టాప్, ఛీఫాప్ నావెల్ ఆపరేషన్స్(సిఎన్ఓ), ఛీఫ్‌అడ్మిరల్ తదితర ఉన్నత ర్యాంకుల ఆఫీసర్లు,

మేము సైతం దేశరక్షణలో
త్వరలో నావీ ఆయుధ గిడ్డంగి
కేంద్ర ప్రభుత్వ ఆమోదం
రూ.2000 కోట్ల అంచనాలు
ఉమ్మడి రాష్ట్ర హద్దుల్లో గిరిజన యువతకు వరం
అనుబంధ వ్యాపారాలకు ఆస్కారం
ప్రత్యక్ష పరోక్ష ఉపాధి మార్గాలు
1166 ఎకరాల భూసేకరణ
విశాఖ..కాకినాడ తీరప్రాంత గస్తీకి వెన్నుదన్ను
వివరాలు వెల్లడించిన ఏలూరు ఎంపి
నాటి వార్త నేటి నిజం



షోర్(సముద్రతీరం), ఆఫ్‌షోర్(సముద్రం లోపల), బేస్డ్ ఇన్‌ఫ్రాస్టక్చర్, నావెల "రక్షణదళాల ఆయుధ నాణ్యత తనిఖీ(ఎన్ఎఐ), వాటివిశ్వసనీయతను కాపాడటం, ఆయుధాలతో పాటు మందుగుండు సామాగ్రి (ఎమ్యూనిషన్) భద్రపరచడం", ఇలాంటి కీలకమెంతో ఇందులో ఉంటుంది. ఇంజనీరింగ్, ఎలక్ట్రికల్, లాజిస్టిక్స్, నావెల్ అర్కిటెక్ట్స్, సివిల్‌వర్కర్లు, టెక్నిషియన్లు, మెకానిక్స్, ఇతరత్రా ట్రేడ్‌పీపుల్, ఇలా ఎన్నో విభాగాలు ఈ ప్రాజెక్ట్ నిర్వహణలో అహోరాత్రులూ పనిచేస్తాయి. నిజానికి ఇది ఆంధ్రాలో ఉన్నప్పటికీ, అశ్వారావుపేట పట్టణం లేదా మండలమంతా ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్ట్‌వల్ల లబ్ధిపొందుతుందని, ఒకరకంగా మహర్ధశేనని చాలామంది ప్రముఖులు చెబుతున్నారు. ఎందుకంటే అదే ఏలూరు జిల్లాలోగల కుక్కునూరు, వేలేరుపాడు మండలాలకు కూడా ఈ ప్రాజెక్ట్‌లో ప్రత్యక్ష లబ్ధిని చేకూర్చాల్సిన అవసరం ఉంటుంది. ఈ రెండు మండలాల రాకపోకలకు అశ్వారావుపేట మండలాన్ని వాడుకోకుండా వేరేదారి లేదు. అందువల్ల దేశవిదేశాలకు సబంధించిన నిపుణులు నిరంతరం వస్తుంటారు. సమీపంలో ఉన్న పట్టణంకూడా అశ్వారావుపేటే. కాస్తో కూస్తో ఇక్కడ లాడ్జిలు, ఇతర మౌలిక సదుపాయాలున్నాయి. అన్నిరకాల వస్తువులు లభ్యమవుతాయి. భారీ వాహనాల రాకపోకలు (లాజిస్టిక్స్) పగలూరాత్రీ తప్పదు. దీనికితోడు అనేక పరోక్ష అనుబంధ వ్యాపారాలకు అవకాశం చిక్కుతున్నది. గిరిజన గిరిజనేతర యువతకు ఉపాధి మార్గాలు ఖచ్చితంగా మెరుగవుతాయి. అంతదాకా ఎందుకూ 2006 సంవత్సరంలో ఇందిరాసాగర్ లిఫ్ట్‌కోసం అవసరమయ్యే పైపుల తయారీని వినాయకపురంలో పెడితే ఆరోజునుంచీ ఆ సెంటర్ జాతకం ఎలా మారి ఈరోజుకి ఎక్కడికి చేరిందో మనందరికీ తెలిసిందే. అంతే ఒక్కో ప్రాంతానికి ఒక్కో సమయం అనుకూలిస్తుంది. ఏదిఏమైనా అశ్వారావుపేట జీలుగుమిల్లి మండలాల పరిసరాలు కళకళలాడిపోనున్నాయి.

# రైతుల భగీరథ ప్రయత్నం సక్సెస్

### కరుణించిన కట్ట మైసమ్మ తల్లి
### ఈ పోరాటంలో రైతులదే పై చేయి
### శ్రమకు దక్కిన ఫలితం
### తుమ్మల చెరువు షట్టర్ ఓపెన్
### రైతుల పొలాల్లోకి చేరిన సాగునీరు

మొదటిపేజీ తరువాయి

ముందు రోజు ఉపయోగించిన చైన్ బ్లాక్ ల తో షట్టర్ లేవక పోవటంతో,బరువును ఎత్తలేక సపోర్టు వంగిపోవటంతో శనివారం బరువును ఎత్తటంకోసం ఈసారి 10 టన్నుల బరువు మోయగలిగే చైన్ పుల్లి ల సహాయంతో 20 అడుగుల నీటిలోపల ఉన్న షట్టర్ కు లంగర్ వేయటానికి ప్రయత్నించారు. పలు దఫాలుగా లంగర్ చిక్కకపోవడంతో మరల మరల ప్రయత్నించారు. ఆఖరికి లంగర్ కు షట్టర్ చిక్కినా అది విరిగిపోయింది. ఉదయం నుంచి పలుమార్లు ప్రయత్నాలు విఫలమైన గాని పట్టు వదలని విక్రమార్కుడి లాగా రైతులు ప్రయత్నిస్తూ ఆఖరికి షట్టర్ కు లింకును తగిలించారు. 20 అడుగుల నీటి లోపల ఉన్న షెటర్ కు లింక్ తగిలించి చైన్ బ్లాక్ సహాయంతో షట్టర్ను అరడుగు మందం లేపారు ఒక్కసారిగా కదిలిన షట్టర్ అడుగు నుంచి తూములోకి నీరు వేగంగా బయటికి రావడంతో రైతులందరూ హర్షం వ్యక్తం చేశారు.

### గండం గట్టెక్కింది.

గండి పెట్టలేదుకాకతీయులు నిర్మించిన ప్రసిద్ధ తుమ్మలచెరువు తూములు రెండూ జామ్ అయి తెలుసుకోకపోవటంతో గత వెధవ మూడు వారాలుగా రైతులు ఇబ్బందులు పడుతున్నారు అధికారులు నిరక్ష్యం చేస్తున్నారంటూ రాస్తారోకోలు చేయడంతో స్పందించిన అధికారులు,ఇరిగేషన్ ఎస్ఈ వి వి వి నరసింహారావు,ఈఈ తెల్లం వెంకటేశ్వర రావు తుమ్మలచెరువు వద్దకు ప్రత్యక్షంగా చూసి సమస్య తీవ్రతను అర్థం చేసుకున్నారు రెండు షటర్లు జామ్ అవ్వటంతో నిండుకుండలా 21 అడుగుమేరకు నీరు నిల్వ ఉన్న సమయంలో నీటి లోపలికి వెళ్లి మరమ్మతులు చేయడం సాధ్యం కాదన్న అభిప్రాయానికి వచ్చారు. ప్రత్యామ్నాయంగా అలుగు వాగు తూము వద్ద గండి కొట్టిస్తామని అతిపెద్ద జెసిబి ని తెప్పించారు దీనిని రైతులు తీవ్రంగా వ్యతిరేకిస్తూ గండి కొట్టడం వల్ల రైతులకు మరిన్ని కొత్త సమస్య ఎదురవుతాయని ఎస్ ఈ దృష్టికి తీసుకువచ్చారు గండి కొడితే అలుగు వాగు వెంబటి పొడుగుతా ఉన్న వ్యవసాయ భూములు మేటవేస్తాయని రైతులకు అవి బాగు చేసుకోవడానికి మరింత అప్పుల పాలవుతారు అన్నారు. రైతులే



అధికారులకు సూచన చేశారు గండి కొట్టకుండా తూము షట్టర్ లేపడానికి తొండం 35 అడుగుల బారు ఉన్న పెద్ద జెసిబిని తెచ్చి దాని సహాయంతో షట్టర్ను లేపాలని సూచించారు.అధికారులు కూడా ఆ ప్రయత్నం చేద్దామని మిషన్ తెప్పించడానికి సంప్రదింపులు చేశారు ఆదివారం ఉదయానికల్లా యంత్రం చెరువు చేరుకునేటట్లు ప్లాన్ చేశారు. అధికారుల ప్రయత్నం అధికారులు చేస్తుండగా రైతుల భగీరథ ప్రయత్నం సఫలం కావడంతో తుమ్మలచెరువుకు గండి కొట్టారు అనే నింద తప్పినట్టు అయింది. సుమారు 700 సంవత్సరాల క్రితం కాకతీయులు నిర్మించిన తుమ్మల చెరువు చరిత్ర చెరిగిపోలేదు.

### విక్రమార్కుడు కొమ్ము మల్లయ్య

తుమ్మల చెరువు షట్టర్ ని చైన్ బ్లాక్ ల సహాయంతో రైతుల సహాయంతో ఎత్తిన కొమ్ము మల్లయ్య కు ప్రశంసల వర్షం కురిసింది. ముందుగా మూడు టన్నుల బరువులు ఎత్తే చైన్ పుల్లిల సహాయంతో షట్టర్ను లేపే ప్రయత్నం చేశాడు. అది ఆరోజు విఫలమై చైన్లు కూడా తెగి చెరువులో పడిపోయినాయి. బరువును ఎత్తలేక సపోర్ట్ లు వంగిపోయినాయి. అయినా తుమ్మలచెరువు ఆయకట్టు పరిధిలోని రామ చంద్రపురం రైతు అయిన కొమ్ము మల్లయ్య తన శక్తి యుక్తులను ప్రయోగించి మరుసటి రోజు పది టన్నుల బరువు మోయగలిగే చైన్ పుల్లిలను తీసుకుని వచ్చి. గట్టి సపోర్ట్ లను వాడి రైతుల సహాయంతో షట్టర్ ను లేపే ప్రయత్నం చేశాడు. పలుమార్లు విఫలమైన చివరికి విజయం సాధించి షట్టర్ లేపి రైతులకు నీళ్లు అందించాడు. అలుపు సలుపు లేక రైతుల బాధలు తన బాధలుగా భావించి రెండు రోజులుగా నిరంతర శ్రమపడి విజయం సాధించిన కొమ్ము మల్లయ్యను ,షట్టర్ లను లేపడం కోసం పలు దఫాలుగా ,పలు ప్రయత్నాలు చేస్తూ అవిశ్రాంతంగా శ్రమించిన బద్దం శంబిరెడ్డి ని ఇరిగేషన్ డి ఈ రమేష్ బాబు, ఏ ఈ సక్రు ఆయకట్టు రైతులు అభినందించారు.

# బ్రోకర్లతో భట్టి చిల్లర రాజకీయాలు చేయిస్తున్నాడు..

మధిరలో బిఆర్ఎస్ పార్టీని ఇంచు కూడా కదిలించలేవు...
పోలీసులు ఫోన్లు చేసి మా నాయకులను బెదిరిస్తున్నారు..
అన్ని చూస్తున్నాం... కేసీఆర్ గారి పాలనలో ఏనాడు అలా జరగలేదు
ముఖ్య నాయకుల సమావేశంలో బిఆర్ఎస్ లింగాల ఆగ్రహం.

చింతకాని ప్రభాతవార్త

భట్టి విక్రమార్క అధికార మదంతో మరో వైపు ఓటమి భయంతో.. బిఆర్ఎస్ పార్టీ నాయకులను ప్రలోభాలకు గురిచేస్తున్నారని జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ లింగాల కమల్ రాజు విమర్శించారు. మన కేంద్రమైన చింతాకానీ లో ముఖ్య నాయకుల సమావేశం శనివారం నిర్వహించారు ఈ సందర్భంగా కమల్ రాజు మాట్లాడుతూ కమిషన్లతో వచ్చే డబ్బులతో ప్రలోభాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు.మధిర నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీని కదిలించడం భట్టి విక్రమార్క తరం కాదని దుయ్య బట్టారు, అదేవిధంగా భట్టి విక్రమార్క చిల్లర రాజకీయాలు మానుకో వాలని ఆయన హితవు పలికారు.పోలీసులు,అధికారులు కొంత మంది బిఆర్ఎస్ నేతలుకు ఫోన్ చేసి కాంగ్రెస్ లోకి చేరాలని భయభ్రాం తులకు గురిచేస్తున్నారని నా దగ్గర ఆధారాలు ఉన్నాయని ఆయన ఆరోపించారు. రాష్ట్రంలోవచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని.. మిత్తితో సహా చెల్లిస్తానాని ఈ సందర్భంగా ఘాటుగా హెచ్చరించారు. సోషల్ మీడియా కార్యకర్తలకు ఫోన్ చేసి బెదిరిస్తే ఊరుకునేది లేదని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మాజీ వైస్ ఎంపీపీ గురజాల హనుమంతరావు, జిల్లా రైతు నాయకులు మంకెన రమేష్ , మండల కార్యదర్శి బొడ్డు వెంకట రామారావు, మాజీ ఎంపీపీ రత్నాకర్ మండల యూత్ నాయకులు పిన్నెల్లి శీను మాజీ సర్పం చ్‌లు సంఘం మాజీ అధ్యక్షులు కన్నెబోయిన కుటుంబరావు మాజీ సర్పంచ్‌లు సురేష్ మాజీ ఎంపీటీసీ భగవాన్ మాజీ సర్పంచ్ కొండలు ,సీనియర్ నాయకులు వంకాయలపాటి సత్యనారాయణ వేముల నరస య్య, నాయకులు శీను కొండలు, ఉపేంద్ర ,సీతారాం రెడ్డి వెంకట్, శ్రీను పలు గ్రామాల అధ్యక్ష కార్యదర్శులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అడవిని వీడి జనజీవనంలోకి కిషన్ జీ బార్య

### సుజాతక్క లొంగుబాటుప్రస్తుతం పార్టీ కేంద్ర కమిటీ సభ్యురాలుగా విధులు.. వివరాలు వెల్లడించిన డీజీపీ జితేందర్



**చర్ల ( ప్రభాతవార్త)** మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యురాలు పోతుల పద్మావతి అలియాస్ కల్పన అలియాస్ సుజాతక్క అజ్ఞాతవీడి జనజీవనంలో కలిసి పోయింది.. సుదీర్ఘంగా 47 ఏళ్లపాటు అజ్ఞాతంలో ఉన్న ఆమె శనివారం తెలంగాణ డీజీపీ జితేందర్ ఎదుట లొంగి పోయారు. ఈ సందర్భంగా ఏర్పాటు చెసిన మీడియా సమావేశంలో డిజిపి వివరాలు వెల్లడించారు. సుజాత స్వస్థలం జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండల పరిధిలోని పెంచికల్పాడు గ్రామం. ఆమె సీపీఐ మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యురాలిగా, దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ సెక్రటేరియట్ సభ్యురాలిగా, దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ పరిధిలోని దక్షిణ సబ్ జోనల్ బ్యూరో కార్యదర్శిగా, జనతన్ సర్కార్ రెవల్యూషనరీ పీపుల్స్ పీపుల్స్ కమిటీ బాధ్యురాలిగా పలు హోదాల్లో పని చేశారు. పార్టీ బాధ్యతలతో పాటుగా కోయ భాషలో వచ్చే ఖిపేతురిఖి అనే పత్రికకు సంపాదకురా లిగా కూడా పని చేశారు. ఈ పత్రిక ప్రతి సంవత్సరం మూడు సార్లు దక్షిణ సబ్ జోనల్ బ్యూరో ప్రాంతంలో ప్రచురించబడేది.ఆరోగ్యానికి ప్రాధాన్యం ఇవ్వాలనే..పోతుల పద్మావతి ఆరోగ్య పరిస్థితి క్షీణించడంతో ఆమె 2025 మే నెలలో సీపీఐ (మావోయిస్టు) పార్టీని విడిచిపెట్టి తన నిర్ణయాన్ని పుల్లూరి ప్రసాదరావు అలియాస్ చంద్రన్న, సీసీఎం ద్వారా కేంద్ర ప్రభుత్వ సహాయంతో జన జీవన స్రవంతిలో తిరిగికలవాలని నిర్ణయించుకున్నట్లుగా కమిటీకి తెలిపారు. దశాబ్దాల పాటు అజ్ఞాత జీవితం గడిపి ప్రస్తుతం తన ఆరోగ్యానికి ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఏర్పడటంలో ఆమె ఉద్యమం నుంచి బయటకు వచ్చారు. ఆమె ఇకపై సాధారణ జీవితాన్ని గడపాలని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పున రావాస పథకాలను సద్వినియోగపరుచుకొని తన ఆరోగ్యాన్ని చూసుకుంటూ, కుటుంబం తో ప్రశాంతంగా గడపాలని నిర్ణయించుకు న్నట్లుగా పోలీసులు పేర్కొన్నారు. పోతుల పద్మావతి అలియాస్ సుజాతక్క జనజీవస్రవంతిలో కలుస్తున్న నేపథ్యంలో ఆమెపై ఉన్న రూ.25లక్షల నగదు ఆమెకే అందించారు. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న పునరావాస పథకానికి అనుగు ణంగా, లొంగిపోయిన కేడర్లకు లభించే అన్ని ఇతర ప్రయోజనాలు కూడా ఆమెకు వర్తింపజేయనున్నారు. పోతుల పద్మావతి జనజీవన స్రవంతిలోకి తిరిగి రావడం మావోయిస్టు ఉద్యమంపై తెలంగాణ పోలీసు అవలంభిం చిన సమగ్ర వ్యూహంలో ఓ నైతిక విజయమని పేర్కొన్నారు.ఆమె 16 కేసులు ఉన్నట్లు పోలీసు గణాంకాలు తెలుపుతున్నాయి.మావోయిస్టు అగ్రనేత కిషన్ జీ బార్య ఈ సుజాత పశ్చిమ బెంగాల్ 2011 జరిగిన కాల్పుల్లో కిషన్ జీ మృతిచెందాడు..

# లంబాడీల ఆత్మగౌరవ ర్యాలీనీ విజయవంతం చేయండి

**లంబాడీల ఆత్మగౌరవం కించపరిచే విధంగా మాట్లాడితే సహించం**


**ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు అజ్మీర సుశీల బాయ్**

*కామేపల్లి, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త:*

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఆదివారం నిర్వహిస్తున్న లంబాడీల ఆత్మ గౌరవ ర్యాలీని విజయవంతం చేయాలని ఖ మ్మం జిల్లాలోని లంబాడి ప్రజా సంఘాలు ప్రజాప్రతి నిధులు సంఘ నాయకులు రావాలని ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు అజ్మీర సుశీల భాయ్ శనివారం పిలుపునిచ్చారు. లంబాడీల ఆత్మగౌరవం దెబ్బతీసే విధం గా అసత్య ఆరోపణలు మానుకోవాలని సూచించారు. లంబాడీలు రాజ్యాంగబద్ధం గా షెడ్యూల్ ట్రైబల్ గా ఎస్టీలుగా గుర్తించ బడ్డారని



అన్నదమ్ముల ఉన్న గిరిజన తెగ ల మధ్య ఘర్షణ వాతావరణం సృష్టిస్తూ రాజకీయ లబ్ధికోసం ఏజెన్సీలో జీవో నెంబ ర్ 5 వ షెడ్యూల్డ్ 1/70 , పీసా చట్టాలు పాలకులు అగ్రవర్ణాలు కాలరాస్తూ ఉంటే రాజ్యాంగ బద్ధంగా ఎమ్మెల్యేగా నియమక మైన భద్రాచలం ప్రజా ప్రతినిధి రాజ్యాం గానికి వ్యతిరేకంగా గిరిజన చట్టాల పరిరక్షణ కోసం చట్టసభల్లో ప్రశ్నించడం మానీ లంబాడీల ఆత్మగౌరవం దెబ్బ తీసే విధంగా ప్రవర్తించడం సబబు కాదని ఇలాంటి వారి పట్ల గిరిజన తెగలు



అప్ర మత్తంగా ఉండాలని అన్నారు. ఖమ్మం జిల్లాలోని అన్ని మండలాల నుంచి లం బాడి సంఘాల నాయకులు, మేధావులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, వి ద్యావేత్తలు, ప్రభుత్వ ఉద్యోగస్తులు, కార్మికు లు, కర్షకులు, విద్యార్థులు, కామేపల్లి, సింగ రేణి, టేకులపల్లి మండలాల నుంచి లంబాడి ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొనీ లంబాడీల ఆత్మగౌరవ ర్యాలీని విజయవంతం చేయాలని పిలుపునిచ్చా రు.

# అటవీ భూముల్లో అక్రమార్కుల మాఫియా..!

**ఫారెస్ట్, పోలీస్ శాఖల సంయుక్త ఆపరేషన్..**

**అధికారులను బెదిరించి వెంబడించిన వైనం...**

**జేసీబి వాహనం స్వాధీనం.**

*.కొణిజర్ల సెప్టెంబర్ 13 ప్రభాత వార్త:*

మండల పరిదిలో గల అటవీ భూముల గుట్టల్లో అక్రమార్కుల మాఫియా పెట్రేగిపోతుండడంతో పక్కా సమాచారంతో శనివారం ఫారెస్ట్, పోలీస్ అధికారులు సంయుక్తంగా ఆపరేషన్ చేపట్టి దాడులు నిర్వహించి, జెసిబి వాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఆటవి శాఖ అధికారి తెలిపారు. అటవీ సెక్షన్, తుమ్మలపల్లి సౌత్ బీట్‌లోని కంపార్ట్మెంట్ నం. 49లో ప్రభుత్వానికి చెందిన విలువైన అడవి భూమి గుట్ట, కోట్ల రూపాయల విలువైన సహజ వనరులు ఆక్రమణకు గురయ్యే ప్రమాదంలో ఉన్నాయనే సమాచారంతో అటవీ, పోలీస్ శాఖల సిబ్బంది ప్రత్యేక ఆపరేషన్ చేపట్టి సంఘటనా స్థలానికి చేరుకొని జెసిబి వాహనాన్ని స్వాధీనం చేసుకునే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో ప్రతిఘటన, బెదిరింపులు ఎదురైనా, వాహనాన్ని ధైర్యంగా స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ఖమ్మం తరలించే సమయంలో కూడా ఎనిమిది నుండి పది మోటార్ సైకిళ్లపై వచ్చిన వ్యక్తులు ఫారెస్ట్



సిబ్బందిని వెంబడించి, వాహనాన్ని తిరిగి స్వాధీనం చేసుకోవడానికి ప్రయత్నించారు. అయినప్పటికీ, అటవీశాఖ సిబ్బంది వెనుకడుగు వేయకుండా ధైర్యంగా, ఐక్యంగా స్పందించి వాహనాన్ని సురక్షి తంగా ఖమ్మం ఫారెస్ట్ ఆఫీస్‌కు తరలించారు. గత కొన్ని నెలలుగా ఈ ప్రాంతంలో కొందరు ల్యాండ్ మాఫియాకు, అలవాటై అక్రమ దందాలు చేసే శక్తులు అడవి భూములను, గుట్టలను ఆక్రమించడానికి, చెట్లను నరికివేయడానికి, మట్టిని తవ్వడానికి తరచూ ప్రయత్నాలు కొనసాగిస్తున్నారని తెలిపి, అటవీశాఖ ఇప్పటికే అనేక వాహనాలను స్వాధీనం చేసి ప్రభుత్వానికి చెందిన భూములను కాపాడింది. ప్రస్తుతం జిల్లాలో చాలా అడవి భూములు ఆక్రమణకు గురై ఉన్నాయని అధికారికంగా గుర్తించబడింది. ఈ నేపథ్యంలో డ్రోన్ సర్వేలు, ప్రత్యేక పర్యవేక్షణ బృందాలు,



పగలురాత్రి పహారా ఏర్పాటు చేయబడింది. భవిష్యత్ తరాలకు అవసరమైన అడవులను రక్షి ంచడానికి అటవీశాఖ, పోలీస్ శాఖలు ల్యాండ్ మాఫియాగాళ్ళపై కఠిన చర్యలు తీసుకుంటున్నాయని తెలిపారు. ఈ సందర్భంగాఖమ్మం జిల్లా అటవీశాఖ అధికారి మాట్లాడుతూప్రభుత్వానికి చెందిన కోట్ల విలువైన భూములు, వన్యప్రాణులు, జీవవైవిధ్యం ప్రమాదంలో ఉన్నప్పటికీ, అటవీశాఖ సిబ్బంది వెనుకడుగు వేయకుండా ధైర్యంగా ఎదుర్కొని ఆస్తులను కాపాడారని ప్రశంసించారు. అడవుల రక్షణ కోసం ఎటువంటి రాజీ లేకుండా కఠిన చర్యలు కొనసాగుతాయని ” అన్నారు. ఈ దాడుల్లో ఫారెస్ట్, పోలీసు శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ దాడులపై పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

## పేదల సంక్షేమమే ధ్యేయం

**- డాక్టర్ మట్టా రాగమయి దయానంద్**

*తల్లాడ, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం చేస్తున్న కార్యక్రమాలు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా ఉంటాయని స్థానిక శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. శనివారం స్థానిక రైతు వేదికలో కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమం తహశీల్దార్ వి. సురేష్‌కుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ఎన్నికల్లో హామి ఇచ్చిన విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను



అమలుచేస్తూ ప్రజలకు జవాబుదారీగా పనిచేస్తుందన్నారు. గత ప్రభుత్వం బలహీన వర్గాలను పూర్తిగా విస్మరించిందని ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న లబ్దిదారులకు రేషన్‌కార్డుల పంపిణి, గ్రామాల్లో 90 శాతంకు పైగా మంజూరు చేసిందని గుర్తు చేశారు. ఈ సందర్భంగా 24 మంది లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కులు, సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ



కార్యక్రమంలో ఎంపిడిఓ ఏ. సురేష్‌బాబు, గిర్దావర్ ఎం. భాస్కర్, భాగం నీరజా చౌదరి, సొసైటీ చైర్మన్ తూము వీరభద్రరావు, దగ్గుల రఘుపతిరెడ్డి, జక్కంపూడి కిషోర్, రాయల రాము, కటికి కిరణ్‌కుమార్, ఎర్రి కృష్ణారావు, గుర్రం శ్రీనివాసరావు, గోవిందు శ్రీను, తాళ్ళ జోసెఫ్ పాల్గొన్నారు.

## విద్యార్థి అనుమానాస్పద మృతి

*భద్రాచలం క్రైమ్ ప్రభాత వార్త :*

భద్రాచలం పట్టణంలోని చర్ల రోడ్ లో గల క్రాంతి విద్యాలయంలో విద్యార్థి అనుమానాస్పద మృతి చెందిన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. ఉదయం స్కూలుకు వచ్చిన లోకేష్ అనే విద్యార్థి నీరసంగా ఉండడంతో పాటు ఒక్కసారిగా పిడుసులు వచ్చాయని పాఠశాల ఉపాధ్యాయులు తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వడంతో స్కూల్ కి చేరిన తల్లిదండ్రులు పట్టణంలోని ప్రవేట్ హాస్పిటల్ కు తీసుకుని వెళ్ళగా పరీక్షి ంచిన వైద్యులు మెరుగైన వైద్యం ఖమ్మం తరలించాలని



చూపించారు. ఖమ్మం తీసుకెళ్లగా చికిత్స పొందుతూ లోకేష్ చనిపోయాడు. దీంతో తల్లిదండ్రులు లోకేష్ మరణానికి కారణం పాఠశాల యాజమాన్యం అని ఆందోళన చేపట్టారు. సమాచారం అందుకున్న పట్టణ సీఐ నాగరాజు సంఘటన ప్రదేశానికి చేరుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# నేరాలు-దారుణాలు

## ఇసుకను సీజ్ చేసిన అధికారులు



*అశ్వాపురం, ప్రభాతవార్త, సెప్టెంబర్ 13*

జగ్గారం గ్రామంలో అక్రమంగా నిల్వ ఉంచిన ఇసుకను తహశీల్దార్ మణిధర్ ఆదేశాల మేరకు శనివారం ఉదయం రెవిన్యూ అధికారులు సీజ్ చేశారు. అట్టి ఇసుకను పంచాయతీ వారికి అప్పగించారు. మండలంలో ఎవరైనా అక్రమ ఇసుక రవాణా చేసినట్లయితే చట్టరీత్యా తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు ఈ కార్యక్రమంలో ఆర్ ఐ లీలావతి, జూనియర్ అసిస్టెంట్ నరసింహారావు, విఆర్ఎ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆభరణాలు చోరీ

*అశ్వాపురం, ప్రభాతవార్త, సెప్టెంబర్ 13*

స్థానిక హెవీ వాటర్ ప్లాంట్ లో టెక్నీషియన్ గా పనిచేస్తున్న భూక్యా రమేష్ గౌతమీ నగర్ హెవీ వాటర్ ప్లాంట్ కాలనీ లో నివసిస్తున్నాడు. శుక్రవారం సాయంత్రం సమయంలో వారు ఎవరు ఇంట్లో లేకపోవడంతో గుర్తు తెలియని దొంగలు ఇంటి మెయిన్ డోర్ గొల్లం పగలగొట్టి బీరువాలోని సుమారు పది తులాల బంగారునగలు దొంగిలించినాడు. ఇట్టి విషయంపై పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు ఇవ్వ గా క్లూస్ టీం తో వేలిముద్రలు సేకరించారు. ఈ సందర్భంగా ఎక్కువ మొత్తంలో నగదు బంగారు ఆభరణాలు ఇంట్లో ఉంచుకోవద్దని బ్యాంకు బ్యాంకు లాకర్ లో భద్రపరచుకోవాలని అలాగే సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోసుకోవాలని పోలీస్ అధికారులు మండల ప్రజలను కోరారు.

## ఏచూరి మరణం పార్టీకి తీరనిలోటు



*తల్లాడ, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త*

నిజాయితీ, నిబద్దతతో పనిచేసిన గొప్ప మేధావి సీతారాం ఏచూరి అని సత్తుపల్లి డివిజన్ శీలం సత్యనారాయణరెడ్డి అన్నారు. మండల పరిధిలోని కేశవాపురం గ్రామంలో సీతారాం ఏచూరి వర్ధంతి సమావేశం మన్నేపల్లి రామారావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మార్క్సిస్టు పార్టీలో నిబద్దత కలిగిన నాయకుడిగా వామపక్ష పార్టీల బలోపేతం కోసం జాతీయ కార్యదర్శిగా పనిచేసిన సీతారాం ఏచూరి మరణం తీరని లోటని అన్నారు. ఈ కార్యక్రమంలో కట్టా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## వాగులో ఇద్దరు మహిళల గల్లంతు

*అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త:*

మండల పరిధిలోని చెన్నాపురం సమీపంలోని గోపన్నగూడెం!! కావిడగ్గుం మద్య గలపెదవాగు ప్రాజెక్టు వరద కాలువలో శనివారం సాయంత్రం ఇద్దరు మహిళలుగల్లంతయ్యారు. ఆంధ్రాలోని పూచికపాడు గ్రామానికి చెందిన పి చెన్నమ్మ, పివరలక్షి ్మలు పత్తి చేనులో పని ముగించుకొని వెళ్తుండగా వాగు దాటే ప్రయత్నంచేశారు. ఈ క్రమంలో ఇరువురు వరద ఉధృతికి కొట్టుకుపోయినట్లు తోటి కూలీలుతెలిపారు. సమాచారం అందుకున్న పోలీస్‌లు సంఘటనా స్థలానికి చేరుకున్నారు.

## సరికొండ హనుమాయమ్మ మృతి

*తల్లాడ ప్రభాతవార్త*



స్వాతంత్ర సమరయోధులు సరికొండ పాండు రాజు సతీమణి హనుమాయమ్మ శనివారం సాయం త్రం అనారోగ్యంతో తల్లాడలో ఆమె స్వగృహంలో మృతి చెందారు. వీరి కుటుంబంలో మొదటి నుండి కాంగ్రెస్‌లో క్రీయాశీలకంగా పనిచేశారు. పాండురాజు, హనుమాయమ్మలు స్వాతంత్ర్య సమర యోధులు వీరికి నలుగురు కుమారులు కలరు. ఆమె మృతి పట్ల వివిధ రాజకీయ పార్టీల నాయకులు సంతాపం ప్రకటించారు.

# సత్వర న్యాయ పరిష్కారానికి రాజీయే మార్గం

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్
- జిల్లా వ్యాప్తంగా అన్ని కోర్టుల్లో 11 బెంచీలు ఏర్పాటు
- జాతీయ లోక్ అదాలత్ కు అనూహ్య స్పందన
- జిల్లా వ్యాప్తంగా 4576 కేసులు పరిష్కారం




కొత్తగూడెం లీగల్, సెప్టెంబర్ 13 – ప్రభాతవార్త:

శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టులో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ లో జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ మాట్లాడుతూ... జిల్లావ్యాప్తంగా అన్ని కోర్టులో 11 బెంచీలను ఏర్పాటు చేయడం జరిగినదని తెలిపారు. ఈ సారి జాతీయ లోక్ అదాలత్ కు అనూహ్య స్పందన లభించిందని తెలిపారు. రాజీమార్గంలో కేసుల పరిష్కారంకోసం కక్షిదారులు పెద్ద ఎత్తున ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఇందుకు న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, పోలీసు యంత్రాంగం చేసిన కృషిని కొనియాడారు. వైవాహిక వివాదాన్ని సామరస్యంతో పరిష్కరించుకొని ఒక్కటైన దంపతులకు అవార్డు అందజేసి అభినందించారు. రాజీమార్గమే రాజమార్గం అని.. చిన్న తగాదాలను లోక్ అదాలత్ లో పరిష్కరించుకుని స్నేహ పూర్వక వాతావరణంలో ఉండాలని కక్షిదారులకు సూచించారు.రాజీ మార్గమే రాజమార్గమని కేసులను పరిష్కరించుకునేందుకు లోక్ అదాలత్ మంచి అవకాశం కల్పిస్తోందని తెలిపారు. ఈ సందర్భంగ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం. రాజేందర్ మాట్లాడుతూ లోక్ అదాలత్ కేసు పరిష్కారమై అవార్డు పాస్ చేస్తే అది అంతిమ తీర్పు అవుతుందన్నారు. కక్షిదారులకు పులిహోర మంచినీటి సదుపాయమును ఎస్బిఐ వారి సౌజన్యంతో కల్పించారు. ఈ కార్యక్రమంలో మెజిస్ట్రేట్స్ కె. సాయి శ్రీ, బి.రవికుమార్, వినయ్ కుమార్, పి.పి పివిడి లక్ష్మి, గోపీకృష్ణ,బాగం మాధవరావు, వి పురుషోత్తం రావు, నిరంజన్ రావు,సీనియర్,జూనియర్ న్యాయవాదులు, బ్యాంక్ అధికారులు,పోలీసు అధికారులు,కోర్టు సిబ్బంది,కక్షిదారులు పాల్గొన్నారు.



**- జిల్లా వ్యాప్తంగా 4576 కేసులు పరిష్కారం....**

జాతీయ లోక్ అదాలత్ లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా 4576 కేసులు పరిష్కారం అయ్యాయని జిల్లా జుడ్జి వసంత్ పాటిల్ తెలిపారు. కొత్తగూడెం కోర్ట్ లో సివిల్ కేసులు 32, 24 మోటార్ వాహన ప్రమాద కేసులలో కోటి 32 లక్షల 85 వేల రూపాయలకు పరిష్కారం అయింది. క్రిమినల్ కేసులు 2023, పిఎల్ సి కేసులు : బ్యాంకు కేసులు: 278 కేసులు కలిపి మొత్తం పరిష్కారమైన కేసులు : 2333 పరిస్కారం అయ్యాయి. ఇల్లందు కోర్ట్ లో సివిల్ కేసులు 12, క్రిమినల్ కేసులు 363, పి ఎల్ సి కేసులు 132 కలిపి మొత్తం పరిష్కారమైన కేసులు : 507, భద్రాచలం కోర్ట్ లో క్రిమినల్ కేసులు 1106, పిఎల్సి కేసులు 74 కలిపి మొత్తం పరిష్కారమైన కేసులు :1180 పరిస్కారం అయ్యాయి. మణుగూరు కోర్ట్ లో క్రిమినల్ కేసులు 489, పి ఎల్ సి కేసులు: 67 కలిపి మొత్తం పరిష్కారమైన కేసులు : 556 పరిష్కారం అయ్యాయి.

# ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందించే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానిది

- ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే మట్టా రాగమయి

కల్లూరు, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త:

కల్లూరు లోని రైతు వేదికలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు, కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను శనివారం లబ్ధిదారులకు ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి అందజేశారు. ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు 90 మందికి 28,82500, లక్షల రూపాయలను, కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు 22 మందికి 22 ,02,552 విలువ గల చెక్కులను ఎమ్మెల్యే రాగమయి దయానంద్ లబ్ధిదారులకు అందించారు .ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల పట్ల పేద ప్రజలు ప్రభుత్వాన్ని ఆదరిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్లూరు డివిజన్ సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, తహశీల్దార్ పులి సాంబశివుడు, ఎంపీడీవో చంద్రశేఖర్, మార్కెట్ కమిటీ చైర్మన్ భాగం నీరజాదేవి, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు పసుమర్తి చందర్రావు, ఏనుగు సత్యం బాబు కాంగ్రెస్ సీనియర్ నాయకులు కృష్ణ, కల్లూరు మండల నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.




## ఎలక్షన్ కమిషనర్‌కు స్వాగతం పలికిన కలెక్టర్

కొత్తగూడెం, సెప్టెంబర్ 13 – ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ఎలక్షన్ కమిషనర్ రాణి కుముదిని శనివారం జిల్లాకు విచ్చేశారు. ఈ సందర్భంగా ఇల్లెందు సింగరేణి అతిథి గృహంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆమెకు మొక్కను అందజేసి ఘనంగా స్వాగతం పలికారు.

## విద్యార్థులకు స్ఫూర్తి కాంతారావు

- ఐటీడీఏ పిఓ రాహుల్



భద్రాచలం ప్రభాతవార్త :

నిరుపేద కుటుంబంలో జన్మించిన ఆదివాసి యువకుడు పట్టుదలతో, ఏకాగ్రతతో మొక్కవోని దీక్షతో ప్రభుత్వ పాఠశాలలో చదివి హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ యం ఏ హిస్టరీలో సీటు సంపాదించిన పాయం కాంతారావు తోటి విద్యార్థులకు స్ఫూర్తి నింపడానికి మార్గదర్శకుడిగా నిలవడం చాలా సంతోషమని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ అన్నారు. శనివారం తన చాంబర్లో దుమ్ముగూడెం మండలం తాటివారిగూడెం గ్రామానికి చెందిన పాయం కాంతారావు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ఎం ఏ హిస్టరీలో సీటు సంపాదించాడని ఆయన అన్నారు. అతను ఎంఏ హిస్టరీ కోర్స్ చదవడానికి ఐటీడీఏ ద్వారా ప్రోత్సాహకంగా రూ.30వేల చెక్కును అతనికి అందించడం జరిగిందని అన్నారు. చెక్కు అందించిన అనంతరం యువకుడిని అభినందిస్తూ ఖాళీ సమయంలో క్రింది తరగతి విద్యార్థులకు తప్పనిసరిగా మీ యొక్క ప్రతిభను వారికి తెలియజేసి చదువు పట్ల మక్కువ కలిగేలా స్ఫూర్తి నింపాలని, తల్లిదండ్రుల మీద ఆర్థిక భారం మోపకుండా నెలకు కొంత ఆర్థిక వెసులు బాటు చేసుకోవడానికి ప్రయత్నించాలని యువకుడికి ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## విధులు చేరిన ఐదుగురు జిపిఓలు



దుమ్ముగూడెం ప్రభాతవార్త:

ఐదుగురు జీపీఓలు శుక్రవారం దుమ్ముగూడెం మండలంలో విధుల్లో చేరారు. వారికి తహసీల్దార్ అశోక్ కుమార్, ఆర్ఐ కార్యాలయ సిబంది శుభాకాంక్షలు తెలియచేసారు. చేరిన వారిలో లక్ష్మి నగరం, ప్రగళ్లపల్లి, రామారావుపేట, పెద్దనల్లబల్లి చిన్న నల్లబల్లి గ్రామాలకు జీపీఓలు చేరారు.

# వేలంపాటను అడ్డుకున్న కార్మిక సంఘాలు సింగరేణి కార్మికులకు క్షమాపణ చెప్పాలి

- రాజకీయ కారణాల వలన సింగరేణి కార్మికులకు తీవ్ర నష్టం
- రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని మేము స్వాగతిస్తున్నాము
- సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ యూనియన్



కొత్తగూడెం, సెప్టెంబర్ 13 – ప్రభాతవార్త:

సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ యూనియన్ ముఖ్య కార్యకర్తల సమావేశం శనివారం బీఎంఎస్ భవన్, కొత్తగూడెంలో కృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశంలో ఏబీకేఎంఎస్ బీఎంఎస్ కార్యదర్శి పి మాధవ నాయక్ మాట్లాడుతూ... బీఎంఎస్ జాతీయ నాయకులు కొత్తకాపు లక్ష్మారెడ్డి నాయకత్వంలో సింగరేణి యాజమాన్యం వేలంపాటలో పాల్గొని గనులను సింగరేణి దక్కించుకోవాలని సూచించారని తెలిపారు. దీంతోనే సింగరేణి సంస్థతో పాటు రాష్ట్ర ప్రభుత్వం కూడా ఆర్థికంగా బలపడుతుందని, కార్మికుల శ్రేయస్సు, కంపెనీ మనుగడ కొనసాగుతుందని అభిప్రాయపడ్డారు.ఈ అంశంపై సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ ఆధ్వర్యంలో, బీఎంఎస్ జాతీయ నాయకులు లక్ష్మారెడ్డి నాయకత్వంలో ప్రతినిధి బృందం 2021లో ఆనాటి కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషికి మెమోరాండం సమర్పించింది. ప్రహ్లాద్ జోషి కూడా సింగరేణి యాజమాన్యం వేలంపాటలో పాల్గొంటే, గనులు తప్పకుండా సింగరేణికే ఇస్తాం" అని హామీ ఇచ్చారు. అయినప్పటికీ, రాజకీయ కారణాలతో కార్మిక సంఘాలు కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేక ధోరణి ప్రదర్శించి, సింగరేణికి తీవ్ర నష్టాన్ని కలిగించాయి.సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ ఈ అంశంపై యాజమాన్యాన్ని అనేక సార్లు ఒత్తిడి చేసి, వేలంపాటలో పాల్గొనాలని విజ్ఞప్తి చేసింది. కానీ అవి పట్టించుకోలేదు. ముఖ్యంగా, రాజకీయ పార్టీల పావులుగా మారిన టీబీజీకేఎస్, ఏఐటియుసి, ఐఎన్టియుసి, సిఐటియు, హెచ్ఎంఎస్ వంటి కార్మిక సంఘాలు తమ రాజకీయ పార్టీల కబంధహస్తాలలో చిక్కుకొని, తమ సొంత ప్రయోజనాల కోసం కార్మికులను తప్పుదారి పట్టించి ఆందోళనలు నిర్వహించాయి. దీని ఫలితంగా సింగరేణి సంస్థకు సుమారు 60 వేల కోట్ల రూపాయల నష్టం కలిగింది.ఇప్పుడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గాఢ నిద్ర నుండి మేలుకొని తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తూ, ముఖ్యంగా గనుల వేలంలో పాల్గొనకపోతే సింగరేణికి కలిగే నష్టాన్ని గమనించి ముందడుగు వేసిన యాజమాన్యానికి అభినందనలు తెలియజేస్తున్నాము. సింగరేణి భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని వేలంపాటలో పాల్గొనే నిర్ణయం తీసుకోవడం శుభపరిణామం.ఇంతకాలం రాజకీయ పార్టీల ప్రేరణతో కార్మికుల ప్రయోజనాలను పక్కన పెట్టిన టీబీజీకేఎస్, ఎఐటియుసి, ఐఎన్టియుసి, సిఐటియు, హెచ్ఎంఎస్ సంఘాలు ఇప్పుడు అయినా కార్మికులకు క్షమాపణ చెప్పాలి. వేలంపాట వల్ల కేంద్ర ప్రభుత్వానికి ఎలాంటి లాభం ఉండదని పలు సార్లు వివరణ ఇచ్చినా, గతంలో టీఆర్ఎస్ బీఆర్ఎస్ ప్రభుత్వానికి దగ్గరగా ఉన్న పెట్టుబడిదారుల కోసం ప్రైవేటీకరణ పేరుతో కుట్రలు పన్ని, సింగరేణిని నిర్వీర్యం చేయాలనే యత్నాలకు ఈ సంఘాలు మద్దతు పలకడం దురదృష్టకరం.అందువల్ల, ఇప్పటికైనా కార్మిక సంఘాలు రాజకీయ పార్టీల కోసం కాకుండా, కార్మికుల శ్రేయస్సు కోసం, సింగరేణి అభివృద్ధి కోసం కృషి చేయాలని సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘం గట్టిగా డిమాండ్ చేస్తుంది.ఈ కార్యక్రమంలో టీఎస్ పవన్ కుమార్, లట్టి జగన్మోహన్, జీ. వెంకట్ రెడ్డి, ఎం. శ్రీనివాస్, మొగిలిపాక రవి, నాగప్రసాద్, ఉట్ల గణేష్, శ్రవణ్ కుమార్, శివ, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇకపై సింగరేణి ఉపరితల గనుల్లో మహిళా ఆపరేటర్లు...

- మహిళా జనరల్ అసిస్టెంట్లు, బదిలీ వర్కర్లకు అవకాశం
- ఓపెన్ కాస్ట్ గనుల్లో ఆపరేటర్లుగా ఎంపిక కోసం దరఖాస్తుల ఆహ్వానం
- సీఎండీ ఆదేశాల మేరకు మైనింగ్‌లో మహిళాసాధికారత దిశగా చర్యలు



కొత్తగూడెం, సెప్టెంబర్ 13 – ప్రభాతవార్త:

సింగరేణి సంస్థలో ప్రస్తుతం జనరల్ అసిస్టెంట్ గా లేదా బదిలీ వర్కర్లుగా పనిచేస్తున్న మహిళలకు సింగరేణి యాజమాన్యం ఓపెన్ కాస్ట్ గనుల్లో భారీ యంత్రాలపై ఆపరేటర్లుగా పని చేయడానికి ఎంపిక కోసం దరఖాస్తుల్ని ఆహ్వానిస్తోంది. మైనింగ్ రంగంలో మహిళల సాధికారత, సమాన అవకాశాలు, మానవ వనరుల సమర్థ వినియోగంలో భాగంగా సీఎండీ ఎన్.బలరామ్ ఆలోచనల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు శనివారం సింగరేణి యాజమాన్యం అన్ని గనులకు, డిపార్ట్మెంట్లకు సర్క్యులర్ విడుదల చేసింది. ఓపెన్ కాస్ట్ గనుల్లో మహిళలకు భారీ యంత్రాలపై ఆపరేటర్లుగా పనిచేసే అవకాశం ఇవ్వడం సింగరేణి చరిత్రలో ఇదే తొలిసారి. ప్రస్తుతం జనరల్ అసిస్టెంట్ లేదా బదిలీ వర్కర్ గా పనిచేస్తున్న 35 సంవత్సరాల లోపు వయసు ఉండి కనీసం ఏడవ తరగతి పాసైన మహిళా అభ్యర్థులు ఈ ఆపరేటర్ పోస్టుకు దరఖాస్తు చేసుకోవచ్చు అని యాజమాన్యం పేర్కొంది. దరఖాస్తు చేసుకునే మహిళలు శారీరక సామర్థ్యం కలిగి ఉండాలని కనీసం ద్విచక్ర లేదా నాలుగు చక్రాల వాహన డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండాలని, ఆగస్టు 2024 కన్నా ముందు డ్రైవింగ్ లైసెన్స్ పొంది ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడుతుందని కూడా యాజమాన్యం పేర్కొంది . పై అర్హతలు గల మహిళా ఉద్యోగులు ఇవ్వబడిన నమూనాలో అప్లికేషన్లు పూర్తి చేసి సంబంధిత గని మేనేజర్ లేదా శాఖాధిపతికి లేదా జనరల్ మేనేజర్ కు అందజేయాలని సూచించారు. దరఖాస్తుల స్వీకరణ తర్వాత జనరల్ మేనేజర్ సిపిపి నేతృత్వంలోని ఒక కమిటీ దరఖాస్తులను పరిశీలించి కనీస అర్హతలు గల అభ్యర్థులను ఎంపిక చేస్తారు. కమిటీ ఎంపిక చేసిన అభ్యర్థులు సిరిసిల్లలో గల తెలంగాణ ఇన్స్టిట్యూట్ ఆఫ్ డ్రైవింగ్ ఎడ్యుకేషన్ అండ్ స్కిల్స్ సంస్థ హెవీ గూడ్స్ వెహికల్, హెవీ మోటార్ వెహికల్ విభాగంలో శిక్షణ పొందాల్సి ఉంటుంది. శిక్షణ పూర్తి చేసుకున్న అనంతరం ఖాళీల లభ్యతను బట్టి నిర్వహించే ఎంపిక పరీక్షలో ఉత్తీర్ణులు అయిన వారిని ఈపీ ఆపరేటర్ ట్రైనీ కేటగిరి5 డిసిగ్నేషన్ తో సంబంధిత ఏరియాలకు పంపించడం జరుగుతుంది. ఆసక్తి గల మహిళాలు దరఖాస్తు చేసుకోవలసిందిగా యాజమాన్యం కోరుతోంది.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# ముగిసిన సెక్యూరిటీ సిబ్బంది శిక్షణ తరగతులు

కొత్తగూడెం, సెప్టెంబర్ 13 – ప్రభాతవార్త:



ఈ నెల 8వ తేదీ నుండి వారం రోజులపాటు జరిగిన యస్ పిసి సెక్యూరిటీ సిబ్బంది 36 వ బ్యాచ్ ఫస్ట్ ఎయిడ్ అండ్ ఫైర్ ఫైటింగ్ శిక్షణా తరగతుల ముగింపు కార్యక్రమముశనివారం కార్పోరేట్ యస్ పి.సి. ట్రైనింగ్ సెంటర్ కొత్తగూడెంలో జరిగినది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి జి.యం.(సెక్యూరిటీ) చందా లక్ష్మీనారాయణ పాల్గొని మాట్లాడుతూ... యస్ పి.సి. విభాగములో ప్రతి సెక్యూరిటీ సిబ్బందికి ఫస్ట్ ఎయిడ్, ఫైర్ ఫైటింగ్‌పై శిక్షణనివ్వడం జరుగుతుందని, తద్వారా సెక్యూరిటీ సిబ్బంది పనితీరు గణనీయంగా మెరుగు పడిందని, వారం రోజుల శిక్షణా కాలంలో ఫస్ట్ ఎయిడ్, ఫైర్ ఫైటింగ్‌లోని అన్ని అంశాలపై అనుభవజ్ఞులైన ఫ్యాకల్టీచే బోధించడం జరిగినదని తెలిపారు. ఇక్కడ నేర్చుకున్న అంశాలను ఏరియాలకు వెళ్లిన తర్వాత తోటి సెక్యూరిటీ సిబ్బందితో చర్చించి, అవసరం వచ్చినప్పుడు ఫస్ట్ ఎయిడ్ చేయుటలో, అగ్ని ప్రమాదాలను నివారించుటలో ముందుండాలని, యస్ పిసి విభాగము ప్రతిష్ఠను ఇనుమడింపజేసేలా విధులు నిర్వర్తించాలని చెప్పారు. అనంతరం ఉత్తమ ట్రైనీలుగా ఎంపిక కాబడిన సామల రవి, బి. కోటసాంబయ్యలకు బహుమతులను అందజేశారు. 36వ బ్యాచ్ ఫస్ట్ ఎయిడ్ అండ్ ఫైర్ ఫైటింగ్ శిక్షణా సిబ్బంది నిత్యావసరాలను శ్రీజ్యోతి అనాథ వృద్ధుల శరణాలయ నిర్వాహకులకు చేతుల మీదుగా అందజేశారు. ట్రైనింగ్ ఇన్‌స్పెక్టర్ డి.నారాయణ రెడ్డి వందనసమర్పణ చేశారు.

# సీఎండీ స్థాయి స్ట్రక్చర్ కమిటీ సమావేశం బహిష్కరించిన గుర్తింపు కార్మిక సంఘం

- యాజమాన్యం జాప్యం చేస్తుండటం పట్ల గుర్తింపు కార్మిక సంఘం కన్నెర్ర



రుద్రంపూర్, సెప్టెంబర్ 13 – ప్రభాతవార్త:

శుక్రవారం ఉదయం ఏఐటీయూసీ కొత్తగూడెం బ్రాంచ్ నాయకులు కొత్తగూడెం ఏరియాలో అన్ని మైన్, డిపార్ట్మెంట్‌లలో గేట్ మీటింగ్స్ ఏర్పాటు చేశారు. గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ తో శుక్రవారం జరగాల్సిన సీఎండీ స్థాయి స్ట్రక్చర్ కమిటీ సమావేశాన్ని బహిష్కరించిన పలు విషయాలును కార్మికులకు వివరించారు. గత సంవత్సర కాలంగా గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ తో పలు కార్మిక సమస్యలపై రెండు సార్లు డైరెక్టర్ (పా), ఒకసారి సంస్థ సీఎండీతో పలు అంశాల మీద చర్చ చేసి సత్వరమే కీలక నిర్ణయాలు తీసుకుని వాటిని అమలుపరుస్తామని హామీ ఇచ్చిన యాజమాన్యం ఇప్పటికీ ఆ సమస్యల పట్ల సర్క్యులర్‌లు జారీచేయకుండా జాప్యం చేస్తుండటం మితిమీరిన రాజకీయ జోక్యంతో కార్మిక సమస్యలను పక్కదారి పట్టించడం చేస్తున్నారని ఏఐటీయూసీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి మీటింగ్‌లో మారుపేర్ల సమస్యను వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన యాజమాన్యం వాటి అమలుకు అడ్వకేట్ జనరల్‌తో మాట్లాడి నిర్ణయం తీసుకుంటామని దాటవేస్తూ కనీసం సమస్య పరిష్కారం కోసం సర్క్యులర్‌లు కూడా ఇవ్వకుండా బాధిత కార్మికులను మోసం చేస్తున్నట్లు తెలిపారు. సొంత ఇంటి పథకం కింద కమిటీ వేసి విధివిధానాలు ప్రకటించి అందుకు అనుగుణంగా అమలు పరుస్తామని తెలిపిన యాజమాన్యం కనీసం కమిటీలో సభ్యులను కూడా ఇంతవరకు ఏర్పాటు చేయలేదని అన్నారు. మెడికల్ బోర్డు విషయంలో ఏసీబీ విచారణ పేరుతో మెడికల్ బోర్డ్ నిర్వహించకుండా కార్మికుల పిల్లల జీవితాలతో ఆడుకుంటున్నారని దీనిని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని ఎప్పటిలాగే యధావిధంగా బోర్డు నిర్వహించాలని డిమాండ్ చేశారు.వాస్తవ లాభాలు ప్రకటించి అందులో 35శాతం కార్మికులకు లాభాల వాటా ఇవ్వాలన్నారు. ఇన్కమ్ టాక్స్ పేర్క్స్ విషయంలో లాభాల వాటా కు ముడి పెడుతూ యాజమాన్యం కొర్రీలు పెట్టడం సమంజసం కాదని లాభాల వాటా కార్మికుల కష్టానికి ప్రతిఫలంగా అనాడు ఏఐటీయూసీ పోరాటాలు చేసి సాధించిన హక్కు అని ఇన్కమ్ టాక్స్ పేర్క్స్ రిటర్న్స్ విషయంలో దానికి సంబంధం లేకుండా కోల్ ఇండియా మాదిరి పెర్క్స్ మీద రిటర్న్స్ యజమాన్యమే భరించాలని డిమాండ్ చేశారు. ఎన్నడు లేని విధంగా ట్రాన్స్ఫర్ పాలసీ నీ తీసుకువచ్చి కార్మికులను బదిలీ చేసే విషయంలో చెలగాటం ఆడుతున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ కార్యదర్శి మల్లికార్జున్ రావు, సహాయ బ్రాంచ్ కార్యదర్శి గట్టయ్య, వైస్ ప్రెసిడెంట్ కతర్ల రాములు, ఆఫీస్ బేరర్ సందేబోయిన శ్రీనివాస్, ఎస్ నాగేశ్వరరావు,గుమ్మడి వీరయ్య, ఏరియా వర్క్ షాప్ పిట్ కార్యదర్శి మధు కృష్ణ ఏరియా స్టోర్స్ పిట్ కార్యదర్శి శ్రీనివాస్ కమల్ , ఆర్ సీ హెచ్ పీ సహాయ కార్యదర్శి సురేందర్,జీకే ఓసి పిట్ కార్యదర్శి ఎం ఆర్ కే ప్రసాద్, మెంగెన్ రవి,సీనియర్ నాయకులు బండారి మల్లయ్య, మండల రాజేశ్వరరావు, పీవీకే అసిస్టెంట్ పిట్ కార్యదర్శి పవన్, భుక్య రమేష్,కర్రు రమేష్, గంగారాం, సుమన్, తిరుపతి, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా త్రివేణి పాఠశాలల ఉపాధ్యాయ ఆత్మీయ సమ్మేళనం...

- పూర్వ విద్యార్థి సమీరా భరద్వాజ్ సందడి

లక్ష్మీదేవిపల్లి, సెప్టెంబర్ 13 – ప్రభాతవార్త:



ఖమ్మం జోన్ త్రివేణి పాఠశాలల ఉపాధ్యాయులు, కొత్తగూడెం క్లబ్‌లో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో సందడి చేశారు. ఈ కార్యక్రమం కేవలం ఒక సమావేశం కాదు, ఉపాధ్యాయులందరికీ కలిసి ఆనందించేందుకు, వారిలోని కళలను బయటపెట్టేందుకు ఒక వేదికగా నిలిచింది. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా వచ్చిన ప్రముఖ సినీ గాయని, సోషల్ మీడియా సంచలనం, సమీరా భరద్వాజ్ తన గానంతో కార్యక్రమానికి మరింత శోభను తీసుకొచ్చారు. త్రివేణి పూర్వ విద్యార్థిని అయిన సమీరా పాటలకు ఉపాధ్యాయులంతా తమ కళలతో పోటీపడి, వేదికను మరింత రంగులమయం చేశారు.

త్రివేణి కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ, త్రివేణిలో పనిచేసే ప్రతి ఒక్కరూ తమ కుటుంబ సభ్యులేనని, ఇదొక పెద్ద కుటుంబమని అన్నారు. వారంతా ఎల్లప్పుడూ సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో త్రివేణి కృష్ణవేణి విద్యా సంస్థల డైరెక్టర్లు డాక్టర్ గొల్లపూడి జగదీష్, మాచవరపు కోటేశ్వరరావు, యార్లగడ్డ వెంకటేశ్వరరావు, సిఆర్ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ, ప్రిన్సిపల్స్ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# రైతులు పంటల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారుల సూచనలు

కొత్తగూడెం, సెప్టెంబర్ 13 – ప్రభాతవార్త:



జిల్లాలో రానున్న ఐదు రోజుల్లో మోస్తారు నంచి భారీ వర్ష సూచన ఉన్నందున రైతులు తమ పంట పొలాల్లో ఎటువంటి రసాయన మందులను వేయకుండా తాత్కాలికంగా వర్షాలు తగ్గే వరకు వాయిదా వేయాలని కేవీకే ప్రోగ్రాం కో ఆర్డినేటర్ భరత్ తెలిపారు. ప్రస్తుత తరుణంలో గాలిలో తేమ అధిక శాతంలో ఉంటుందని, ఉల్లికోడు ఆశించే అనుకూలం అని, గమనించిన వెంటనే వర్షాలు తగ్గిన తర్వాత ఫిప్రోనిల్ పిచికారి చేయాలన్నారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో వరి బ్యాక్టీరియా ఎండు ఆకు ఎగుళ్ల సోకే అవకాశం ఉందని, రైతులు గమనించాలని అన్నారు. మొక్కజొన్నలో వర్ష సూచన ఉన్నందున పంట పొలాల్లో మురుగునీటి కాలువలను ఏర్పాటు చేయాలని, నిల్వ ఉండే నీటిని బయటికి పంపించాలని చెప్పారు. పత్తి పంటలో రసీం పీల్చే పురుగులు, పచ్చదోమ, తామరపురుగులు ఆశించినట్లు కనిపిస్తే వర్షాలు తగ్గిన తర్వాత ఫ్లోనికాయడో లేదా థయోమిథాక్స్, లింబ్డా సైలోడ్రిక్ మందులు పిచికారి చేయాలని అన్నారు.

# లక్ష్మీగణపతి స్వామివారి మహాఅన్నదాన కార్యక్రమం

కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 13 – ప్రభాతవార్త:



ఆర్‌జేఎం యూత్ ఆధ్వర్యంలో లక్ష్మీగణపతిస్వామివారి నవరాత్రులు ముగించుకొని శనివారం మహా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. విగ్రహ దాత దుగ్గి శివప్రసాద్, ఉషారాణి దంపతులు ఈ అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఉత్సవ కమిటీ సభ్యులు, అన్నదాతలు చావ మధు (గోంగూర రెస్టారెంట్, అరిటాకు భోజన హోటల్), కనగాల వెంకటప్పయ్య, యెర్ర నాగరాజు, వనపర్ల రాము, మేరుగు నర్సయ్య, పూర్ణ మొబైల్స్, అడ్డగోడ మల్లేష్, శరత్ కోరిలు పాల్గొని భక్తులకు అన్నదానం చేశారు.

# ఎస్టీ జాబితా నుండి లంబాడీలను తొలగించాలి

## - జేఏసీ ఆదివాసి సంఘు నాయకులు

## - ఆదివాసుల ద్విచక్ర వాహనాలతో దద్దరిల్లిన ర్యాలీ

ఆళ్లపల్లి 13 సెప్టెంబర్ ప్రభాతవార్త:



లంబాడీలు వలసల ద్వారా అక్రమంగా ఎస్టీ జాబితాలో చేరారని ఉద్యోగాలలో విద్య వైద్యం భూములు వంటి అన్ని రంగాలలో నకిలీ సర్టిఫికెట్లను ఉపయోగించి ఆదివాసి హక్కులను దోచుకుంటున్నారని శనివారం తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మైపతి అరుణ్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల కేంద్రంలో ఆదివాసులు హక్కుల కోసం జేఏసీ కమిటీ ఆధ్వర్యంలో 200 ద్విచక్ర వాహనాలతో మర్కోడు కొమరం వారి రెక్కల రామక్క జాతర గుడి దగ్గర నుండి ఆదివాసుల ఐక్యతతో ఎస్టీ జాబితాల నుండి లంబాడీలను తొలగించాలని నినాదనులతో మండల వ్యాప్తంగా ప్రతి గ్రామంలో ర్యాలీ నిర్వహించి ఆళ్లపల్లి బస్టాండ్ సెంటర్లో మన భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు మాజీ ఎంపీ సోయం బాబురావు పాలాభిషేకం చేశామని నాగరిక ఆర్థికంగా అభివృద్ధి చెందిన సమాజానికి అంటే ఇప్పుడున్న ఈ కంప్యూటర్ టెక్నాలజీ దూరంగా షెడ్యూల్ ప్రాంతంలో షెడ్యూల్ ఏరియాలో చెట్టును పుట్టను కొండలను నమ్ముకొని కొండ కోనలలో జీవించే వాళ్లము రెక్క ఆడితే డొక్కాడని కష్టపడితే కానీ కడుపు నిండినటువంటి వాళ్ళమే నిజమైన ఆదివాసులమని ఈ దేశానికి వాసులం ఆదివాసులం అని అన్నారు. ఓ లంబాడి వాసులు చెట్టు కాయలు పేరు చెప్పి అమ్ముకునేటట్టుగా మా ఆదివాసులు ఎస్టీ జాబితాలో చేరి మీరు మా ఆదివాసులకు సంబంధించిన హక్కులను మీరు పొందుతున్నారే ఇది ఎంతవరకు కరెక్ట్ అని మీ మనస్సాక్షిని మీరు గుండె మీద చెయ్యి వేసుకొని మీ మనస్సాక్షిని అడగమంటున్న మీరు విద్యకు వెనకబడి ఉన్నారని ఒక జీవోను మీకు తీసుకువస్తే దానిని ఆశరా చేసుకొని దానికి మీరు మీ లంబాడీలకు షెడ్యూల్ ట్రైబల్గా గుర్తింపు ఉంది అంటున్నావు ఒకసారి ఆలోచించమని అంటున్న జీవో కు చట్టానికి తేడా తెలు తెలుసుకోండి భారత



రాజ్యాంగం ప్రకారం మాకు ఇచ్చిన రిజర్వేషన్లు మాకే చెందాలి అది 3 4 శాతమైన పర్లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మా ఎస్టీ రిజర్వేషన్ లేకుండా మీరు ఒక ఎమ్మెల్యే నా ఒక్క ఎంపీ నైయినా గెలుచుకోగలిగే దమ్ము ఉందా అని అంటున్నామని ఒక్కసారి మా గిరిజనలం మా ఎస్టి జాబితా లేకపోతే ఏ విధంగా నువ్వు గెలుస్తామని మమ్మల్ని అడ్డుపెట్టుకొని బతుకుతున్నారే తప్ప ఎస్టీ జాబితా జాబితా అంటున్నావే అది నిరూపించమని అడుగుతున్నాం మీ లంబాడి సోదరులు మీకు రాజకీయ బిక్ష పెట్టింది మేమే మా హక్కులను కాలరాస్తూ మా హక్కులను అనుభవిస్తున్నది మీ లంబాడీలే నని ఆవేదనతో మండిపడ్డారు. మీరు గుర్తు పెట్టుకోవాలి మీరు అనుభవిస్తున్న రాజకీయ పదవులు రిజర్వేషన్లు మీరు చదువుతున్న ఐటీడీఏ పాఠశాలలు మీరు చేస్తున్న ఉద్యోగాలు మీరు అనుభవిస్తున్న షెడ్యూల్ ఏరియాలో ఉన్న భూమి హక్కులు అన్ని అన్ని మావేనని అన్నారు. ఇక మేము ఊరుకోం ఎస్టీ జాబితాల నుండి మీ లంబాడీలను తొలగించే అంతవరకు మా ఆదివాసి సంఘాలు మొత్తం జేఏసీ ఆధ్వర్యంలో మీ సంగతేంటో చూస్తామని శబ్దం చేస్తున్నామని అన్నారు. మా ఆదివాసులు ఎస్టీ జాబితాలో నుండి లంబాడీలను తొలగించాలని న్యాయస్థానంలో న్యాయం జరిపించాలని సుప్రీంకోర్టును కోరుకున్నాం కానీ మీ లంబాడీలు మా మనోభావాలు దెబ్బ తినే లాగా అవగాహన లేకుండా మాట్లాడితే మేము ఊరుకుంటామా చూపిస్తాం అంటూ ఉగ్రరూపం దాల్చారు. పోరాటాలు మాకు కొత్తవేమి కాదు మా హక్కుల కోసం మా రాజ్యం కోసం పోరాటాలు చేసిన చరిత్ర మాదేనని చరిత్రను అడుగు ఆదివాసి చరిత్రను చదువు మమ్మలను అడ్డం పెట్టుకొని మా హక్కులను అనుభవిస్తుంటే మేము చూస్తూ ఊరుకోలేం ఇక మేమేంటో చూపిస్తాం అని వారన్నారు. మా హక్కుల కోసం ఎస్టి జాబితాలో మిమ్మల్ని తొలగించేంతవరకు ఎంతటి వరికైనా మా ఆదివాస సంఘాలు నాయకులు గిరిజనులు ప్రతి ఒక్కరూ పోరాడుతామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల జేఏసీ అధ్యక్షులు రమేష్ తుడుం దెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోడెం వెంకటేశ్వర్లు మాజీ జెడ్పిటిసి కొమరం హనుమంతు మాజీ ఎంపీపీ కొండ్రు మంజు భార్గవి బి ఆర్ఎస్ మండల అధ్యక్షులు పాయం నరసింహారావు మాజీ ఎంపీపీ పెనగట్ల పాపారావు కాంగ్రెస్ మండల అధ్యక్షులు కొమరం వెంకటేశ్వర్లు ఏఈడబ్ల్యు సిఏ లీగల్ అడ్వైజర్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు మడకం శ్రీను బాలరాజు ఆదివాసి గిరిజనలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నిజాం ప్రభుత్వాన్ని కూల్చిన ఘనత కమ్యూనిస్టులదే...

## - సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె. సాబీర్ పాషా..




పాల్వంచ టౌన్, సెప్టెంబర్ 13 - ప్రభాతవార్త:

మట్టిమనుషులను పోరాట యోధులుగా మార్చింది కమ్యూనిస్టుల, ఎర్రజెండానేనని, కమ్యూనిస్టులతో మమేకమై నాటి మట్టిమనుషులు సాగించిన విరోచిన పోరాట ఫలితమే నేటి ప్రజాస్వామ్య తెలంగాణ రాష్ట్రమని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. సెప్టెంబర్ 11నుండి 17వరకు సీపీఐ ఆధ్వర్యంలో జరుగుతున తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాలు సందర్భంగా శనివారం స్థానిక చంద్ర రాజేశ్వరరావు భవన్ నుండి పట్టణంలో ప్రదర్శన నిర్వహించి అమర జీవులు వృషారావు, నాదెండ్ల రామకోటయ్య, ఉప్పుశెట్టి ఖాదర్ బాబు స్మారక స్థూపాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించి, పాత ఆర్డీవో కార్యాలయం రోడ్ లో ఉన్న అమరవీరుల స్మారక స్థూపం వద్ద తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట నాయకులు నల్లమల్ల గురుప్రసాద్ చిత్రపటానికి, సీపీఐ మాజీ రాష్ట్ర సహాయ కార్యదర్శి సిద్ధి వెంకటేశ్వర్లు విగ్రహానికి నివాళులు అర్పించి సీపీఐ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో సాబీర్ పాషా మాట్లాడుతూ తెలంగాణలో జరిగిన సాయుధ పోరాటం నేటికీ ప్రజలకు స్ఫూర్తినిస్తోందని, దున్నేవాడికే భూమి నినాదం దేశవ్యాప్తం చేసిందని కొనియాడారు. మహత్తరమైన, త్యాగపూరితమైన సాయుధ పోరాటాన్ని మతపోరాటంగా చిత్రీకరిస్తూ నేటి ఆర్ఎస్ఎస్ వారసులుగా ఉన్న బీజేపీ లబ్దిపొందే కుట్ర చేస్తోందని విమర్శించారు. తెలంగాణ విలీనంకోసం జరిగిన నాటి సాయుధ పోరాటం నుంచి స్వరాష్ట్రంకోసం జరిగిన తొలిదశ, మలిదశ విరోచిత పోరాటంలో విజయాలు సాధించిన తెలంగాణ గడ్డపై మతోన్మాదుల అటలు సాగవన్నారు. తెలంగాణ ప్రజాస్వామిక స్వేచ్ఛను పొందడంకోసం ఆనాటి యావత్ సమాజం కమ్యూనిస్టు యోధులు రావినారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, మగ్దూం మోహియుద్దీన్, బొమ్మగాని ధర్మభిక్షం, చాకలి ఐలమ్మ వంటి వారి నేతృత్వంలో ఉద్యమించిన తీరు ప్రతిఒక్కరికి స్ఫూర్తి అని అన్నారు. తెలంగాణ విముక్తి పోరాటం ప్రపంచ ప్రజా ఉద్యమాలకు ఆదర్శమన్నారు. రజాకారుల రాచరిక పాలన నుంచి తెలంగాణ ప్రజలను రక్షించేందుకు వందల ఏండ్ల చరిత్ర ఉన్న నిజాం రాజును గద్దె దింపిందని, నిజాం స్వాదీనంలో ఉన్న తెలంగాణా భూ భాగాన్ని భారతదేశంలో అంతర్భాగం చేసింది కమ్యూనిస్టుల ఉద్యమేనన్నారు. ఆ మహత్తర పోరాటంలో 4500మంది యువ కమ్యూనిస్టులు ప్రాణాలు కోల్పోయారని, వారి ప్రాణత్యాగ ఫలితంగానే పది వేల గ్రామాలను విముక్తి లభించిందని అన్నారు. పది లక్షల ఎకరాల భూమి పేదలకు పంపిణీ చేశారని, ఇంత పెద్ద మొత్తంలో భూమిని పంచిన చరిత్ర ప్రపంచంలో ఎక్కడా లేదని, నాడు రైతాంగి పోరాటంలో పంచిన భూముల్లో నేటి పాలకులు మూడో వంతు కూడా పంచలేదని విమర్శించారు. నాటి సాయుధపోరాటాన్ని ఆదర్శంగా తీసుకొని ప్రజాపోరాటాలు ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో ఇసుక రేణువంత పాత్ర కూడా బిజెపికి లేదని, ఈ పోరాటాన్ని తామే చేసినట్లుగా చెప్పుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. అప్పటి ఆంధ్ర మహాసభ, కమ్యూనిస్టు పార్టీల నాయత్వంలో భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి నుండి విముక్తి కోసం, దోరలు, దేశ్ ముక్కుల పెత్తనం అంతంకోసం, ప్రజాస్వామ్య ప్రభుత్వం కోసం సాగిన పోరాటం నేటితరానికి ఆదర్శమన్నారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పుశెట్టి రాహుల్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీసంశెట్టి పూర్ణచంద్రరావు, జిల్లా సమితి సభ్యులు వీసంశెట్టి విశ్వేశ్వరరావు, వీ పద్మజ, అన్నారపు వెంకటేశ్వర్లు, నిమ్మల రాంబాబు, ఇట్టి వెంకట్రావు, వరక అజిత్, డీహెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షులు డీ చెన్నయ్య, ప్రజాసంఘాల నాయకులు కొంగర అప్పారావు, జర్పుల మోహన్, ఉప్పుశెట్టి రాకేష్, గుండాల సుజన్, సత్యనారాయణ, ఎస్.కె కాసిం, ఎస్కె కరీం, బాదావత్ శ్రీను, జర్పుల బాలకృష్ణ, కిషన్, రామకృష్ణ, కమటం ఈశ్వరమ్మ, వడ్లకొండ మేరమ్మ, వగ్గేల పద్మ, రాజేష్, శ్రీను, లాల్ పాషా తదితరులు పాల్గొన్నారు.




# పోరాట చరిత్రను వక్రీకరించాలని చూస్తే సహించేది లేదు

## - సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య

ములకలపల్లి, సెప్టెంబరు 13 ప్రభాతవార్త :



తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట చరిత్ర కమ్యూనిస్టులదేనని, ఆ చరిత్రను వక్రీకరించాలని చూస్తే సహించేదిలేదని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య అన్నారు. శనివారం మండల కేంద్రమైన ములకలపల్లిలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాల సభను సీపీఎం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సభకు ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట చరిత్ర ఒక్క కమ్యూనిస్టులకే సాధ్యమైందని, అలాంటి చరిత్రను కొందరు వక్రీకరించాలని చూస్తున్నారని, ఇలాంటి కుట్రలు తక్షణమే మానుకోవాలని డిమాండ్ చేశారు. అమరజీవి సీతారాం ఏచూరి వర్ధంతి సభను ఘనంగా నిర్వహించి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఏచూరి దేశప్రజల పరిస్థితిని అధ్యయనం చేసి అనర్గళంగా పార్లమెంట్లో ప్రశ్నించేవారని, ఆయన లేనిలోటు పార్టీ ఉద్యమానికి, దేశప్రజలకు తీరనిలోటన్నారు. ఏచూరి ఆశయాలకు అనుగుణంగా కార్యకర్తలు పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ వారోత్సవాల సభలో సీపీఎం మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు, గౌరీ నాగేశ్వరరావు, మాలోతు రావూజా, నిమ్మల మధు, పాయం అమల, సోయం కృష్ణ, మంచాల సారయ్య, బైరు ప్రసాద్ పాల్గొన్నారు.

# వజ్జా బాబు కుటుంబాన్ని పరామర్శించిన కాంపెల్లి కనకేష్ పటేల్

పాల్వంచ టౌన్, సెప్టెంబర్ 13 - ప్రభాతవార్త:



పాల్వంచ మండలం, రేగులగూడెం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకుడు వజ్జా బాబు గత మూడు రోజుల క్రితం గుండెపోటుతో మరణించినాడు. ఈ విషయం తెలిసి శనివారం బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు, పాల్వంచ కోఆపరేటివ్ సొసైటీ ఉపాధ్యక్షులు కాంపెల్లి కనకేష్ పటేల్ రేగులగూడెం గ్రామానికి వెళ్లి వజ్జా బాబు భార్య వెంకటలక్ష్మి, కుమార్తె ఝాన్సీ, కుమారుడు రోహిత్కు, టుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పి దశదిన కర్మలకు గాను 50 కేజీల బియ్యాన్ని అందించారు. ఈ సందర్భంగా కాంపెల్లి కనకేష్ పటేల్ మాట్లాడుతూ వజ్జా బాబు మరణం పాల్వంచ మండల బిఆర్ఎస్ పార్టీకి తీరని లోటని, పాత ఉమ్మడి ఉల్వనూరు పంచాయతీలో బిఆర్ఎస్ పార్టీకి పెద్ద దిక్కుగా ఉండేవాడని, పాల్వంచ మండలం బిఆర్ఎస్ పార్టీలో చురుకుగా ఉంటూ పార్టీ బలోపేతానికి కృషి చేసేవాడని అటువంటి వ్యక్తి మరణించడం పట్ల తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యానని, వజ్జా బాబు కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని అన్నారు. వజ్జా బాబు కుటుంబాన్ని పరామర్శించిన వారిలో పాల్వంచ బిఆర్ఎస్ నాయకులు సంగ్లోత్ రంజిత్, పోసారపు అరుణ్, తోట లోహిత్ సాయి, కూరెల్ళి మురళీమోహన్, కొమ్మాలపాటి నిఖిల్, గజ్జల రితిక్, మరియు రేగులగూడెం బిఆర్ఎస్ పార్టీ నాయకులు గుండగాని రమేష్, వజ్జా రామకృష్ణ, వజ్జా లక్ష్మయ్య, ఈసం రాంబాబు, వజ్జా నరసయ్య వజ్జా చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

# సాయుధపోరాట స్ఫూర్తితో ప్రజాఉద్యమాలు చేపట్టాలి: భాగం

**చింతకాని ప్రభాతవార్త సెప్టెంబర్ 13:**

నైజాం నిరంకుశపాలన అంతం కోసం సాగిన తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తిగా ప్రభుత్వ వ్యతిరేక ప్రజా ఉద్యమాలు చేపట్టాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు భాగం హేమంతరావు పిలుపునిచ్చారు. మండల పరిధిలోని ప్రొద్దుటూరులో తెలంగాణ సాయుధ పోరాట యోధులు తాళ్ళపల్లి రాములు స్థూపం వద్ద వారోత్సవాలను శనివారం ఆయన ప్రారంభించారు. తొలుత తెలంగాణ సాయుధ పోరాట యోధులు తాళ్ళపల్లి రాములు విగ్రహానికి భాగం పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ నాటి మహత్తర పోరాటాన్ని బీజేపీ హైజాక్ చేసేందుకు యత్నిస్తుందని, రాచరికానికి నిర్బాంధానికి వ్యతిరేకంగా జరిగిన పోరాటాన్ని ముస్లిం రాజుపై హిందువులు చేసిన పోరాటంగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తుందన్నారు. సాయుధపోరాటంలో నిజాం రాజుకు వ్యతిరేకంగా పోరాడిన వారిలో అన్ని వర్గాల వారు ప్రాణత్యాగం చేశారని బీజేపీ, ఎంఐఎం గుర్తుంచుకోవాలన్నారు. కమ్యూనిస్టులు చేసిన వీరోచిత పోరాటలను తట్టుకోలేకే నైజాం రాజు హైదరాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేసిన సెప్టెంబర్ 17 సాయుధపోరాటానికి పిలునిచ్చిన రోజని పేర్కొన్నారు. నాడు తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో జమిందార్లు, నిజాం నిరంకుశపాలనకు ఎదురొడ్డి సుమారు పదిలక్షల ఎకరాలు భూమిని పేదలకు పంచిన ఘనత కమ్యూనిస్టులదే



అన్నారు. నిజాం నిరంకుశపాలనలో మాతృభాషలో విద్యాబోధన నిషేధం, వెట్టిచాకిరి, నిరుద్యోగం, నిరక్షయరాస్యత, దారిద్ర్యం ప్రజలను పట్టి పీడించాయని, అలాంటి పరిస్థితులే ప్రస్తుతం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్నాయన్నారు. సాయుధ పోరాట అమరులు ఆశించిన లక్ష్యాల సాధన దిశగా ప్రజా ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు , ఏపూరి రవీంద్రబాబు, పావులూరి మల్లిఖార్జునరావు,మండల కార్యదర్శి దూసరి గోపాలరావు, సహాయ కార్యదర్శులు, అబ్బూరి మహేష్ , రైతుసంఘం మండల కార్యదర్శి పదిమల వెంకట నర్సయ్య,వ్యకాస జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడిపల్లి ఏసు, నాయకులు తాళ్ళపల్లి అజయ్, పెంట్యాల చలమయ్య, వేల్పుల కోటయ్య,శాఖ కార్యదర్శి తుళ్ళూరు శ్రీనివాసరావు,తుడుం గోపాలరావు, చేబ్రోలు ఇంద్రసేన ,టీడీపీ నాయకులు పెంట్యాల రామారావు ,బారాస నాయకులు పాపినేని రంగారావు,సీపీఎం నాయకులు పులి యజ్ఞ నారాయణ, తదితరులు పాల్గొన్నారు.




# నష్టపోయిన పత్తి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

**- తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షులు భాగం హేమంతరావు**

**బోనకల్, ప్రభాతవార్త :**



ఆకాల వర్షాలకు నష్టపోయిన పత్తి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు భాగం హేమంతరావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని గోవిందాపురం(ఎల్) గ్రామంలో దెబ్బతిన్న పత్తి పంటలను సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్‌రెడ్డితో కలిసి శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా హేమంతరావు మాట్లాడుతూ ఈ యేడాది అధిక వర్షాలు కురిసిన కారణంగా ఖమ్మం జిల్లాతో తెలంగాణలో అనేక ప్రాంతాల్లో పత్తి చెతులు తీవ్రంగా నష్టపోయిన పరిస్థితి నెలకొందని అన్నారు. పెట్టుబడులు పెట్టి పంటచేతికి వచ్చే సమయంలో అధిక వర్షాల వల్ల ఎకరానికి 15 క్వింటాల దిగుబడి రావాల్సి ఉండగా, కేవలం ఒక క్వింటా రెండు క్వింటాల దిగుబడి మాత్రమే వచ్చే పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. మొత్తంగా వర్షాల వల్ల పత్తి ఏపుగా పెరిగి కాయలు కుళ్లిపోవడంతో రైతులు అయోమయ పరిస్థితిలో ఉన్నారని అన్నారు. ఒక వైపు కేంద్ర ప్రభుత్వం దిగుమతి సుంకాన్ని ఎత్తివేస్తూ రైతులను నష్టపరిచే పరిస్థితి దాపురించదని, తెలంగాణ రాష్ట్రంలో 18 లక్షల హెక్టార్ల పత్తి సాగు చేయబడిందని, రైతులంతా అప్పులపాలై తీవ్ర నష్టాల్లోకి వెళ్లారని అన్నారు. ప్రభుత్వం రైతులను ఆదుకోవాల్సి అవసరం ఎంతైనా ఉందని, తక్షణమే నష్టపోయిన పత్తి రైతులకు నష్టపరిహారం చెల్లించాలని హేమంతరావు డిమాండ్ చేశారు. గోవిందాపురం(ఎల్)లో నూటికి తొంభై శాతం కౌలు రైతులే వ్యవసాయం చేస్తున్నారని, ఈ ప్రాంతంలో కౌలు కూడా ముందే చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. పెట్టుబడులు, ఎరువులకు అప్పులు తెచ్చి వ్యవసాయం చేస్తే అకాల వర్షాలతో కౌలు రైతులకు తీవ్ర నష్టాల పాలయ్యారని అన్నారు. రైతులు ఆత్మహత్య చేసుకునే పరిస్థితి ఏర ఉందని, ప్రభుత్వమే తక్షణమే రెతులను, కౌలు రైతులను ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్‌రెడ్డి, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి జక్కుల రామారావు, సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, రైతులు పుచ్చకాయల తిరుపయ్య, గోళ్ల కన్నయ్య, చింతలచెర్వు మాధారయ్య, కౌలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతమైన మెగా లోక్ అదాలత్

**- 732 కేసులు పరిష్కారం**

**మధిర సెప్టెంబర్ 13 ప్రభాతవార్త :**

దేశవ్యాప్తంగా శనివారం నిర్వహించిన మెగా లోక్ అదాలత్ లో భాగంగా మధిర కోర్టులలో నిర్వహించిన లోక్ అదాలత్ కార్యక్రమంలో 732 కేసులు పరిష్కారమయ్యాయి. మండల న్యాయ సేవ సాధికారత సంస్థ చైర్మన్ జడ్జి ఎన్. ప్రశాంతి ఆధ్వర్యంలో 2 బెంచ్ లను ఏర్పాటు చేసి నిర్వహించిన లోక్ అదాలత్ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ, కక్షిదారులు క్షణికావేశంలో జరిగిన వివాదాలను సానుకూల వాతావరణంలో రాజీమార్గం ద్వారా పరిష్కరించుకోవడం ద్వారా సంతోషకరమైన సత్సంబంధాలను తిరిగి కొనసాగించుకోవచ్చునని అన్నారు. లోక్ అదాలత్ లలో రాజీకి అనుకూలమైన కేసులను ఎప్పుడైనా పరిష్కరించుకునే అవకాశం ఉంటుందని అన్నారు. ఈరోజు జరిగిన కార్యక్రమంలో కక్షిదారులకు చెందిన సివిల్ క్రిమినల్ వాహనాల యాక్సిడెంట్ కేసులు బ్యాంకు రుణాలు ప్రైవేట్ సంస్థల ద్వారా రుణాల కేసులు ఆస్తి త గాధాలు, ఇతర సాధారణ కేసులను పరిష్కరించి కొట్టివేయడం జరిగిందని తెలిపారు. ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో 428, జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో 299 కేసులను పరిష్కరించడం జరిగిందని జడ్జి ప్రశాంతి తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతం కు కృషిచేసిన తోడ్పాటు అందించిన న్యాయవాదులు పోలీస్ శాఖ ఎక్సైజ్ శాఖ కోర్టు సిబ్బంది, కోర్టు కానిస్టేబుల్ అందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ



కార్యక్రమంలో ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి వేముల దీప్తి, ద్వితీయ శ్రేణి జడ్జి అబ్రహం, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ జున్ను భద్రయ్య, బార్ ప్రెసిడెంట్ బోజడ్ల పుల్లారావు, మధిర పట్టణ రూరల్ సిఐలు దోమల రమేష్ డి మధు, ఎస్సైలు కిషోర్ చంద్రశేఖర రావు లక్ష్మీ భార్గవి రమేష్ ఎక్సైజ్ ఎస్సై తోపాటు కోర్టుల పరిధిలోని పోలీస్ స్టేషన్ల కోర్టు కానిస్టేబుళ్ళు పాల్గొన్నారు.

# సాయుధ పోరాటం భావితరాలకు ఆదర్శం

**- సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు**

**బోనకల్, ప్రభాతవార్త :**

నైజాం రజాకార్లకు వ్యతిరేకంగా జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం భావితరాలకు ఆదర్శమని సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు అన్నారు. మండలంలోని గోవిందాపురం(ఎల్) గ్రామంలోమల్లెల వెంకటేశ్వరరావు. చుండూరు నరసింహారావు. తమ్మరపు గోవిందు. తమ్మరపు భద్రయ్య. రావూరి వెంకట్రామయ్య. యేసేపు జకరయ్య. పొన్నం అనంతరామయ్య సాయుధ పోరాట అమరుల స్థూపాల వద్ద హేమంతరావు, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేంద్రరెడ్డిలు శనివారం నివాళులర్పించి మాట్లాడారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం జిల్లాలోని పలు ప్రాంతాల్లో ఉవ్వెత్తున జరిగిందని తెలిపారు. రజాకార్లకు వ్యతిరేకంగా ఆయుధాలు పట్టి పోరాడిన చరిత్ర ఇక్కడి యోధులకు ఉందని అన్నారు. నాడు ప్రతి పల్లెలో రజాకార్లను వ్యతిరేకించి ప్రాణాలు కోల్పోయారని, వారికి గుర్తుగా నేడు స్తూపాలు నిలుస్తాయని అన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం సాయుధ తెలంగాణ పోరాట చరిత్రను వక్రీకరిస్తోందని ఆయన ఆరోపించారు. సాయుధ పోరాటంతో ప్రతి



గ్రామానికి ప్రత్యక్షంగా, పరోక్షం సంబంధం ఉందని, ఆ పోరాట ఫలితంగానే 10 వేల ఎకరాల భూమిని పేదలకు పంచారని, 3 వేల గ్రామ రాజ్యాలు ఏర్పడ్డాయని, వెట్టిచాకిరి రద్దయిందని, జమీందారలను గ్రామాల నుండి తరిమికొట్టారని అన్నారు. ప్రత్యేకమైన ఉద్యమ ప్రాంతమైన గోవిందాపురంకు ఘనమైన చరిత్ర కలిగి ఉందని అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని నేటి తరానికి తెలిపేందుకే వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, సహాయ కార్యదర్శి జక్కుల రామారావు, వల్లకొండ బ్రహ్మం, కొత్తపల్లి రమేష్, తమ్మారపు లక్ష్మణరావు, తమ్మారపు బ్రహ్మయ్య, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# వలస ఆదివాసీలకు దోమతెరల పంపిణీ

**అశ్వాపురం, ప్రభాతవార్త, సెప్టెంబర్ 13:** మల్లెలమడుగు గ్రామపంచాయతీ వలస ఆదివాసీల నివాసం ఉండే చింతకుంట గ్రామస్తులకు శనివారం స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో అశ్వాపురం సిఐ అశోక్ రెడ్డి దోమతెరలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వలస ఆదివాసీలందరు తమ ఇళ్ల పరిసర ప్రాంతాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తలు పాటించాలన్నారు.ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, పోలీస్ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.



# రైల్వే రామాలయ అభివృద్ధికి కృషి చేస్తా: మల్లు నందిని

**మధిర సెప్టెంబర్ 13 ప్రభాతవార్త :**

మధిర పట్టణంలోని రైల్వే స్టేషన్ ఆవరణలో ఉన్న శ్రీ కోదండ రామాలయాన్ని అభివృద్ధి చేసేందుకు తమ వంతు కృషి చేస్తామని డిప్యూటీ సీఎం సతీమణి మల్లు నందిని విక్రమార్క హామీ ఇచ్చారు శనివారం ఆమె స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆలయ సభ్యులు కలిసి ఆలయంలో కొనసాగుతున్న పునరుద్ధరణ అభివృద్ధి పనులను పరిశీలించారు. ఆలయానికి వచ్చిన నందిని విక్రమార్కకు ఆలయ కమిటీ అర్చకులు ఘన స్వాగతం పలికారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వాదం అందజేశారు. సందర్భంగా నందిని విక్రమార్క మాట్లాడుతూ మధిర పట్టణాన్ని నియోజకవర్గాన్ని మోడల్ నియోజకవర్గంగా అభివృద్ధి పరిచేయులకు కృషి జరుగుతున్నదని అన్నారు. మధిర ఆర్టీసీ డిపో



పునర్నిర్మాణం ట్యాంక్ బండ్ విస్తరణ అభివృద్ధి పనులు రైల్వే శాఖ ద్వారా రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులు జరుగుతున్న క్రమంలో ఆలయాన్ని కూడా ఈ ప్రాంత అభివృద్ధితో పాటు భక్తుల ఆకాంక్షలకు అనుగుణంగా కమిటీ దాతల సహకారంతో చేపడుతున్న పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. దేవుని కార్యానికి తమ వంతు బాధ్యతగా సహకరించేందుకు తోడ్పాటు అందిస్తామని నందిని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మల్లాది సవిత ,గుర్రం ప్రమీల, లక్కినేని వెంకటరమణ పోతినేని రమ, కూరాకుల రమ మండల కాంగ్రెస్ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ మాజీ కౌన్సిలర్ మల్లాది వాసు పట్టణ ప్రముఖులు రంగా హనుమంతరావు సుందరయ్య నగర్ శ్రీనగర్ కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

# ఆదివాసి హక్కులు చట్టాలు అమలుకై యువత ఉద్యమించాలి

**- ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు**

భద్రాచలం ప్రభాతవార్త : భద్రాచలం లో గిరిజన అభ్యుదయ భవనంలో ఐక్యరాజ్య సమితి ప్రపంచ ఆదివాసి హక్కుల ప్రకటన రోజు సెప్టెంబర్ 13 సందర్భంగా ఆదివాసి టాప్ టెన్ టీం ఏపీ మరియు తెలంగాణ రెండు రాష్ట్రాల స్థాయి ఆదివాసి హక్కులు చట్టాలు పై సెమినార్ ఘనంగా నిర్వహిం చారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన తరువాత కొమరం భీం, బీర్సా ముండా చిత్ర పటాలకు పూల దండలతో నివాళులు అర్పించారు. తరువాత ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరైన భద్రాచలం శాసనసభ్యులు డా. తెల్లం వెంకటరావు మాట్లాడుతూ... ఆదివాసి చట్టాలు అమలు కొరకై ఆదివాసి యువత సంఘటితంగా పోరాడి తమ హక్కులను సాధించుకోవాలని అన్నారు. అలాగే మీకు ఏ కష్టం వచ్చిన ఎల్లవేళలా నేను ఆదివాసీ సమాజానికి అండగా ఉంటానని తెలిపారు. అదేవిధంగా సోందే వీరయ్య మాట్లాడుతూ... ఆదివాసి హక్కులు చట్టాలు అమలు కాక నిర్వీర్యం అవుతున్నాయని వాటి అమలుకు యువత సంఘటిత పోరాటాలు చేయాలని అన్నారు. ఆదివాసి ఉద్యోగ సంక్షేమ పరిషత్ రాష్ట్ర నాయకులు పూనం శ్రీను మాట్లాడుతూ... చదువుకున్న యువత నిరుద్యోగులు సిమినార్ లో నేర్చుకున్న విషయాలు గ్రామీణ స్థాయిలో తీసుకుని వెళ్లి ఆదివాసి పెద్దలకు వివరించి చట్టాలు అమలు కొరకు నిర్మాణాత్మకమైన ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు. ఆదివాసి సీనియర్ నాయకులు ముర్రం వీరభద్రం మాట్లాడుతూ...ఆదివాసి ఉద్యమాలు, ఆవశ్యకత సంస్థాగత నిర్మాణం , ఆదర్శ నాయకత్వం ఎలా ఉండాలో టాప్ టెన్ టీం కు దిశ నిర్దేశం చేశారు. ఈ సెమినార్ లో 1/70 చట్టం , పేసా చట్టం, భారత రాజ్యాంగంలో ఐదవ, ఆరవ షెడ్యూల్ భూభాగంలో ఉన్న హక్కులు, ఎస్సీ ఎస్టీ



అట్రాసిటీ చట్టం ,కోయ భాష ,సాంస్కృతిక సంప్రదాయాలు మొదలగు చట్టాల గురించి ఆదివాసి రిసోర్స్ పార్సన్స్ (వక్తలు) వివరించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి రిసోర్స్ పార్సన్స్ కోటా దేవదానం, కోర్స నరసింహమూర్తి , సోడే మురళి, వాసం నాగరాజు, వర్స ముద్దరాజు, టాప్ టెన్ నాయకులు ఉమ్మాల దుర్గారెడ్డి, తెల్లం నవీన్ బాబు, ఇర్ప మంగేశ్వరరావు, కంగాల కోటేశ్వరరావు, బాడిషా వెంకటేశ్వరరావు, తుర్రం అర్జున్, గుండి బాబురావు, పూనెం సురేష్ పండా కిరణ్ కుమార్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రీ ప్రైమరీ విద్యను అంగన్వాడీ కేంద్రాలలోనే అమలు చేయాలి

**- సిఐటీయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.జయలక్ష్మీ**



చర్ల ప్రభాతవార్త : ప్రీ ప్రైమరీ విద్యను అంగన్వాడీ కేంద్రాల్లోనే అమలు చేయాలని తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటీయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి జయలక్ష్మి డిమాండ్ చేశారు. తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాలుగవ మహాసభ చర్ల మండల కేంద్రంలో రైతు వేదికలో నిర్వహించారు. ఈ మహాసభకు అధ్యక్ష వర్గంగా తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటీయు జిల్లా అధ్యక్షురాలు ఈసం. వెంకటమ్మ,జిల్లా ఉపాధ్యక్షురాలు పాయం రాధాకుమారి అధ్యక్ష వర్గంగా వ్యవహరించారు. ముఖ్యఅతిథిగా పి.జయలక్ష్మి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఐసిడిఎస్ నిబంధనలకు విరుద్ధంగా ప్రీ ప్రైమరీ విద్యను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యా శాఖలో కలపడం అన్యాయం అన్నారు. ఐసిడిఎస్ నిబంధనల ప్రకారం ప్రీ ప్రైమరీ విద్య అంగన్వాడీ కేంద్రాల్లోనే కొనసాగించాలని పేర్కొన్నారు.పేస్ క్యాప్చర్ పేరుతో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నిబంధన అంగన్వాడీ టీచర్లకు గుదిబండ లాగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. పనిచేయని టు జి మొబైల్స్ ఇచ్చి మొత్తం పనినంత ఆన్లైన్లో చేయాలని ఒత్తిడి చేయడం వల్ల అంగన్వాడీ టీచర్లు తీవ్రమైన మానసిక ఆందోళనకు గురై అనారోగ్యాల పాలవుతున్నారు. ఫేస్ క్యాప్చర్ యాప్ రద్దుచేసి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం కలిగిన 5జి మొబైల్ ఫోన్ లను అందించాలని డిమాండ్ చేశారు. పీఎం శ్రీ కింద కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న నిధులను అంగన్వాడీ కేంద్రాల్లోనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అంగన్వాడి కేంద్రాల్లో ఇచ్చే లబ్ధిదారులను ఆధార్ తోటి అనుసంధానం చేసి పేదలకు పౌష్టికాహారాన్ని కేంద్ర ప్రభుత్వం దూరం చేస్తుందని విమర్శించారు.ఎన్నికల ముందు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అంగన్వాడీలకు ఇచ్చిన హామీలన్నీటిని నెరవేర్చాలని జయలక్ష్మి డిమాండ్ చేశారు. అంగన్వాడీ టీచర్లు హెల్పర్ల సమస్యల పరిష్కారం కోసం సెప్టెంబర్ 15వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా మంత్రుల ఇండ్లమందు ధర్నాలు నిర్వహించాలని నిర్ణయించినట్లు జయలక్ష్మి తెలిపారు. మహాసభ ప్రారంభానికి ముందు సిఐటీయు జెండాని తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యురాలు ఎం విజయశీల ఆవిష్కరించారు. ఈ మహాసభలో సిఐటీయు జిల్లా అధ్యక్షులు కే బ్రహ్మాచారి మాట్లాడారు. తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటీయు జిల్లా కార్యదర్శి జి. పద్మ గత మూడు సంవత్సరాల కాలంలో జిల్లా వ్యాప్తంగా అంగన్వాడీ టీచర్లు హెల్పర్ల సమస్యల పైన సంఘం నిర్వహించిన పోరాటాలను సాధించిన విజయాలను కమిటీల పనితీరును నివేదిక రూపంలో మహాసభ ముందు ఉంచారు. ఈ నివేదికపై జిల్లాలోని 11 ప్రాజెక్టుల నుంచి హాజరైన 250 మంది ప్రతినిధులు చర్చలు జరిపారు .మహాసభ సందర్భంగా హాజరైన నాయకులు తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటీయు లో పనిచేస్తూ మరణించిన నాయకులు కార్యకర్తలకు నివాళులర్పించారు..ఈ మహాసభలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రేపాకుల శ్రీనివాస్,రైతు సంఘం మండల కార్యదర్శి మచ్చ రామారావు, నాయకులు నవీన్,సిఐటీయు నాయకులు బాలాజీ,తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటీయు నాయకురాలు మరియు శకుంతల వీరభద్రమ్మ స్వరూప కళావతి, రాజ్యలక్ష్మి, కృష్ణవేణి, భాను, జయసుధ కమలాదేవి, గజలక్ష్మి, జానకి, సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ దక్కిన అవార్డు పట్ల బిఆర్ఎస్ నేతల హర్షం



దుమ్ముగూడెం, ప్రభాతవార్త: మండల కేంద్రంలోని పార్టీ కార్యలయం లో జరిగిన ప్రత్యేక సమావేశం లో పార్టీ మండల కన్వినర్ కో కన్వినర్ కణితి రాముడు,ఎండీ జానీపాషా మాట్లాడుతూ... తెలంగాణా ఉద్యమ కారుడు తెలంగాణా రాష్ట్ర తొలి ఐ టి.మరియు పురపాలక శాఖ మాజీ మంత్రి కల్వకుంట్ల తారకరామారావుకు అమెరికా దేశ ప్రతిష్ట అవార్డ్ అయిన గ్రీన్ లీడర్ షిప్ అవార్డ్ కు ఎంపిక చేసిన సందర్భంగా వారికి మండల బిఆర్ఎస్ పార్టీ దుమ్ముగూడెం మండల పార్టీ తరుపున శుభాకాంక్షలు తెలియ జేశారు.ఒక తెలుగు వ్యక్తికి దొరికిన అరుదైన గౌరవంగా తెలుగు ప్రజలు అందరు గర్వపడే విధంగా ఉన్నదని, గత బి ఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో ఆయన సుస్థిరపాలన, వార్యవరణ పరిరక్షణ లో ఆయన చేసిన కృషికి గాను ఈ అవార్డ్ దక్కటం ఎంతో అభినందనియం అని వారు ఆయనను కొనియాడారు. ఈకార్యక్రమంలో పార్టీ లీగల్ సెల్ కొత్త మల్లేశ్వరావు, సీనియర్ నాయకులు వాగే వెంకరేశ్వరావు, దామెర్ల శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ సరియం సీతారాం, మాజీ ఉపసర్పంచ్ కొరస నరసింహారాయి, పార్టీ నాయకులు తంత్రపల్లి వెంకటేశ్వరావు, జిలకర గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

# డైలీ వర్కర్లకు వెంటనే జీతాలు వేయాలి

**దుమ్ముగూడెం ప్రభాతవార్త:** దుమ్ముగూడెం మండలంలో పెద్దర్లగూడెం నారాయణరావుపేట వద్ద వ్యవసాయ కార్మికు సంఘం ఆధ్వర్యంలో డైలీ వేజ్ వర్కర్ల సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా ఆ సంఘం భద్రాచలం డివిజన్ కార్యదర్శి దాసరి సాయన్న పాల్గొని మాట్లాడుతూ.. గిరిజన ఆశ్రమ హాస్టల్లో పనిచేస్తున్న డైలీ వేజ్ వర్కర్లకి 10 నెలల జీతాలు వెంటనే విడుదల చేయాలని, గతంలో ఇచ్చిన జీతాలను పాత పద్ధతిలో అమలు చేయాలని,వర్కర్ల కుటుంబంలో మరణించిన వారికి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని,పర్మినెంట్ చేయాలని,వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని వర్కర్లకి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో లక్ష్మి,వీరస్వామి, సత్యం,పరమేశు తదితరులు పాల్గొన్నారు.




# భవిష్యత్ అంతా గులాబీ జెండా దే

భద్రాచలం టౌన్ ప్రభాతవార్త :



పట్టణం లోని తెలంగాణ టూరిజం హోటల్ లో బిఆర్ ఎస్ భద్రాచలం నియోజకవర్గ పార్టీ ముఖ్య నాయకులు మండలాల అధ్యక్ష. కార్యదర్శి ల సమావేశం జరిగింది.. ఈ సమావేశం లో రావులపల్లి రాంప్రసాద్, మానే రామకృష్ణ, బోదేబోయిన బుచ్చయ్య లు మాట్లాడుతు నియోజకవర్గ వ్యాప్తంగా బిఆర్ ఎస్ బలమైన రాజకీయ పార్టీగా ఉందని, గెలిచినా ఎమ్మెల్యే పార్టీ మారిన పార్టీ చెక్కుచెదరలేదని అన్ని గ్రామాల్లో గ్రామ పంచాయతీ స్థాయి లో గ్రామ కమిటీ లు. వార్డు కమిటీలు వేసి పార్టీ నిర్మాణం చేయాలనీ అన్నారు. ఈ సమావేశం లో సీనియర్ నాయకులు సాగి శ్రీనివాస్ రాజు, మండల అధ్యక్షులు పెనుమల్లు రామకృష్ణ రెడ్డి, గంప రాంబాబు, దొడ్డి తాత రావు, ఐనవోలు పవన్ కుమార్, కణితి రాముడు, ఎండీ జానీ పాషా, ఆకోజు సునీల్ కుమార్, రేపాక పూర్ణ చందర్ రావు,సోమిడి నరసింహా రావు, సాంబమూర్తి, జానకి రమణ, శాశగిరి స్వామి, తదితరులు ఉన్నారు.

# రాజుపేట కాలనీవాసులకు కరెంటు మీటర్లు శాంక్షన్ చేయాలి

**- ఎన్పీడీసీఎల్ ఏఈకి సిపిఎం వినతి**

భద్రాచలం క్రైమ్ ప్రభాతవార్త :



రాష్ట్ర విభజనలో ఏపీలోని ఎటపాక, పురుషోత్తపట్నం గ్రామపంచాయతీ పరిధిలోకి చేర్చిన రాజుపేట కాలనీవాసులకు కరెంటు మీటర్లు మంజూరు చేయాలని కోరుతూ సిపిఎం 20వ వార్డు కమిటీ ఆధ్వర్యంలో ఎంపీడీసీఎల్ ఏఈ కి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా సిపిఎం భద్రాచలం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి మాట్లాడుతూ రాష్ట్ర విభజన సందర్భంగా దాదాపు 12 సంవత్సరాల క్రితం భద్రాచలం గ్రామపంచాయతీ లో ఉన్నటువంటి రాజుపేట కాలనీ ప్రాంతము ఏపీలోని ఎటపాక,పురుషోత్తపట్నం గ్రామపంచాయతీ పరిధిలో చేర్చారు. అప్పటినుండి కొత్తగా ఇవ్వవలసిన కరెంటు కనెక్షన్ల విషయంలో ఉభయ రాష్ట్రాలకు చెందిన విద్యుత్ శాఖ అధికారులు రెండు రాష్ట్రాలకు సంబంధించిన విద్యుత్ లైనులు, ట్రాన్స్ మిషన్ విభజన చేయలేదని చెబుతూ వినియోగదారులను ఇబ్బందులు పెడుతున్నారని విమర్శించారు. కొత్త మీటర్లు ఇచ్చే విషయంలో స్పష్టత లేకపోవడంతో ఇటు తెలంగాణ అటు ఆంధ్ర అధికారుల వ్యవహారంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు ప్రజలు ఆందోళన చెందుతున్నారని అన్నారు. గత పది సంవత్సరాలుగా సంబంధిత అధికారులకు ఈ సమస్యపై పలుమార్లు విజ్ఞప్తులు చేసినప్పటికీ సమస్య పరిష్కారం కాలేదని అన్నారు. ఆంధ్ర తెలంగాణ విద్యుత్ ఉన్నతాధికారులు కూర్చుని ఈ సమస్యకు పరిష్కారం చూపాలని లేని పక్షంలో ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ సీనియర్ నాయకులు నాదెళ్ల లీలావతి, పట్టణ కమిటీ సభ్యులు డి. కనక శ్రీ, శాఖా కార్యదర్శులు జి.నాగలక్ష్మి, కాకా రమణ,వినియోగదారులు దేవి, కర్రీశివ,నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# రాజీ మార్గమే రాజ మార్గం..

## - ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మిద్దాం




**ఖమ్మం లీగల్ ప్రభాతవార్త:**
రాజీ మార్గమే రాజా మార్గమని, రాజీ పడదగ్గ కేసులలో రాజీ పడి సత్వర న్యాయం పొందాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జి. రాజగోపాల్ అన్నారు. శనివారం జిల్లా కోర్టు లోని న్యాయ సేవా సదన్ లో జాతీయ లోక్ అదాలత్ ను జిల్లా ప్రిన్సిపల్ జడ్జి, న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ, లోక్ అదాలత్ లో రాజీతో ఇరువర్గాలు గెలిచినట్లేనని, లోక్ అదాలత్ తీర్పు, సుప్రీంకోర్ట్ తుది తీర్పుతో సమానమని అన్నారు. లోక్ అదాలత్ లను కక్షిదారులు సద్వినియోగం చేసుకొని త్వరితగతిన కేసులను పరిష్కరించుకోవాలని అన్నారు. రాజీ మార్గంలో కక్షిదారులు లోక్ అదాలత్ లను సద్వినియోగం చేసుకొని తమ కేసులను శాంతియుతంగా పరిష్కరించుకోవాలన్నారు. కేసులను రాజీతో ముగించేందుకు ఇలాంటి లోక్ అదాలత్ లు ఉపయోగ పడతాయన్నారు. ఎలాంటి ఫీజు లేకుండా న్యాయ సేవా సంస్థ సహకారంతో కేసులను పూర్తి చేసుకోవచ్చని ఆయన తెలిపారు. కేసులు రాజీ చేసుకోవడం ద్వారా అప్పీలు చేసుకోవడం ఉండదని, కోర్టు చుట్టూ తిరిగితే సమయం, డబ్బు వృధా అవుతుందని, కేసుల పరిష్కారంతో మానసిక ప్రశాంతత చేకూరుతుందని, లోక్ అదాలత్ ద్వారా కేసులను త్వరితగతిన పరిష్కరించుకోవాలని ప్రధాన న్యాయమూర్తి అన్నారు. కేసుల సత్వర పరిష్కారంతో ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మిద్దామని అన్నారు. కుటుంబ వివాదాల కేసులలో ముఖ్యమైనవి భార్యాభర్తల కేసుల వివాదాలలో ఇద్దరు కలిసి ఉంటే, వారి సంతానంతో పాటు ఇరువర్గాల కుటుంబాలు కూడా సుఖ సంతోషాలతో ఉండి, ఆరోగ్యమైన సమాజం ఏర్పడుతుందని తెలిపారు. జిల్లాలో 4746 కేసులను గుర్తించి, ఇప్పటికే 502 కేసులు పరిష్కరించగా, గత లోక్ అదాలత్ లో 19849 కేసులను పరిష్కరించినట్లు ప్రధాన నాయమూర్తి తెలిపారు. ప్రస్తుత లోక్ అదాలత్ లో 597 కేసుల పరిష్కారం అవనున్నట్లు అన్నారు. భాగస్వాములందరూ లక్ష్య సాధనకు శక్తివంచన లేకుండా కృషి చేయాలన్నారు. క్రిమినల్ కాంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, బ్యాంక్ రికవరీ, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ కేసులు, రోడ్డు ప్రమాదం, డ్రంక్ అండ్ డ్రైవ్, పెట్టి కేసులు, ఇతర రాజీపడ్డ దగిన కేసుల్లో కక్షిదారులు రాజీ పడాలని ప్రధాన న్యాయమూర్తి తెలిపారు. లోక్ అదాలత్ ద్వారా రాజీ మార్గంలో కేసుల పరిష్కారంతో కక్షిదారుల మధ్య సుహృద్భావ వాతావరణం తో పాటు, గ్రామాల్లో ప్రశాంతత నెలకొంటుందని ప్రధాన న్యాయమూర్తి తెలిపారు. లోక్ అదాలత్ లో ఒకరు గెలవడం, ఒకరు ఓడడం ఉండదని, ఇద్దరు విజేతలేనని ప్రధాన న్యాయమూర్తి అన్నారు. కార్యక్రమంలో జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు తొండపు వెంకటేశ్వర రావు మాట్లాడుతూ, భవిష్యత్తులో న్యాయ సేవాధికార సంస్థ సేవలు జిల్లా వ్యాప్తంగా ప్రజల్లో తీసుకెళ్లడానికి బార్ అసోసియేషన్ పూర్తి సహకారం అందిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా లోక్ అదాలత్ లో మోటార్ వాహన కేసుకు సంబంధించి ఇన్సూరెన్స్ కంపెనీ నుండి ప్రమాద మరణానికి 19.50 లక్షల సెటిల్ మెంట్ కు సంబంధించి, పెద్దబోయిన మాధవి, పెద్దబోయిన లక్ష్మణ్ ల ఫ్యామిలీ కేసుకు సంబంధించి పరిష్కారం చేసి, అవార్డు తోపాటు పూల మొక్కలను జిల్లా ప్రధాన న్యాయమూర్తి బహుకరించారు. కోర్టుకు హాజరైన కక్షిదారుల సౌకర్యార్థం భోజన, మంచినీటి సౌకర్యాన్ని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు దేవినేని రాంప్రసాదరావు, న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి చంద్రశేఖర రావు, ఎం. కల్పన, టి. మురళీమోహన్, కాసరగడ్డ దీప, బెక్కం రజని, ఏపూరి బిందు ప్రియ, వినుకొండ మాధవి, బి. నాగలక్ష్మి, అఖిల, న్యాయ సేవాధికార సంస్థ సభ్యులు, మీడియేటర్స్, న్యాయవాదులు, కక్షిదారులు, తదితరులు పాల్గొన్నారు.




# న్యూఇరా పాఠశాలలో మాక్ పోలింగ్

**ఖమ్మం విద్యా విభాగం సెప్టెంబర్ 13, ప్రభాతవార్త:**



న్యూఇరా పాఠశాలలో ప్రజాస్వామ్య బద్ధంగా విద్యార్థి నాయకున్ని ఎంపిక చేసేందుకు విద్యార్థులకు ప్రజాస్వామ్యంలో ఓటు విలువను తెలియజేయటానికి ఈ ప్రక్రియను నిర్వహించారు. నేటితరం పిల్లల్లో నాయకత్వ లక్షణాలు, బాధ్యత భావం పెంపొందించాలనే ఆలోచనతో న్యూఇరా స్కూల్ యాజమాన్యం ఒక వినూత్న నిర్ణయం తీసుకుంది. ఈ ఎన్నికలు సాధారణంగా జరిగే విద్యార్థి కౌన్సిల్ ఎంపికల మాదిరిగా కాకుండా, భారతీయ ఎన్నికల విధానం ప్రకారమే జరిగాయి. నామినేషన్ల స్వీకరణ నుంచి పోలింగ్, ఓట్ల లెక్కింపు వరకు అన్ని దశల్లో విద్యార్థులు చురుకుగా పాల్గొన్నారు. పాఠశాల చైర్మన్ ఐ.వి.రమణారావు, డైరెక్టర్ డాక్టర్ పి. భూమేశ్వరరావు ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పాఠశాల స్థాయి నుండే విద్యార్థులకు ఎన్నికల విధానం, ఓటు వేయడం వంటి వాటిపై అవగాహన కల్పించేందుకు ఇలాంటి ఎన్నికలు అవసరం అని, విద్యార్థి దశ నుంచే నాయకత్వపు లక్షణాలను అలవరచుకోవాలని తెలిపారు. ప్రజాస్వామ్యానికి ఓటే పునాది అని, దేశ భవిష్యత్తును నిర్ణయించేందుకు ఓటు మాత్రమే అని తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతం అయ్యేందుకు సహకరించిన సాంఘిక శాస్త్ర అధ్యాపక బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు.



# మొక్కలు పంపిణీ చేసిన కార్పొరేటర్ మక్బూల్



**ఖమ్మం కార్పొరేషన్ సెప్టెంబర్ 13 ప్రభాతవార్త:**
ఖమ్మం నగరం 23వ డివిజన్ శాంతినగర్ ఏరియాలో పచ్చదనం కాపాడాలని ప్రకృతిని కాపాడాలని ఆరోగ్యం గా ఉండాలని కోరుకుంటూ ప్రతి ఇంటికి ఒక పూల మొక్క ఒక జామ మొక్క అదే విధంగా నీడనిచ్చే చెట్లని ఇంటింటికి డివిజన్ కార్పొరేటర్ షేక్ మక్బూల ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా ప్రజలందరూ కలిసి స్వచ్ఛందంగా మన యొక్క ఖమ్మం నగరాన్ని పరిశుభ్రంగా పచ్చదనంగా ఉంచుకోవాల్సిన బాధ్యత మన మీద ఉంది అని అన్నారుకార్పొరేషన్ ని స్వచ్ఛందంగా ఉంచాలని స్వచ్ఛ ఖమ్మంచేయాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అదేవిధంగా మన యొక్క పరిసరాలతో పాటు మొక్కల్ని కూడా పెంచాలని శుభ్రంగా ఉంచుకోవాలని అదేవిధంగా మన యొక్క ఆరోగ్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరి మీదే ఉందని చెప్పే రూ ఈ సందర్భంగా కార్పొరేటర్ గారు మాట్లాడుతూ చెప్పడం జరిగింది అదేవిధంగా కాబట్టి మనం ఎప్పటికప్పుడు మన యొక్క ప్రకృతిని కాపాడుకునే బాధ్యత తీసుకోవాల్సిన అవసరం ఉంది ఈ యొక్క కార్యక్రమంలో డివిజన్ నాయకులు ఇలియాస్ సలీం ఎస్కే జమాల్ ఎస్కే లాల్ అహ్మద్ జవాన్ వెంకటనారాయణ యాసిన్ ఖాన్ మున్సిపల్ సిబ్బంది తదితరులు మొక్కలు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రేపటి నుంచి ఉన్నత విద్యాసంస్థల నిరసన



**ఖమ్మం విద్యా విభాగం సెప్టెంబర్ 13, ప్రభాతవార్త:**
డిగ్రీ, పిజి, ఫార్మసీ, బి.ఈడి, యం.బి.ఎ., యం.సి.ఎ., ఇంజనీరింగ్ విద్యాసంస్థల రాష్ట్ర ఐక్య కార్యచరణ కమిటీ పిలుపు మేరకు స్థానిక యస్.బి.ఐ.టి. అటానమస్ కళాశాలలో ఇంజనీరింగ్ విద్యా సంస్థల యాజమాన్యాల అధ్యక్షుడు చలసాని సాంభశివరావు అధ్యక్షతన ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన విద్యాసంస్థల యాజమాన్యాలు విద్యార్థి సంఘాల ప్రతినిధులతో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్ జె సి కృష్ణ మాట్లాడుతూ.. ఫీజు రీయింబర్స్ మెంట్ సమస్య అనేది విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు సంబంధించినదని యాజమాన్యాలకు సంబంధించినది కాదని, ప్రభుత్వ నిర్ణయాల వల్ల కళాశాలను నడపటం కష్టతరంగా మారిందని తెలిపారు. అట్టడుగు బలహీన వర్గాలతో పాటు ఆర్థికంగా వెనుకబడిన ఒపెన్ కేటగిరి విద్యార్థులకు కూడ ఉపయోగపడి వారి జీవితాలను ఉన్నత స్థాయికి తీసుకొనివెళ్ళడంలో కీలకంగా ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ స్కీమ్ గత 3 సంవత్సరాలుగా ప్రభుత్వ నిర్లక్ష వైఖరి తో కళాశాల యాజమాన్యాలు ఆర్థికంగా చితికిపోయి నాణ్యమైన విద్యను అందించటం క్లిష్టతరంగా మారిందని తెలిపారు. ఈ సందర్భంగా చేపట్టే నిరసన కార్యక్రమాలలో భాగంగా సోమవారం మధ్యహ్నాం ఖమ్మం లోని అన్ని విద్యాసంస్థల విద్యార్థులను విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ సెంటర్లో గల అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని అదే విధంగా మంగళవారం ధర్నాచౌక్ లో యాజమాన్య సంఘాలు అధ్యాపకులు నిరాహార దీక్షను చేపట్టి తదుపరి కార్యక్రమాన్ని ఆ రోజు ప్రకటిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యస్.బి.ఐ.టి. విద్యా సంస్థల చైర్మన్ కృష్ణ, విజయ కాలేజి ఉపాకిరణ్, శ్రీ చైతన్య శ్రీధర్, ప్రియదర్శిని నవీన్, మ్యాక్స్ కాలేజి సత్యనారాయణ, డిగ్రీ కళాశాలల బాధ్యులు ప్రభాకర్ విద్యాసంస్థల యాజమాన్యాలు పాల్గొన్నారు.

# 19వ డివిజన్లో చెట్ల కొమ్మలు తొలగించిన కార్పొరేటర్ చామకూరి

**ఖమ్మం కార్పొరేషన్ సెప్టెంబర్ 13 ప్రభాతవార్త:**
ఖమ్మం నగరం 19వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ చామకూరి వెంకటనారాయణ డివిజన్లో కరెంటు తీగలకు ఇబ్బందిగా ఉన్న చెట్ల కొమ్మలను శనివారం తొలగించడం జరిగినది. ఈ కార్యక్రమంలో కరెంట్ లైన్ మెన్ నాగేశ్వరరావు, జవాన్ నాగరాజు, పాషా, నర్సి రెడ్డి, భాస్కర్, బాల, శివరాం, శ్యామల, రాజు, వరికోటి భాస్కర్, విజయలక్ష్మి, కన్నెబోయిన ముత్తయ్య మరియు తదితరులు పాల్గొన్నారు.



# అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలి

## - సీఐ వెంకటేశ్వరరావు



**కరకగూడెం, ప్రభాతవార్త:** మండలంలోని అనంతారం గ్రామంలో ప్రజలకు అవగాహన కార్యక్రమంను సీఐ వెంకటేశ్వరరావు ఏర్పాటు. మాదకద్రవ్యాలు గంజాయి త్రాగడం అమ్మడం కొనడం సరఫరా చేయడం పేకాట ఆడటం ఆడించడం కోడిపందాలు గుడుంబా త్రాగడం తయారీ వంటివి చట్టరీత్యా నేరమన్నారు. యువత చెడు వ్యసనాలకు లోనై తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారన్నారు. గంజాయి సేవించడం కానీ రవాణా చేసిన అమ్మడం కొనడం చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పేకాట కోడి పందాల వంటి జూదాలకు అలవాటు పడి నిండు జీవితాలను పాడు చేసుకోవద్దని వలనే కుటుంబాలను రోడ్డుపై తీసుకొస్తున్నారని వివరించారు. కొత్త వ్యక్తులు కనిపిస్తే తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. ముఖ్యంగా గంజాయి వంటి నిషేధించబడిన వాటికి ఎవరైనా రవాణా చేస్తున్న సేవిస్తున్న సమాచారం తెలిస్తే వెంటనే ఈ క్రింది నంబర్లకు తెలియచేయగలరని అన్నారు. 8712682097, 8712682102 సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడుతాయని వివరించారు.

# ఆశ్రమ పాఠశాలను తనిఖీ చేసిన ఎమ్మెల్యే పాయం

**- వార్డెన్, హెచ్‌ఎంలపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే**

**పినపాక, ప్రభాతవార్త, సెప్టెంబర్ 13:**





మండల పరిధిలోని ఐలాపురం బాలికల ఆశ్రమ పాఠశాలను నియోజవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు. పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం ఏర్పాటు చేయకపోవడంతో హాస్టల్ వార్డెన్, హెచ్‌ఎం లపై అయన ఆగ్రహం వ్యక్తం చేశారు. మధ్యాహ్నం రెండు గంటలైనా విద్యార్థులకు ఆహారం అందించకపోవడంతో ఆగ్రహానికి గురైన ఎమ్మెల్యే పాయం పాఠశాల వార్డెన్ హెచ్‌ఎం లను పై ఆగ్రహం వ్యక్తం చేశారు. 415 మంది బాలికలు హాజరైన పాఠశాలలో ఇంత నిర్లక్ష్యం ఏంటని వారిని మందలించారు. ప్రజాల సొమ్ములతో జీతం తీసుకుంటున్న అధికారులు వారి పిల్లలను బాధ్యతగా చూసుకోవాల్సి న అవసరం లేదని ఆయన అన్నారు. విద్యార్థులకు తయారుచేసిన భోజనం స్వయంగా తిన్న ఎమ్మెల్యే ఆహారం నాణ్యతగా లేదని మీ ఇంట్లో మీ పిల్లలకు ఇలాగే పెడతారా అని ప్రశ్నించారు. మెనూ ప్రకారం విద్యార్థులకు ఇవ్వవలసిన పదార్థాలను తగిన పరిమాణంలో అందించాలని ఎటువంటి నిర్లక్ష్యం వహించిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలో చదివే విద్యార్థిని, విద్యార్థుల మెస్ చార్జీలు, కాస్మెటిక్ చార్జీలు ప్రభుత్వం పెంచినప్పటికీ వాటిని ఎందుకు అమలు చేయలేదని సిబ్బందిని ప్రశ్నించారు. ఎమ్మెల్యే అడిగిన ప్రశ్నలకు వంటచేసే సిబ్బంది, వార్డెన్ ఇద్దరు పొంతనలేని సమాధానాలు చెప్పడంతో, పిల్లలకు ప్రభుత్వం ఇచ్చిన మెనూ ప్రకారం భోజనం ఏర్పాటు ఎందుకు చేయలేదని వార్డెన్ పై ఆగ్రహం వ్యక్తంచేశారు. ఐటిడిఏ పరిధిలోని హాస్టల్ పర్యవేక్షణ అధికారికి చరవాణిలో మాట్లాడారు. ప్రజల డబ్బును జీతం రూపంలో నెల నెలా తీసుకునే అధికారులు వారి పిల్లలను ఎందుకు సక్రమంగా చూసుకోవడం లేదు అని ప్రశ్నించారు. మధ్యాహ్నం రెండు గంటల వరకు భోజనం ఏర్పాటు చేయకపోవడంతో పిల్లలు ఆకలితో ఉన్నారని, అధికారుల నిర్లక్ష్యం కు పిల్లలకు ఏమైనా జరిగితే ఎవరు బాధ్యులు అని ప్రశ్నించారు. అధికారుల తప్పిందం వలన ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుందని మండిపడ్డారు. అనంతం విద్యార్థినులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వసతి సౌకర్యాలు సక్రమంగా ఉన్నాయా? లెవా? అని విద్యార్థినిలను అడిగి తెలుసుకున్నారు. ఎటువంటి సమస్యలు ఉన్న నేరుగా తనకు తెలియజేయలని తెలిపారు. పార్టీ సీనియర్ నాయకులు ఉడుముల లక్ష్మీరెడ్డి, గంగిరెడ్డి శ్రీనివాసరెడ్డి, వెంకటరెడ్డి, కొర్సా ఆనంద్, బండారు సాంబశివరావు, తోలెం అర్జున్ తదితరులు ఉన్నారు.

# ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వ లక్ష్యం

**- డాక్టర్.చందా సంతోష్ కుమార్**

**- స్థానిక సంస్థల ఎన్నికలు గెలుపే లక్ష్యంగా పనిచేయాలి**

**- సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్**

**కరకగూడెం, ప్రభాతవార్త:**




మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు మండల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించిన మండల అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సే న్.ఈ సమావేశానికి ముఖ్యఅతిథి పాల్గొన్న టీపీసీసీ సభ్యులు డాక్టర్.చందా సంతోష్ కుమార్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజల చేత ఏర్పడిన ప్రజా ప్రభుత్వం ప్రతి వర్గానికి సంక్షేమం, అభివృద్ధి అందించడానికి కృషి చేస్తుందని ఆయన తెలిపారు. ప్రజా ప్రభుత్వ లక్ష్యం కేవలం అధికారంలో ఉండటం కాదు ప్రజల జీవిత ప్రమాణాలను మెరుగుపరచడం అని ఆయన వివరిస్తూ, ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని అందుకోసం అన్ని వర్గాలను దృష్టిలో పెట్టుకొని పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని గుర్తు చేశారు. ప్రజల కోసం ప్రజా ప్రభుత్వం రైతు రుణమాఫీ, కింటాకు ఐదు వందల రూపాయల బోనస్, ఇందిరమ్మ ఇల్లు, రాజీవ్ ఆరోగ్యశ్రీ బీమా, ఉచిత విద్యుత్, మహిళలకు చేయూతగా ఉచిత బస్సు ప్రయాణం, ఐదు వందల రూపాయలకే గ్యాస్ సిలిండర్, స్వయం సహాయక సంఘాలకు రుణాలు, ఉచితంగా మెరుగైన విద్య, వృద్ధాప్య విధవ వికలాంగుల పెన్షన్లు, నిరుద్యోగులకు ఉద్యోగాలు, పేదలకు సన్న బియ్యం, మొదలైనవి వంటి సంక్షేమ పథకాలు ప్రజల కోసం అమలు చేశారన్నారు. ఈ పథకాలతో పాటు అభివృద్ధి పనులు, మౌలిక వసతులు కల్పనలో కాంగ్రెస్ ప్రభుత్వం నడిపిస్తున్న కృషి ప్రతి గ్రామానికి ప్రతి ఇంటికి చేరుతుందని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పినపాక నియోజకవర్గం లోని కరకగూడెం మండల అభివృద్ధి కోసం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సుమారు పన్నెండు కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేసి బీటీ రోడ్లు, సీసీ రోడ్లు, బ్రిడ్జిలు, బిల్డింగ్ లకు త్వరలో శంకుస్థాపన చేయనున్నారని తెలిపారు. ఈ విధంగా అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుడుతూ, ప్రజల ఆశయాల నెరవేర్చే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం అడుగులు వేస్తూ, సమానత్వం సామాజిక న్యాయం పేదల సంక్షేమం ఇవే కాంగ్రెస్ పార్టీ పాలనకు పునాది అని మరొకసారి తెలియజేశారు. అలాగే స్థానిక సంస్థల ఎన్నికలు వస్తున్న నేపథ్యంలో అందరూ కలిసికట్టుగా పనిచేసి విజయం సాధించాలని పిలుపునిచ్చారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి విశ్వాసం చూపి గెలిపిస్తే గ్రామాలు పట్టణాలు మరింత అభివృద్ధి దిశగా పయనిస్తాయని ఆయన నమ్మకం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు, మండల నాయకులు ,కార్యకర్తలు, మహిళా నాయకులు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులపై అక్రమకేసులు ఎత్తివేయాలి

**- మణుగూరులో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా**

**జర్నలిస్టుల నిరసన**

**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్13 :**






తెలంగాణ వ్యాప్తంగా జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను ఖండిస్తూ వారిపై నమోదవుతున్న అక్రమకేసులను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ మణుగూరు ప్రింట్అండ్ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు మణుగూరుప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో శనివారం నిరసన ర్యాలీ నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ సెంటర్ నుంచి పోలీస్‌స్టేషన్ వరకు జర్నలిస్టుల హక్కులను కాపాడాలి అంటూ నినదిస్తూ అక్రమ కేసులు ఎత్తివేయాలని కోరుతూ ర్యాలీ నిర్వహించారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో మణుగూరు ఎస్సై రంజిత్‌కుమార్‌కు ఈ సందర్భంగా తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్టులు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల జర్నలిస్టులపై దాడులు ఉధృతమయ్యాయని, జర్నలిస్టుల హక్కులను కాలరాస్తూ ప్రభుత్వం అనుసరిస్తున్న నిరంకుశ విధానాలు విధినిర్వాహణలో ఉన్న జర్నలిస్టులకు తీవ్ర ఇబ్బందులు కలగజేస్తున్నాయని ఆరోపించారు. ఖమ్మం జిల్లాలో శుక్రవారం టీన్యూస్ విలేఖరిపై నమోదుచేసిన అక్రమకేసును వెంటనే ఎత్తివేయాలని జర్నలిస్టులు డిమాండ్ చేశారు. ప్రభుత్వాలు జర్నలిస్టుల సంక్షేమం కోసం, హక్కుల పరిరక్షణ కోసం ప్రత్యేకచట్టం తేవాలని కోరారు. ఈ ర్యాలీలో మణుగూరు ప్రెస్‌క్లబ్ అధ్యక్షకార్యదర్శులు పిండిగ వెంకట్, మార్తి శ్రీనివాస్‌రావు, కోశాధికారి షాబీర్‌పాష, సీనియర్ జర్నలిస్టులు పూజారి చందు, ఈరెల్లి కిషోర్, మల్లీడి భాస్కర్, వంగూరి నాగేశ్వరరావు, చెరుకుమల్లి నరేష్, మిట్టపల్లి శ్యామ్, ఉల్లోజు బాబూరావు, లోకేష్, కనుకు రమేష్, ప్రేమ్, బోగా ఓదేలు, రఘు, నక్కా సురేష్, లెనిన్, రాబిన్, ప్రసాద్, ఎలక్ట్రానిక్ మీడియా విలేకరులు వన్నం కృష్ణమోహన్, సత్యంబాబు, అడిగొప్పుల చంద్రశేఖర్, రాపర్తి శ్రీహరి, పొన్నగంటి కృష్ణ, జిన్నె ఉపేందర్, పాపారావు, సత్యనారాయణ, రవికిరణ్, జొన్నలగడ్డ వెంకటేశ్వరరావు, వైవీ ప్రసాద్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.




# తుమ్మల చెరువు షట్టర్‌లు లేపాలని రైతుల రాస్తారోకో

**- మొండికుంటలో భారీగా ఆగిన ట్రాఫిక్**

**అశ్వాపురం, ప్రభాతవార్త, సెప్టెంబర్ 13:**



తుమ్మల చెరువు షట్టర్‌లు వెంటనే లేపాలని ఆందోళన చేస్తూ మొండికుంట ప్రధాన రహదారి పై శనివారం రైతులు రాస్తా రోకో చేసారు. ట్రాఫిక్ భారీగా జామ్ కావడం తో అశ్వాపురం సి ఐ అశోక్ రెడ్డి రైతులతో మాట్లాడినప్పటికి.. రైతులు నీటిపారుదల శాఖ అధికారులు వచ్చి సమస్య పరిష్కరిస్తే తప్ప కదలమని బైటాయించడం తో డి ఇ రమేష్ బాబు వచ్చి పరిష్కారం అయ్యే అన్ని ప్రయత్నాలు చేస్తామని, కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్తామని హామీ ఇవ్వడం తో రైతులు ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమం లో రైతులు మర్రి మల్లారెడ్డి, కోడి అమరేందర్, మాదిరెడ్డి వెంకటరెడ్డి పాటి మన్మథ రెడ్డి, తూము చిన్న రాఘవులు, శ్యామల పుల్లారెడ్డి, బద్దం శంబిరెడ్డి, పగడాల వెంకటరెడ్డి, కోడి వెంకన్న, స్నాద యాదగిరి రెడ్డి, మంద్రు రామకృష్ణ, కోటేశ్వరరావు తదితరలు పాల్గొన్నారు.

# సింగరేణి భూనిర్వాసితులకు ఉపాధి అవకాశం కల్పించాలి

**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 13 :**



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో సింగరేణి భూనిర్వాసితులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని సామాజిక కార్యకర్త కర్నె బాబూరావు కోరారు. ఆయన శనివారం పీకేఓసీ ప్రాజెక్టు ఇంజనీర్ జె.వీరభద్రుడును కలిసి పీకేఓసీ మాక్ రిమూవల్ టెండర్ పనుల్లో ఉన్న ఖాళీల్లో సీఅండ్ఎండీ ఆదేశాలు అమలుచేయాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. మణుగూరు ఏరియా పీకేఓసీ మాక్ రిమూవల్ టెండర్ గోదావరిఖనికి చెందిన కాంట్రాక్టర్‌కు వచ్చిందని ఈ టెండర్ కాంట్రాక్టర్ స్వార్థపూరితంగా వ్యవహరిస్తూ డబ్బులు ఇచ్చినవారికే పని ఇస్తున్నారని ఆయన వినతిపత్రంలో పేర్కొన్నట్లు తెలిపారు.

# అక్రమ ఇసుక రవాణాకు చెక్

**- లారీ, జెసిబి సీజ్ చేసిన అధికారులు**

**ఆశ్వాపురం, ప్రభాతవార్త, సెప్టెంబర్ 13:**

అశ్వాపురం మండలంలో గల జగ్గారం గ్రామంలో అక్రమంగా ఇసుక ను ఏర్పాటు చేసి దానిని ఇల్లందు కు తరలిస్తున్నట్టు సమాచారం తెలుసుకొని శుక్రవారం రాత్రి అక్రమంగా ఇసుక తరలిస్తున్న లారీని, ఇట్టి అక్రమ రవాణా కు లోడింగ్ చేస్తున్న జెసిబి ని అశ్వాపురం సిఐ గూడా అశోక్ రెడ్డి స్వాదీనం చేసుకున్నారు. ఇట్టి సంఘటన పై కేసు నమోదు చేసుకొని వాహనాలను సీజ్ చేశారు. ఈ కేసులోమంచికంటి నగర్ కు చెందిన ఊకే సతీశ్, ఇల్లందుకు చెందిన లారీ డ్రైవర్ భూక్యా జానీ, మరియు జెసిబి యజమాని పరుచూరి రాకేష్ లపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.





## తల్లిదండ్రులను సంరక్షించాలి: జడ్జి చంద్రిక

**ఇల్లందు, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త:**



వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులను సంరక్షించాలని ఇల్లందు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి సూచించారు. కోర్టు ఆవరణంలో ఇల్లందు మండల న్యాయ సేవ సంస్థ ఆధ్వర్యంలో శనివారం జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో తల్లిదండ్రులను పిల్లలు భారంగా భావిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తల్లిదండ్రుల ఆస్తులు పంచుకుంటున్నారే గానీ వారి పోషణ, సంరక్షణను దృష్టిలో పెట్టుకోవడం లేదన్నారు. వృద్ధాప్యంలో తల్లిదండ్రుల ఆర్థిక స్థితి బాగాలేక కోర్టును ఆశ్రయిస్తున్నారన్నారు. చాలా కేసులు తమ దృష్టికి వచ్చాయని, ఇది చాలా బాధకారమైన విషయమని తెలిపారు. కొడుకులైనా, కూతుర్లైన వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులను ఇబ్బంది పెట్టకుండా చూసుకోవాల్సిన ఆవశ్యకత ఉందని తెలిపారు. కక్షిదారులు క్షణికావేశంలో పెట్టుకున్న పోలీస్ కేసులలో రాజీపడదగిన మనోవర్తి, గృహింస, చెక్ బౌన్స్, ప్రామిసరీ నోటు లాంటి కేసులలో ఇరువర్గాలు కోర్టుకు వచ్చి రాజీ కుదుర్చుకున్నట్లైతే ఇరురవర్గాలు గెలిచినట్లే అవుతుందన్నారు. తద్వారా ఎంతో విలువైన కాలం, డబ్బును ఆదా చేసుకోవచ్చున్నారు. ఒకసారి లోక్ అదాలత్ లో రాజీ పడినట్లయితే పైకోర్టుకు వెళ్లి అప్పిల్ చేసుకునే అవకాశం ఉండదని తెలిపారు. కక్షిదారులు గ్రామస్థాయిలో పెద్దమనుషుల సమక్షంలో రాజీ చేసుకున్న కేసులలో, వారు చేసే అగ్రిమెంట్లకు చట్టబద్ధత ఉండదని స్పష్టం చేశారు. కోర్టుకు వచ్చి లోక్ అదాలత్ ద్వారా రాజీ పడినట్లయితే చట్టబద్ధత ఉంటుందని, కక్షిదారులు పంతాలకు పోకుండా లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం ఇల్లందు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జడ్జి చేతుల మీదుగా కక్షిదారులకు పులిహోర పొట్లాలు, మొక్కలను పంపిణీ చేశారు. విధిగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని జడ్జి సూచించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కె. ఉమామహేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కీర్తి కార్తిక్, సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ టీ. ఇందిర, సీనియర్ న్యాయవాదులు ఎస్. వెంకట నరసయ్య, కొండ నారాయణ, ఎస్. వెంకటేశ్వర్లు, డీఎస్పీ ఎన్. చంద్రబాను, సీఐ తాటిపాముల సురేష్ పోలీసు, కోర్టు సిబ్బంది, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు ప్రొద్దుటూరి నాగేశ్వరరావు, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రూప్ -1 అభ్యర్థులను ధగా చేసిన ప్రభుత్వం

**ఇల్లందుటౌన్, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్రంలోని నిరుద్యోగులను, గ్రూపు వన్ అభ్యర్థులను రేవంత్ రెడ్డి ప్రభుత్వం ధగా చేసిందని బిఆర్ఎస్వి ఇల్లందు నియోజకవర్గ విద్యార్థి విభాగ నాయకులు కాసాని హరిప్రసాద్ యాదవ్ ఆరోపించారు. ఆ సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని జెకె కాలనీ వద్దనున్న స్థానిక గ్రంథాలయం ముందు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రూపు వన్ అభ్యర్థులకు జరిగిన అన్యాయానికి విద్యాశాఖను తన వద్దనే ఉంచుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నైతిక బాధ్యత వహిస్తూ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగం సాధించాలనే తెలంగాణ నిరుద్యోగ యువత ఆశలపై టీజీపీఎస్సీ నీళ్లు చల్లిందని విమర్శించారు. గ్రూపు వన్ పోస్టుల భర్తీ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి గట్టి ఎదురు దెబ్బ తగిలిందన్నారు. ఎలాగైనా సరే గ్రూప్ వన్ పరీక్షలను పూర్తి చేయాలని పట్టుదలకు పోయిన రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వానికి రాష్ట్ర అత్యంత న్యాయస్థానం హైకోర్టు దిమ్మతిరిగేలా షాక్ ఇచ్చిందన్నారు. గ్రూప్ వన్ మెయిన్స్ పరీక్షల నిర్వహణ దగ్గర నుండి ఫలితాలు వెల్లడి వరకు కూడా అంతా అక్రమాలు చోటు చేసుకున్నాయని, అవకతవకలు జరిగాయని దాఖలైన పిటిషన్ లపై రాష్ట్ర హైకోర్టు కీలకతీర్పును వెల్లడించడం అనేది అత్యంత శుభ పరిణామమని అన్నారు. కేవలం రెండు సెంటర్ల నుండే 74 మంది ర్యాంకర్లు ఉండటం పట్ల అనేక అనుమానాలకు తావిస్తుందని, ఇప్పటికీ ఈ విషయంలో హైకోర్టుకు టీజీపీఎస్సీ వివరణ ఇవ్వకపోవడం అనేక రకాల అవకతవకలు జరిగ్గాయ విషయం అర్థమవుతుందన్నారు. ఆనాడు బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు టీఎస్పీఎస్సీలో కొంతమంది సిబ్బంది వలన పేపర్ లీకేజ్ జరిగినప్పుడు ప్రభుత్వమే స్వయంగా కేసు పెట్టి ఆ యొక్క విషయాన్ని బయటకు తీసుకువచ్చిందే తప్ప ఎక్కడ కూడా దాచిపెట్టే ప్రయత్నం చేయలేదని గుర్తు చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం నిరుద్యోగులకు న్యాయం చేయాలని, పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి నాయకులు, భూక్య సురేష్, నెమలి నిఖిల్, ఇంతియాజ్, వైకుంఠం, బిపిన్ నాయక్, చాంద్ పాషా, గండమల్ల రామకృష్ణ, గౌస్ పాషా, సోను, కిరణ్, కొంద్రు. రవికాంత్, వలి తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్‌ను కలిసిన దిండిగాల

**ఇల్లందు అర్బన్, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త:**

హైదరాబాద్ నంది నగర్ లో మాజీ మంత్రి, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్వగృహంలో శనివారం జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ దిండిగాల రాజేందర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఇల్లందు నియోజకవర్గ స్థితి గతులు, కాంగ్రెస్ పార్టీ పాలన పట్ల ప్రజలలో ఉన్న వ్యతిరేకత, రైతులు యూరియా కోసం పడుతున్న ఇబ్బందులు, పార్టీ చేస్తున్న పోరాట కార్యక్రమాలను దిండిగాల వివరించారు. కాంగ్రెస్ పార్టీ అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాల పట్ల పోరాట కార్యక్రమాలను ముమ్మరం చేయాలని, పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటూ ప్రజా సమస్యల పట్ల అప్రమత్తంగా ఉంటూ స్పందించాలని కేటీఆర్ సూచించినట్లు తెలిపారు. అలాగే రాబోయే స్థానిక ఎన్నికలలో పార్టీ గెలుపుకోసం అనుసరించాల్సిన వ్యూహాలను కేటీఆర్ సూచించారని, ప్రజా వ్యతిరేకతను ఓటుగా మలుచుకుంటే బిఆర్ఎస్ పార్టీ స్థానిక సంస్థల ఎన్నికలలో అత్యధిక స్థానాల్లో గెలుస్తుందని పేర్కొన్నట్లు తెలిపారు.



## దంచికొట్టిన వాన

**- లోతట్టు ప్రాంతాలకు భారీ వరదనీరు**

**- ప్రధాన రహదారులన్నీ జలమయం**





**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్13 :** మణుగూరులో శనివారం సాయంత్రం కురిసిన భారీవర్షం లోతట్టు ప్రాంతాలన్నింటినీ ముంచివేసింది. సుమారు గంటపాటు ఎడతెరిపి లేకుండా దంచికొట్టిన వానతో వాగులు, వంకలు పొంగిపొర్లి ఒక్కసారిగా ఊరిపైకి వరదపారడంతో అనేక ప్రాంతాలు పూర్తిగా మునిగిపోయాయి. ప్రధానంగా మణుగూరు పట్టణంలో వరద వచ్చిన ప్రతీసారి ముంపుకు గురయ్యే సుందరయ్యనగర్ ప్రాంతం శనివారం కూడా పూర్తిగా చెరువును తలపించేలా సుమారు 4అడుగుల మేర ఇండ్లలోకి నీరు చేరింది. వాహన రాకపోకలు కూడా పూర్తిగా నిలిచిపోయాయి. సింగరేణి మణుగూరు ఓసీ-4 డంప్‌యార్డు నుంచి కట్టలుతెగి వరదనీరు ఊరిపైకి దూసుకువచ్చింది. శేషగిరినగర్, భగత్‌సింగ్‌నగర్, సురక్షాబస్టాండ్ ప్రాంతంలో ఎటుచూసినా నీరు నిలిచిపోయి ఆప్రాంత నివాసులు ఏం జరుగుతుందో అర్థంకాక అయోమయానికి గురయ్యారు. బస్టాండ్‌లో బస్సుల కోసం వేచిఉన్న ప్రయాణికులు భయభ్రాంతులకు గురయ్యారు. ఇటీవల నిర్మించిన రైల్వే ఓవర్‌బ్రిడ్జి కిందిభాగంలో నీరు బాగా నిలిచిపోవడంతో వరదనీరు వెళ్లేదారి లేక నీటిని మళ్లించడం కోసం మున్సిపల్ సిబ్బంది తీవ్ర వ్యయప్రయాసలకు లోనయ్యారు. ఈ వరద కారణంగా మణుగూరు-ఏటూరునాగారం రహదారిపై ఇరుపక్కలా వాహనాలు నిలిచిపోయి ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. కట్టువాగు, మొట్లవాగులకు మరమ్మత్తులు చేసి పూడిక తీయడం కోసం, కాల్వల వెడల్పు కోసం భారీఎత్తున నిధులు ఖర్చుచేసినప్పటికీ అదంతా వృదాప్రయాసగానే మిగిలిపోయింది. రెండు వాగులు కలిసే 220కేవీ సబ్‌స్టేషన్ ప్రాంతంలో పూర్తిస్థాయిలో వాగుల వెడల్పు చేపట్టకపోవడం మూలంగా భారీ వరదనీరు ఎదురుపోటు వేయడంతో పట్టణ ప్రాంతమంతా యదావిధిగా జలమయమైపోయింది. నాయుడుకుంట చెరువులో పేరుకుపోయిన సింగరేణి బురద, పట్టణంలోని వివిధ వ్యాపారవర్గాలు డంప్‌యార్డ్ రూపంలో చెరువులోకి విసురుతున్న వ్యర్థాల మూలంగా చెరువు లోతుతగ్గిపోయి వరదనీటిని తీసుకోవడం లేదు. ఈ చెరువును ఆదునికరిస్తామంటూ కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నట్లుగా కాగితాలపై చూపిస్తున్న పాలకులు, అధికారులు ఆ దిశగా ఎటువంటి చర్యలు చేపట్టకపోవడం మూలంగా వర్షం వచ్చిందంటే చాలు సురక్షాబస్టాండ్ ప్రాంతం మొత్తం పూర్తిగా ముంపుకు గురవుతుంది. ఈ రెండు సమస్యలకు శాశ్వత పరిష్కారం ఉన్నప్పటికీ ప్రతిఏటా నిధులు ఖర్చుచేయాలి, కమీషన్లు కొట్టేయాలన్న కాంట్రాక్టర్ల దురాశ, అధికారుల అలసత్వం వెరసి మణుగూరును మునిగే ఊరుగా మార్చేశారు. సాయంత్రం 7గంటల ప్రాంతంలో వరద ఉధృతి తగ్గడంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.




### ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## సమస్యల పరిష్కారానికి మంత్రుల ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలి : జేఏసీ

**ఇల్లందు అర్బన్, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త:**



సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులంతా అనేక నిర్బంధాలను దాటుకొని చలో ప్రజా భవన్ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన కాంట్రాక్టు కార్మికులందరికీ జాయింట్ యాక్షన్ కమిటీ విప్లవ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా శనివారం ఇల్లందు సింగరేణి జేకే సివిల్ విభాగంలో బ్రాంచి కార్యదర్శి కొత్తపల్లి రఘు అధ్యక్షతన జరిగిన సమావేశంలో జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు,షేక్ యాకుబ్ షావలి, ఎస్ ఏ నబి, బానోతు రాంసింగ్, మల్లెల వెంకటేశ్వర్లు, పాల్గొని మాట్లాడుతూ,, సింగరేణిలో కాంటాక్ట్ కార్మికులకు శ్రమతోనే లాభాలు వస్తున్నాయని, వారికి 20 వేల లాభాల వాటా చెల్లించాలని, రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాల్సిన కనీస వేతన జీఒల విడుదలలో కూడా జాప్యం జరుగుతున్నదని ఫలితంగా కాంట్రాక్ట్ కార్మికుల యొక్క వేతనాలు పెరగడం లేదని వారు తెలియజేశారు. ఇతర ప్రభుత్వ పరిశ్రమంలో చెల్లిస్తున్న విధంగా సింగరేణిలో కూడా జీవో కు అదనంగా వేతనాలను చెల్లించాలని దీని మూలంగా రాష్ట్ర ప్రభుత్వంపై ఒక రూపాయి కూడా భారం పడదని వారు తెలియజేశారు. సింగరేణి సాధిస్తున్న లాభాలను కాంట్రాక్ట్ కార్మికులకు శ్రమ ఉన్నదని దానికి అనుగుణంగానే 20 వేలు,లాభాల వాటా చెల్లించాలని వారు కోరారు. గతంలో సింగరేణి యాజమాన్యం హామీ ఇచ్చినటువంటి సెలవులు ఈఎస్ఐ, క్యాటగిరి ఆధారంగా వేతనాలు తదితర సమస్యల పరిష్కారంలో యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని వారు తెలియజేశారు. కార్మికుల వినతిపై స్పందించిన ఉపముఖ్య మంత్రి సింగరేణిలో కాంట్రాక్ట్ కార్మికుల యొక్క శ్రమ ఉన్నదని దానికి అనుగుణంగా వారి యొక్క వేతనాలు పెంచేందుకు,లాభాల వాటా పెంచెందుకు, ఇతర అన్ని రకాల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. దీనికొసం అవసరమైతే అన్ని కార్మిక సంఘాలను పిలిచి యాజమాన్యం సమక్షంలో చర్చలు జరుపుతానని హామీ ఇచ్చారు.ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాంతో కలిసి జేఏసీ నాయకత్వం సింగరేణి సి అండ్ ఎండి ఎన్ బలరాం నాయక్,కార్మిక శాఖ మంత్రి జి వివేక్ వెంకట స్వామిని కలిసి సింగరేణి కాంటాక్ట్ కార్మికుల సమస్యలు కనీస వేతనాలు జి.ఒల పై చర్చించడం జరిగింది. కార్మిక శాఖ మంత్రి జి. వివేక్ వెంకటస్వామి స్పందిస్తూ త్వరలోనే రాష్ట్రంలో కాంట్రాక్ట్ కార్మికుల యొక్క వేతనాలను పెంచుతామని. రాష్ట్ర ప్రభుత్వం పెంచాల్సిన వేతనాలను పెంచిన అనంతరం సింగరేణిలో అదనంగా చెల్లించాల్సాన వేతనాల గురించి చర్చిస్తామని. మిగతా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సింగరేణి సిఅండ్ఎండి బలరాం నాయక్ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన గైడ్లెన్స్ అనుగుణంగా వేతనాలు అమలు చేస్తామని మిగతా సమస్యలైన ఈఎస్ఐ అమలు, పెయిడ్ హాలిడేస్ , 15 లక్షల నష్టపరిహారం కేటగిరి ఆదారంగా వేతనాలు చెల్లించడం తదితర అంశాలను త్వరలోనే పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు మంత్రులు,సి అండ్ ఎండిలు కాంటాక్ట్ కార్మికుల సమస్యలపై స్పందించిన హామీలు ఇచ్చినందుకు సింగరేణి కాంటాక్ట్ కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ కమిటి ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం. ఇచ్చిన హామీలను అమలు చేయని , పక్షంలో హామీల అమలు కోసం భవిష్యత్ పోరాటాలకు కార్మికుల సిద్ధంగా ఉండాలని సింగరేణి కాంటాక్ట్ కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ కాంట్రాక్ట్ కార్మికులకు పిలుపునిచ్చింది.ఈ సమావేశంలో చంద్రమోహన్ తరుణ్, ప్రసాద్, సైదులు, శరత్, లింగమూర్తి బాబురావు రాజేశ్వరి, చిలకమ్మా మణెమ్మ, నిర్మల, భాగ్యమ్మ, మల్లయ్య, అరుణ, సుమలత తదితరులు పాల్గొన్నారు.

## రెండవ రోజుకు చేరుకున్న డెలీవేజ్ కార్మికుల సమ్మె

**దమ్మపేట, సెప్టెంబర్ 13 (ప్రభాతవార్త):**
ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలలో పనిచేస్తున్న దినసరి కార్మికుల సమ్మె శనివారం నాటికి 2వ రోజు కు చేరుకుంది. ఈ సందర్భంగా మండలంలో అన్ని ఆశ్రమ పాఠశాలలో దినసరి కార్మికులు తమ పాఠశాలల ఎదుట సమ్మె శిబిరంలో చెవిలో పువ్వులతో తమ నిరసనను వ్యక్తం చేశారు. సిఐటియు మండల నాయకులు మురహరి రఘుపార్కెలగండి




సమ్మె శిబిరం వద్ద సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా రఘు మాట్లాడుతూ రెక్క ఆడితే కానీ డొక్కాడని దినసరి కార్మికుల తీసుకుంటున్న వేతనాన్ని సగం పైగా తగ్గించి ఇస్తామనటం కార్మికుల పొట్ట కొట్టడమేనని అన్నారు. కార్మికులను ఉద్ధరిస్తామని వేతనాలు ప్రతినెలా చెల్లిస్తామని ఎన్నికల్లో ప్రసంగాలు చేసిన మంత్రులు ఎమ్మెల్యేలు దినసరి కార్మికులకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నించాలని అన్నారు. తక్షణమే చర్చలకు పిలిచి దినసరి కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కరించి పాత విధానం ప్రకారమే పెండిగ్ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బుచ్చన్న, రత్తమ్మ, కొరసా వెంకటేష్, సుబ్బారావు, సుశీల, రామలక్ష్మి ,భద్రమ్మ, నాగమణి, రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## గొత్తికోయలకు అన్ని వసతులు కల్పిస్తున్నాం

**!! ఎమ్మెల్యే జారె ఆదినారాయణ**

**దమ్మపేట, సెప్టెంబర్ 13 (ప్రభాతవార్త):**
నియోజకవర్గంలో ఉన్న ఆదివాసీ గిరిజన కొండరెడ్ల గొత్తికోయ గ్రామాలకు అన్ని వసతులు కల్పిస్తున్నామని అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పేర్కొన్నారు. దమ్మపేట మండలంలోని మారుమూల ఆదివాసీ గిరిజన గొత్తికోయ కొండరెడ్ల గ్రామాలైన కట్కూరు, పూసుకుంట గ్రామాలను ఎమ్మెల్యే జారె ఆదినారాయణ సందర్శించి రూ.3 లక్షల వ్యయ ంతో ఏర్పాటు చేసిన హైమాస్ట్లైట్లను ప్రారంభించి గ్రామస్తులకు అందు బాటులోకి తీసుకు వచ్చారు. అలాగే నడవలేని స్థితిలో ఉన్న ఓ వృద్ధునికి తన సొంత ఖర్చులతో త్రిబె సైకిల్ అందజేయడం ద్వారా



మానవత్వాన్ని చాటుకున్నారు. గ్రామస్తులతో మాట్లాడుతూ గిరిజన ఆదివాసీ గ్రామాల అభివృద్ధి కోసం ఇప్పటికే ప్రభుత్వానికి నివేదికలు పంపామని త్వరలోనే అన్ని వసతులు కల్పించి అభివృద్ధి సంక్షేమం అందిస్తామన్నారు. అలాగే అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్ల మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. పట్టాలు పొందిన పోడు భూము లలో వ్యవసాయం చేస్తూ ఆర్థికంగా బలోపేతం అవ్వాలని సూచించారు. పామ్ ఆయిల్ సాగు ప్రోత్సహిస్తూ గతంలోనే కొందరికి బోరు మోటర్లు ఆయిల్ ఫామ్ మొక్కలు మంజూరు చేసామని మిగిలిన వారికి కూడా వ్యవసాయ అభివృద్ధి కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

## చెవిలో పువ్వు!!చేతిలో చిప్పతో దినసరి కార్మికుల నిరసన

**అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 13 (ప్రభాతవార్త):**
ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న దినసరి కార్మికుల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ చేపట్టిన నిరవధిక సమ్మెలో భాగంగా శనివారం కార్మికులు చెవిలో పువ్వు!! చేతిలో చిప్పతో విన్నూత్నంగా నిరసన తెలిపారు. మండలంలోని అనంతారం ఆశ్రమ పాఠశాల ఎదుట దినసరి కార్మికుల సమ్మె శిబిరం వద్దకు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్ వెళ్లి సంఘీభావం తెలిపారు. అనంతరం అర్జున్ మాట్లాడుతూ హాస్టల్ ఆశ్రమ పాఠశాలలో దినసరి కార్మికులుగా పనిచేస్తూ వారి సమస్యల పరిష్కారానికి దశలవారీగా అనేక ఆందోళనలు పోరాటాలు ఫలితంగానే నేడు రూ.26 వేలు పొందుతున్నారని అన్నారు. తమ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే కార్మిక కష్ట జీవులు సమస్యలు పరిష్కరిస్తామని ధర్నాలు చేసే పని ఉండదని ఎన్నికల వాగ్దానాల్లో చెప్పి ఇప్పుడు కార్మికుల వేతనాలు పెంచకపోక సగం పైగా తగ్గించడమేనా ఈ కాంగ్రెస్ ప్రభుత్వం విధానమని ప్రశ్నించారు. కార్మికుల అసంతృప్తి పెరగకముందే కార్మిక నాయకులను చర్చలకు పిలిచి పాత వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జేపీసీ నాయకులు బత్తుల శ్రీను, వెంకటేశు, లక్ష్మి ,మంగ, సీత తదితరులు పాల్గొన్నారు.




## రూ.10లక్షల ప్రమాద భీమా పట్ల హర్షం

**ముఖ్యమంత్రి చిత్రానికి పాలాభిషేకం**

**అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 13 (ప్రభాతవార్త):**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కార్మికులకు రూ.10 లక్షల ప్రమాద భీమా కల్పించడం పట్ల కార్మికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ అనుబంధ ప్రైవేట్ ఎలక్ట్రీషియన్స్ అశ్వారావుపేట యూనియన్ ఆధ్వర్యంలో స్థానిక డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక వెంకటస్వామి, శాసనసభ్యులు జారే ఆదినారాయణ, ప్రైవేట్ ఎలక్ట్రిషియన్ రాష్ట్ర అధ్యక్షులు జడల అంజయ్య ఫ్లెక్సీలకు పాలాభిషేకం చేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర సమితి సభ్యులు సయ్యద్ సలీం మాట్లాడుతూ కార్మికులకు రూ.10లక్షల ప్రమాద భీమా సదుపాయాన్ని కల్పించడం హర్షించదగిన




విషయం అని కార్మిక వర్గం లో పేద బడుగు బలహీన వర్గానికి చెందిన లక్షల మంది ఉన్నారని, వారికి భీమా సదుపాయం కల్పించడం స్వాగతిస్తున్నామని, కమ్యూనిస్టులు, కార్మిక సంఘాల పోరాట ఫలితమే కార్మికుల హక్కుల సాధనకు తార్కాణం అని, భవిష్యత్తులో కార్మికులకు ఎటువంటి సమస్యలు వచ్చినా సిపిఐ పార్టీ అండగా నిలబడుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు గన్నిన రామకృష్ణ, నూకరపు విజయ్కాంత్, ఏఐటియుసిఅశ్వారావుపేట ప్రైవేట్ ఎలక్ట్రీషియన్ యూనియన్ ప్రెసిడెంట్ ఎస్.కె షాహిద్, ఎస్.కె అసేన్, జయబాబు, రామారావు, బలరాం తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ ఆధ్వర్యంలో కార్మికులకు హెల్త్ క్యాంపెయిన్

**అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 13 (ప్రభాతవార్త):**
సిపిఐ అశ్వారావుపేట పట్టణ సమితి ఆధ్వర్యంలో భవన నిర్మాణ, ఇతర కార్మికులకు శనివారం హెల్త్ క్యాంపెయిన్ నిర్వహించారు. స్థానిక మియాజాని భవన్ సిపిఐ ఆఫీస్లో సిహెచ్సి వైద్య బృందం ఆధ్వర్యంలో ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. కార్మికుల హెల్త్ కార్డులను ఈ హెల్త్ క్యాంపెయిన్ లో రెన్యువల్ చేశారు. వైద్య ప్రతినిధుల బృందం వారికి ఆరోగ్య సలహాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి సయ్యద్ సలీం, జిల్లా నాయకులు గన్నిన రామకృష్ణ, పట్టణ కార్యదర్శి నూకరపు విజయ్ కాంత్, ఎస్.కె రిజ్వాన, గద్ద సూర్య కుమారి, ఎస్.కె సైదా, పి.చెన్నారావు, సిఎస్సి హెల్త్ క్యాంపెయిన్ ప్రతినిధులు పాల్గొన్నారు.







## భారీ వర్షం... ఇళ్లల్లోకి చేరిన వరద

**దమ్మపేట రూరల్ సెప్టెంబర్ 13 (ప్రభాతవార్త):**
శనివారం మధ్యాహ్నం నుంచి కురిసిన భారీ వర్షంతో ప్రధాన రహదారి,



వ్యాపార సముదాలతో పాటు ఇళ్లల్లోకి భారీగా వరద నీరు పోటెత్తింది. భారీ వర్షానికి వరద నీరు ప్రవహించడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొ న్నారు. స్థానిక బాలాజీ సెంటర్ నుండి సెయింట్ మేరీ స్కూల్ వరకు రోడ్డు పూర్తిగా నీట మునిగింది. ప్రతి సంవత్సరం వరద నీటికి ఈ ప్రాంతం నీట మునుగుతుండటంతో ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. ఇళ్లల్లోకి వరద నీరు చేరడంతో దమ్మపేట మోడల్ కాలనీ లోని ప్రజలు పిల్లలతో తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారు. పాలకులు ప్రధాన రహదారిపై వరదనీటి ప్రవాహానికి సరైన చర్యలు చేపట్టకపోతే ప్రతి సంవత్సరం వర్షాకాలంలో ఇబ్బందులు తప్పవని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పాలకులు మారిన సమస్యలు మాత్రం మామూలే నని ముందు సమస్య ఎప్పుడు తీరుతుందో తెలియటం లేదన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో టీచర్స్ కు శిక్షణ

**దమ్మపేట రూరల్ సెప్టెంబర్ 13 (ప్రభాతవార్త):**
అశ్వారావుపేట దమ్మపేట,ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులకు రెండు రోజులపాటు పిల్లలను మంచి మార్గంలో తీర్చిదిద్దడానికి తీసుకోవలసిన జాగ్రత్తలపై దమ్మపేట బోటనీ బాలాజీ స్కూల్లో అశ్వారావుపేట, దమ్మపేట



లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. శిక్షణ కార్యక్రమానికి లయన్స్ క్లబ్ స్పెషల్ ట్రైనర్ ప్రోగ్రామర్ కొండపల్లి రేణుక పాల్గొన్నారు. ఆమె శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతూ పిల్లలకు ఏ విధమైన శిక్షణ నివ్వాలి, వారిని ఏ విధంగా ప్రోత్సహించాలో ఉపాధ్యా యుని, ఉపాధ్యాయులకు వివరించారు. నేటి సమాజంలో విద్యార్థిని, విద్యార్థులు చెడు అలవాట్లకు బానిసలుగా మారుతున్నారని వారిని దుష్ప్ర భావాల నుండి, సెల్ ఫోన్లు వల్ల జరిగే చెడు పై సమగ్రంగ వివరించారు. ఇంత మంచి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన లయన్స్ క్లబ్ సభ్యులను అభినందించారు. కార్యక్రమంలో అశ్వారావుపేట, దమ్మపేట లైన్స్ క్లబ్ అధ్యక్షులు లక్కినేని నరేంద్రబాబు, అంకత ఉమామ హేశ్వం రావు, వేణు, కోటగిరి మోహన్ రావు, బాలమూరి సూర్యారావు, కొఠారి చలపతిరావు, విశిష్ట అతిథి అమృతవల్లి కోటేశ్వరరావు, బోటనీ బాలాజీ ప్రిన్సి పాల్ ,సిబ్బంది పాల్గొన్నారు.

## మండల ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్ష కార్యదర్శులుగా రంగారావు వెంకటేశ్వరరావు ఎన్నిక

**నేలకొండపల్లి, సెప్టెంబర్ 13 (ప్రభాతవార్త):**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నేలకొండపల్లి మండల కమిటీ అధ్యక్ష, కార్యదర్శులుగా ఈశ్వరప్రగడ రంగారావు, పిన్న బోయిన వెంకటేశ్వరరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే, మరొక 9మందిని కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ నూతన కమిటీ 2025 2028 వరకు కొనసాగుతుంది. శనివారం నేలకొండపల్లి లోని సింగారెడ్డి పాలెం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల నందు మండల శాఖ పెన్షనర్స్ సమావేశం రిటైర్డ్ ఉపాధ్యాయుడు ఈశ్వరప్రగడ రంగారావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు కళ్యాణ కృష్ణయ్య మాట్లాడుతూ హెల్త్ కార్డులు డిఏపిఆర్సి ఇతర సమస్యలను ఆయన వివరించి చెప్పారు. ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపాలని ఆయన చెప్పారు.ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ఎస్.టి.ఓ యలాద్రి, మండల విద్యాశాఖ అధికారి బి.చలపతిరావు, రిటైర్డ్ ఉద్యోగులు కృష్ణ,ఎం.సుబ్బయ్య, వెంకట అప్పారావు, హరి శ్రీనివాసరావు, సుదర్శన్ రావు, తిరుపతయ్య, నరసయ్య, చంద్రశేఖరరావు, ఇందిర,కందిమళ్ల గోపాల కృష్ణమూర్తి పాల్గొన్నారు.




# అశ్రమ వర్కర్ల వేతనాల జీవో నిలిపివేయాలి

## ఉద్యోగ భద్రత కల్పించాలి ప్రారంభమైన హాస్టల్ వర్కర్ల నిరవధిక సమ్మె

*కారేపల్లి సెప్టెంబర్ 13 ప్రభాతవార్త*

గిరిజన ఆశ్రమ పాఠశాల హాస్టల్స్‌లో పని చేస్తున్న డైలీ వేజ్, పార్ట్ టైం వర్కర్లకు వేతనాల చెల్లింపుకు 2021 జూన్ 15వ తేదీన ఆర్థిక శాఖ విడుదల చేసిన జీఓ 64 ను నిలిపివేయాలని సీఐటీయు మండల కన్వీనర్ కే.నరేంద్ర డిమాండ్ చేశారు. హాస్టల్ డైలీ వేజ్ వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వర్కర్లు నిరవదిక సమ్మెకు దిగారు. శాంతినగర్,మేకల తండా ఆశ్రమ పాఠశాలలు,కారేపల్లి మండల కేంద్రంలో ప్రభుత్వ కళాశాలల గర్ల్స్ హాస్టల్స్ వద్ద సమ్మె కేంద్రాలను



సీఐటీయు నేత కే.నరేంద్ర సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాల్సిన ప్రభుత్వం అందుకు విరుద్ధంగా 2021లో ఇచ్చిన జీఓ నెంబర్ 64ను కాంగ్రెస్ ప్రభుత్వం అమలుకు పూనుకోవటం ద్వారా గిరిజన కార్మికులకు నెలకు రూ.4 వేల నుండి రూ.15 వేల వరకు వేతనాలు తగ్గుతున్నాయన్నారు.హాస్టల్ డైలీ వేజ్ వర్కర్స్ కు రిటైర్మెంట్ బెనిఫిట్స్, ఇన్సూరెన్స్ వంటి కనీస సౌకర్యాలు లేకపోవడం సిగ్గుచేయడానికి కే నరేంద్ర విమర్శించారు. జీవో 2012 సవరించి 2014 నాటికి ఐదు సంవత్సరాలు సర్వీస్ ఉన్న ప్రతి ఒక్కరిని పర్మినెంట్ చేయాలన్నారు. రూ.10 లక్షల ఇన్సూరెన్స్ ఇవ్వాలని, రూ.5లక్షల రిటైర్మెంట్ బెనిఫిట్ ఇవ్వాలని, గత సమ్మె కాలపు హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని లేనియెడల ఉద్యమాన్ని ఉదఅతం చేస్తామని హెచ్చరించారు. ఈ సమ్మెకు ఐఎఫ్‌టీయు జిల్లా నాయకులు భూక్య శివనాయక్ సంఘీభావం తెలిపారు. ఈ సమ్మెలో యూనియన్ నాయకులు బమ్మల అనంత రాములు, నందియా, మాతఅ, సారంగి, పద్మ, సరస్వతి, కళావతి, లక్ష్మి ౖ, గురువమ్మ, శ్రీను, రాధమ్మ, బుజ్జయ్య, స్వరూప, నాగయ్య, బాబుసింగ్ తదితరులు పాల్గొన్నారు.

# కంట కన్నీరు పెడుతున్న రైతన్నలు

## పత్తి, మిర్చి వరి పంటలకు భారీ వర్షం తో తీవ్ర నష్టం

*కారేపల్లి, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త*

గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల ఫలితంగా సింగరేణి మండలంలో రైతులను కంట కన్నీరు పెట్టిస్తున్నాయి . మండల పరిధిలోని పలు గ్రామాల్లో శనివారం గంటకు పైగా భారీ వర్షం కురిసింది. ఇకపోతే పత్తి చేలు పూత పిందె దశకు వచ్చిన తరుణంలో భారీ వర్షాలు తీవ్ర విఘాతాన్ని మిగిల్చాయి వేలాది రూపాయలు పెట్టుబడులు పెట్టిన రైతులు కన్నీరు మున్నీరుగా రోదిస్తున్న తీరు కుండపోత వర్షానికి రైతులు సాగుచేసిన మెట్టపంటలకు తీ వ్ర నష్టం వాటిల్లింది ఎడతెరిపి లేకుండా నాలుగు గంటలకు పైగా కురుస్తున్న వర్షాలతో భారీగా పత్తి, పెసర మిర్చి, నువ్వు చేలల్లో వర్షం ధాటికి పడిపోయాయి దీనికి తోడు వేసిన పంటలు సైతం వరద తీవ్రతకు కొట్టుకుని పోయాయి. సింగరేణి మండలంలో ఈ వ్యవసాయ సీజన్లో రైతులు మిర్చి సాగు తగ్గించి పత్తి వరి పంటలు సేద్యం చేశారు కొన్ని చేలల్లో వర్షపు నీరు నిలిచి



పంటకు తీవ్ర నష్టం వాటిల్లింది. గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో సింగరేణి మండలంలో పత్తి సాగు చేసిన రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. గత ఏడాది మిర్చి వంట సాగుచేసి వేలాదిరూపాయలు పెట్టుబడులు పెట్టిన రైతులు దిగుబడులు రాక పెట్టన పెట్టుబడులు రాక ఆర్థికంగా తీవ్ర నష్టాల పాలయ్యారు. కాగా ప్రస్తుత వ్యవసాయ సీజన్లో మండలంలో అనేక ప్రాంతాలలో రైతులు మిర్చి పంట సాగు విస్తీర్ణం తగ్గించి పత్తి మొక్కజొన్న పంటలపై దృష్టి సారించారు. అయితే ఇటీవల గత 20 రోజులుగా వర్షాలు లేకపోవడంతో ఇబ్బంది పడ్డ రైతాంగం ఒకేసారి కుండపోత వర్షం కొడవడంతో సాగుచేసిన పంట చేలు పడిపోయి నష్టాన్ని మిగిల్చాయి గత కొద్దిరోజులుగా మిర్చి తోటలు



వేస్తున్న రైతుల పరిస్థితి దారుణంగా మారింది మండలంలోని పేరుపల్లితోపాటు పలు ప్రాంతాలలో ముందుగాపత్తి సాగుచేసిన రైతులకు పంట ఏపుగా ఎదిగి పూత పిందె వచ్చే దశలో ఈ భారీ వర్షం రైతులను కోలుకోవాలని దెబ్బతీసింది దీనికి తోడు పలువురు రైతులు ముందుగా మిర్చి సాగు చేయాలనే క్రమంలో మిర్చి నారుమళ్లు కూడా వర్షాలకు కుళ్లిపోయి బారీగా నష్టపోయే పరిస్తితి ఏర్పడింది. వర్షాల కారణంగా నష్టపోయిన రైతులను ఆదుకోవాలని రైతు సంఘాలు కోరుతున్నాయి. ప్రభుత్వం పంట నష్టాన్ని అంచనా వేసి రైతులకు వీలైనంత త్వరగా నష్టపరిహారం చెల్లించాలని బాధిత రైతులు కోరుతున్నారు

# మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు పాటుపడదాం

## .విజయ కళాశాల వైస్ చైర్పర్సన్ పారుపల్లి విజయ లక్ష్మి

*కొణిజర్ల సెప్టెంబర్ 13 ప్రభాత వార్త:*

పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరు బాధ్యతగా మొక్కలు నాటి పాటుపడాలని విజయ కళాశాల వైస్ చైర్పర్సన్ పారుపల్లి



విజయ పిలిపునిచ్చారు.శనివారంమండల పరిధిలో విజయ ఇంజనీరింగ్ కళాశాలలో మొక్కల నాటే స్వచ్ఛ పఖ్వాడా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో కళాశాల వైస్ చైర్‌పర్సన్ పారుపల్లి విజయ లక్ష్మి ౖ,




ప్రిన్సిపల్ డా. వి. చిన్నయ్య ప్రత్యేకంగా పాల్గొని కళాశాల ప్రాంగణంలో విద్యార్థులు, సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు.కళాశాల పరిసరాలను శుభ్రపరిచేకార్యక్రమాన్ని చేపట్టారు. వైస్ చైర్‌పర్సన్ పరుపల్లి విజయ లక్ష్మి మాట్లాడుతూ,"పర్యావరణ పరిరక్షణను మనందరి బాధ్యతగా చేపట్టి ప్రతి ఒక్కరూ చెట్లు నాటి వాటిని సంరక్షించడం ద్వారా పచ్చదనాన్ని పెంపొందించాలని అన్నారు.అనంతరంప్రిన్సిపల్ డా. వి. చిన్నయ్య మాట్లాడుతూ,"స్వచ్ఛమైన, పచ్చదనంతో నిండిన కళాశాల వాతావరణం విద్యార్థుల అభ్యాసానికి అనుకూలమని,ప్రతి విద్యార్థి కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని కళాశాల ప్రాంగణాన్ని పచ్చగా, పరిశుభ్రంగా ఉంచాలని సంకల్పం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ అయేషా తరుణం, డీన్ డాక్టర్ డి. శ్రీనివాస రావు, ఏవో. డాక్టర్ ఫరీద్ బాబా, ఎన్ఎస్ఎస్ యూనిట్ కోఆర్డినేటర్ ఎస్. బాబులాల్,వివిధ విభాగాల అధిపతులు పాల్గొన్నారు.

# 17న ఘనంగా ప్రధాని నరేంద్ర మోడీ పుట్టినరోజు వేడుకలు జరపాలి

*కామేపల్లి, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త :*



కామేపల్లి లో బిజెపి మండల అధ్యక్షులుజర్పల రామారావు అధ్యక్షతన మండల సేవా పక్షం కార్యక్రమం శనివారం నిర్వ హించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రాష్ట్ర నాయకులు భూక్యా శ్రీను నాయక్ పాల్గొని ప్రసంగిస్తూ ఈ నెల 17న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా 15 రోజులు (సేవా పక్షం ) సే వా కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా అధ్యక్షులు బై రెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆదేశించారని తెలిపారు.చివరి రోజు అక్టోబర్ 2 న మహాత్మా గాంధీ,లాల్ బహుదూర్ శా స్త్రి చిత్రపటాలకు పుష్పాంజలి ఘటించా లని కోరారు.ఈ కార్యక్రమం లో జిల్లా నాయకులు మల్లెంపాటి బస్వయ్య,వేము ల వెంకట్,బాలకృష్ణ,భాస్కర్ నాయక్, మెడిద సురేష్,కృష్ణ నాయక్,తాటిపల్లి వెంకట్, పెరసాని వెంకటేశ్వర్లు తదితరు లు పాల్గొన్నారు.

# జాతీయ భాష హిందీని ప్రతి ఒక్కరూ నేర్చుకోవాలి



*కా రేపల్లి సెప్టెంబర్ 13 ప్రభాతవార్త*

ప్రతి ఒక్క విద్యార్థి ఇతర ప్రాంతాలకు వెళ్లినప్పుడు వారి భాషల్లో మాట్లాడే జాతీయ భాష అయిన హిందీని ప్రతి ఒక్కరు నేర్చుకోవాలని అన్ని ప్రాంతాలను కలిపేది భాష మాత్రమేనని కస్తూరిబా గాంధీ విద్యాలయం ప్రత్యేక అధికారిని ఝాన్సీ సౌజన్య అన్నారు సింగరేణి మండల కేంద్రంలో గల కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో జాతీయ హిందీ దివస్ ను శనివారం ఘనంగా నిర్వహించారు. హిందీ ఉపాధ్యాయురాలు షాహిన సుల్తానా హిందీ దినోత్సవ నేపథ్యం, భాషా ప్రాముఖ్యత, భాషా నైపుణ్యత, గొప్పతనం గురించి వివరించారు.ఈ సందర్భంగా హిందీ కవుల డ్రాయింగ్, పద్య పఠనం, పాటల పోటీలను నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు పాఠశాల ప్రత్యేక అధికారిని జై ఝాన్సీ సౌజన్య చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు.ఈ సందర్భంగా ఎస్ఓ ఝాన్సీ సౌజన్య మాట్లాడుతూ..భారతదేశం విభిన్న భాషలకు నిలయమని, దేశాన్ని ఏకం చేసే గుణం భాషకు మాత్రమే ఉందన్నారు. భాష అంటే కేవలం మనుషుల మధ్య భావం మాత్రమే కాదని, మనుషుల మధ్య దృఢమైన బంధమన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సిహెచ్.ఝాన్సీ, ఎం స్వాతి, జి.విజయ, మమత, విజయలక్ష్మి ౖ, విద్యార్థులు పాల్గొన్నారు.

# కామేపల్లి లో భారీ వర్షం

*కామేపల్లి, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలంలో శనివారం భారీ వర్షం కురిసింది.గత కొన్ని



రోజులుగా ఎండలతో అల్లాడిపోతున్న ప్రజలకు ఈ వర్షం ఉపశమనం కలిగించింది.ఒక్కసా రిగా వాతావరణం మారిపోయి ఉరుము లు,మెరుపులతో కూడిన భారీ వర్షం కురి సింది.వర్షం కారణంగా విద్యుత్ సరఫరా కు అంతరాయం కలిగింది.భారీ వర్షం కారణంగా సాగునీటి వనరులు పొంగిపొ ర్లుతున్నాయి.ఆకస్మిక వర్షంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.




## గ్రీన్ ఫీల్డ్ హైవే రోడ్ కి సర్వీస్ రోడ్డు ఏర్పాటు చేయండి...

**- హైవేపై ఏంసూరు, పెనుబల్లి మండల రైతులు నిరసనలు..**

**- రైతులకు మద్దతు పలికిన కాంగ్రెస్ నేత డాక్టర్ మట్ట...**

*సత్తుపల్లి సెప్టెంబర్ 12 ప్రభాతవార్త :*

ఖమ్మం టు ఆంధ్ర రాష్ట్రంలోని దేవరపల్లి వరకు 162 కిలోమీటర్లు పొడవునా కేంద్ర ప్రభుత్వం చే పచ్చటి పొలాల మధ్య నేషనల్ హైవే అథారిటీస్ ఆఫ్ ఇండియా( ఎన్ హెచ్ ఎ ఐ) నిర్మిస్తున్న గ్రీన్ ఫీల్డ్ హైవే పనుల్లో నిర్మాణాలు పూర్తి కా వచ్చాయి. ఈ రహదారి నిర్మాణాలకు కావలసిన భూమిని పెనుబల్లి, ఏం సూరూ, మండలాలకు చెందినరైతులు భూములు ఇచ్చి త్యాగం చేసినప్పటికీ ఇప్పుడు రైతులకు పెద్ద చిక్కు వచ్చి పడ్డది. గ్రీన్ ఫీల్డ్ హైవే రోడ్డు నిర్మించినప్పటికీ రోడ్డుకి ఇరువైపులా రైతులు పొలాల్లోని పండించిన పంటను ఇళ్ళకు తీసుకురావాలంటే రహదారి సౌకర్యాలు లేక ఇప్పుడు ఇబ్బందులకు గురవుతున్న పరిస్థితులు నెలకొన్నాయి. రోడ్డుకి ఇరువైపులా సర్వీస్ రోడ్డు లేకపోయేటప్పటికి పండించిన పంట పొలాల్లోకి వెళ్ళటానికి ఇబ్బందిగా ఉందని పై రెండు మండలాలకు చెందిన రైతులు గ్రీన్ ఫీల్డ్ ఫ్లైఓవర్ వద్ద శనివారం సర్వీస్ రోడ్ కావాలని నిరసనలో తెలిపారు. ఈ రహదారికి మధ్యలో అండర్ పాస్ బ్రిడ్జిలు నిర్మించినప్పటికీ అవి ఎత్తు లేకపోయేటప్పటికీ ట్రాక్టర్ల సైతం గడ్డిమోపులు లోడు బండ్ల తోరావడానికి వీలు లేకుండా నిర్మించినప్పటికీ



రైతులు దిక్కు తోసని స్థితిలో ఉన్నారు. కనీసం హైవే రోడ్డుకు ఇరువైపులా సర్వీసు రోడ్డు నిర్మాణాలు చేస్తే పొలాల్లో కి వెళ్ళటానికి, పండిన పంట ఇళ్లకు తీసుకురావడానికి వీలు పడుతుందని రోడ్లు వెంటనే ఏర్పాటు చేయాలని రైతులు నిరసన ప్రదర్శనలు చేపట్టారు. ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ రైతులు నిరసనలు తెలుపుతున్న రెండు మండలాల సరిహద్దుల్లోని గ్రీన్ ఫీల్డ్ ఫ్లైఓవర్ వద్ద ఉన్న ప్రదేశం వద్దకు వెళ్లి రైతులతో మాట్లాడి రైతులకి భవిష్యత్తులో పడే ఇబ్బందులు రైతుల నుంచి విని వారికి సంపూర్ణ మద్దతు తెలిపి, ఈ విషయం కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ దృష్టికి తీసుకెళ్లి చర్చించారు. సానుకూలంగా స్పందించిన సబ్ కలెక్టర్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తో రైతుల సమస్యలను ఆయన దృష్టికి కూడా తీసుకెళ్లి పరిష్కరించే దిశగా ప్రయత్నం చేశారు. రైతులు సర్వీస్ రోడ్ కోసం చేస్తున్న నిరసనలకు కాంగ్రెస్ నేత డాక్టర్ మట్టా దయానంద్ మద్దతు తెలిపి సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినందుకు నందుకు రైతులు ఈ సందర్భంగా ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

## సత్తుపల్లిలో “వేగ జ్యూయాలరీస్“ ఎగ్జిబిషన్... ప్రారంభించిన ఎమ్మెల్యే..

*సత్తుపల్లి సెప్టెంబర్ 12 ప్రభాతవార్త :*



సత్తుపల్లి పట్టణంచెర్రీస్ రెస్టారెంట్ బ్యాంకట్ హల్ లో ఏర్పాటు చేసిన విజయవాడ వారి వేగ జ్యుయాలరీస్ ఎగ్జిబిషన్ ను శనివారం ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్లు ప్రారంభించారు. విజయవాడ ప్రాంతం నుంచి ఇక్కడకు వచ్చి వ్యాపారాన్ని ప్రారంభించిన యాజమాన్యం చిట్లూరి ధనుష్ వారి సిబ్బంది కీ ఎమ్మెల్యే దంపతులుశుభాకాంక్షలు తెలియజేశారు. వ్యాపారం దినదినాభివృద్ధి చెందాలని ఎమ్మెల్యే దంపతులు ఆకాంక్షించారు.



అనంతరం వేగ యజమాన్యం ఎమ్మెల్యే దంపతులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు,మున్సిపల్ వైస్ చైర్మన్ తోట సుజలా రాణి, సత్తుపల్లి మండలం ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వందనపు సత్యనారాయణ,సీనియర్ నాయకులు కొత్తూరు ప్రభాకర్ రావు, చల్లగుళ్ల నరసింహ రావు, కమల్ పాషా, కొత్తూరు రాజేష్,పింగళి సామెలు, జీవన్, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## యాజమాన్యం మొండివైఖరి వల్లనే స్ట్రక్చర్ సమావేశం బహిష్కరణ

**- సింగరేణి గేట్ మీటింగ్లో ఏఐటీయూసీ..**

*సత్తుపల్లి సెప్టెంబర్ 12 ప్రభాతవార్త :*

సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జేవిఆర్ ఓసిపి, కిష్టారం ఓసిపిలలో శనివారం గేట్ మీటింగ్లు నిర్వహించారు. సత్తుపల్లి జేవిఆర్ఓ సీపీలో కిష్టారం ఓసి లో ఏఐటీయూసీ బ్రాంచ్ ఉపాధ్యక్షులు ధారా భీమయ్య, పిట్ కార్యదర్శి కిషోర్ ల అధ్యక్షతన గేట్ మీటింగ్ నిర్వహించగా ఈ సమావేశానికి సెంట్రల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ జి వీరస్వామి,సత్తుపల్లి బ్రాంచ్ కార్యదర్శి ఎస్ సుధాకర్, అసిస్టెంట్ బ్రాంచ్ కార్యదర్శి సూర్యప్రకాశరావు,పిట్ కార్యదర్శి జి నరసింహారావు, లలు హాజరయ్యారు. ఈ సమావేశంలో ఏఐటిసి ఉపాధ్యక్షులు దారా భీమయ్య, భరణి, లుపాల్గొని మాట్లాడుతూ ఏఐటీయూసీ గుర్తింపు సంఘం పత్రం అందుకున్న సంవత్సర కాలంలో డైరెక్టర్ పా స్థాయి సక్సెస్ సమావేశాలు రెండు జరగగా సి అండ్ అండి స్థాయిలో ఒక సమావేశం జరిగింది. ఇట్టి సమావేశాల్లో ఒప్పుకున్నటువంటి అంశాల కు సంబంధించి సర్క్యులర్లు ఇవ్వకుండా అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నదని ఈరోజు జరగాల్సి న స్ట్రక్చర్ కమిటీ మీటింగ్ ను బహిష్కరించినట్లు వారు తెలిపారు. సొంత ఇంటి పథకంపై కమిటీ వేసిన ఇంతవరకు ఒక సమావేశం కూడా జరగలేదని, మెడికల్ బోర్డు గత పది సంవత్సరాల నుండి కొనసాగుతున్న ఆనాడు రాని అడ్డంకులు . ఏసీబీ బూచిని ఈరోజు చూపిస్తూ మెడికల్ బోర్డు



లు ఆపి కార్మిక కుటుంబాల్ని హింసించడం యాజమాన్యం చేసిన తప్పు, దీన్ని గతంలో లాగా పెట్టి అమలు చేయాలి,. 2024 2025 ఆర్థిక సంవత్సరంలో వాస్తవ లాభాలు ప్రకటించి 35 శాతం ఇవ్వాలి,ఈపీ ఆపరేటర్ల విషయంలో డి సి. సి బి . గ్రేడ్స్ ఇస్తామని ఒప్పుకున్నారు కానీ ఇంతవరకు సర్క్యులర్ ఇవ్వలేదని. డిస్మిస్డ్ కార్మికులకు మరొకసారి కొనసాగే అవకాశం ఇవ్వాలని, అన్ని క్యాడర్ స్కీములు పరిష్కరించాలని తదితర సమస్యలు పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని శనివారం ఉదయం 11 గంటలకు జరగాల్సి న సి అండ్ ఎండి స్థాయి స్ట్రక్చర్ సమావేశాన్ని బహిష్కరించినట్లు ఈ సమావేశంలో నాయకులు కార్మికులకు వివరించారు. కార్మికులు ఐక్య ఉద్యమాలకు సిద్ధంగా ఉండాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డి నరసింహారావు. సుధాకర్. వీరభద్రు. ఉపేంద్ర చారి. శేఖర్. జయరాజు. నరేందర్. బాలసుబ్రమణ్యం. సురేష్. శ్రీనివాసరావు. రాజశేఖర్ రెడ్డి. తిరుపతి. ఐ వి భాస్కర్. అఫ్జల్. కంచ శ్రీనివాస్. శంకర్. అశోక్. నాగేశ్వరరావు. మోహన తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్, కళ్యాణ లక్ష్మీ చెక్కులు పంపిణీ

*పెనుబల్లి, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త :*

పెనుబల్లి మండల పరిధిలో గల సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు 98 లక్షల 55 వేల, కళ్యాణ లక్ష్మిలబ్ధిదారులకు 34 లక్షల సున్నా మూడు వేల తొమ్మిది వందల నలభై నాలుగు రూపాయల విలువ గల చెక్కులను శనివారం సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ లబ్ధిదారులకు పంపిణీ చేశారు. చెక్కుల పంపిణీ అనంతరం ఎమ్మెల్యే రాగమయి తెలంగాణ రాష్ట్ర ఇందిరమ్మ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాల గురించి, అభివృద్ధి సంక్షేమ పథకాల గురించి ప్రజలకు, కార్యకర్తలకు వివరించారు. ఈ కార్యక్రమంలో కల్లూరు సబ్ డివిజన్ కలెక్టర్ అజయ్ యాదవ్ తహశీల్దార్, ఎంపీడీవో, ప్రభుత్వ



అధికారులతో పాటు ఏఎంసీ చైర్మన్ భాగం.నీరజ, వైస్ చైర్మన్ రాజబోయిన కోటేశ్వరరావు నీలాద్రి చైర్మన్ చీకటి.చిన్న నరసింహారావు, పెనుబల్లి మండల అధ్యక్షులు పంది.వెంకటేశ్వరరావు, ఖమ్మం జిల్లా అధికార ప్రతినిధి పొట్లపల్లి నాగేశ్వరరావు, సీనియర్ నాయకులు వంకాయలపాటి. వెంకటేశ్వరరావు, కీసర శ్రీనివాస్ రెడ్డి, సీతారాములు, చిన్న స్వామి, చీకటి.రామారావు, గూడూరు.మాధవరెడ్డి,బొర్రా. వెంకట కోటేశ్వరరావు, పెనుబల్లి మండల గ్రామాల పార్టీల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బాంబ్ బ్లాస్టింగ్‌తో నష్టపోయిన ఇళ్లకు మరమ్మత్తులు చేయించాలి: సిపిఐ

*సత్తుపల్లి సెప్టెంబర్ 12 ప్రభాతవార్త :*



సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలో ద్వారకాపురి కాలనీలో సింగరేణి బాంబ్ బ్లాస్టింగ్ వల్ల నష్టపోయిన ఇళ్లకు మరమ్మత్తులు చేయించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ డిమాండ్ చేశారు. ద్వారకాపురి కాలనీవాసులతో కలిసి జేవిఆర్ఓ సిపిఓ ప్రహ్లాద్‌కు శనివారం లిఖితపూర్వకంగా వినతిపత్రం ఇవ్వటం జరిగింది. ఈ సందర్భంగా దండు ఆదినారాయణ మాట్లాడుతూ సింగరేణి బాంబ్ బ్లాస్టింగ్ కారణంగా సత్తుపల్లి ప్రాంతంలో ఎక్కడ చూసిన ఇల్లు పగుళ్ళు వచ్చి రేకులు పగిలిపోయి ఉండటానికి కూడా ఇబ్బంది అవుతున్న పరిస్థితుల్లో సింగరేణి యాజమాన్యం జోక్యం చేసుకొని అటు ఇళ్లకు మరమ్మత్తులు చేయాలని ద్వారకాపురి కాలనీలో అనేకమంది ఇల్లు ఎప్పుడు పడిపోతాయని బిక్కుబిక్కుమంటూ కాలం వెల్లదీస్తున్నారని సింగరేణి పిఓకు వివరించడం జరిగింది. స్పందించిన పిఓ ప్రహ్లాద్ మాట్లాడుతూ దెబ్బతిన్న ఇళ్ళను పరిశీలన చేస్తామని అనంతరం కొత్తగూడెంజిఎంతో మాట్లాడి మరమ్మతులు చేపడతామని హామీ ఇవ్వడం జరిగిందిని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ద్వారకాపురి కాలనీ శాఖ కార్యదర్శి ఎర్రజల రాజశేఖర్ టౌను సహాయ కార్యదర్శి పాలకుర్తి వీరయ్య మాతిపోగు సీమోను రమేష్ మంద నాగరాజ్ తాళ్లూరు రమేష్ మాణిక్యం తులసి సూరయ్య సత్యవతి అరుణ రమాదేవి వెంకటేశ్వరరావు రాంబాబు రాజు ప్రసాదు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీలోని సమస్యలు పరిష్కరించండి..

**- వంద పడకల హాస్పిటల్‌ను ప్రారంభించండి: బిజెపి**

*సత్తుపల్లి సెప్టెంబర్ 12 ప్రభాతవార్త :*



సత్తుపల్లి మున్సిపాలిటీలోని వివిధ వార్డుల్లో దీర్ఘకాలికంగా నెలకొని ఉన్న పలు సమస్యలు పరిష్కరించాలని, పట్టణంలో నూతనంగా నిర్మించిన 100 పడకల హాస్పటల్లను ప్రారంభించే ప్రజలకు అంకితం చేయాలని బిజెపి సమావేశంలో ఆ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. సత్తుపల్లి బిజెపి పట్టణ కార్యాలయం నందు పట్టణ కార్యవర్గ సమావేశం శనివారంపట్టణ అధ్యక్షులు బానోతు విజయ్ అధ్యక్షతన జరగగా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ పట్టణ అధ్యక్షులు జిల్లా కౌన్సిల్ సభ్యులు, ఆచంట నాగస్వామి,మాజీ మండల అధ్యక్షులు పాలకొల్లు శ్రీనివాస్ పాల్గొని పై విధంగా అన్నారు. మున్సిపాలిటీలోని అన్ని వార్డులో డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరిచి, ఖాళీ స్థలాల్లో, చిన్న చిన్న కుంటల్లో ఉండే నీటిని తోడువేయాలని, పారిశుద్ధం కోసం ప్రతి వార్డులో బ్లీచింగ్ విరివిగా వాడాలని, ప్రజలకు విష జ్వరాల నుంచి తగిన అవగాహన కల్పించాలని, అధికారులను వారు కోరారు. బిజెపి సీనియర్ నాయకులు మన్నేని నరసింహమూర్తి పట్టణ ప్రధాన కార్యదర్శి దుర్గ రాణి మాట్లాడుతూ సత్తుపల్లి పట్టణంలో అర్హులైన ప్రతి ఒక్కరు డబుల్ బెడ్రూం ఇల్లును శాంక్షన్ చేయాలని, పార్టీలకతీతంగా పక్షపాతం లేకుండా ఇల్లు నిర్మించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శిలు, మంద శివ, కార్తీక్ యాదవ్, సాయి వర్ధన్, ఈడ గణేష్, బండి ఆంజనేయులు, మెరుగు శేషగిరి, శ్రావణ్ కుమార్, సాదినేని జగదీష్ రాజ్, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధికి సాదాబైనామా సాక్ష్యం

**కాంగ్రెస్ పార్టీ పాలేరు డివిజన్ నాయకులు రావెళ్ళ కృష్ణారావు వెల్లడి**

*నేలకొండపల్లి, సెప్టెంబర్ 13 (ప్రభాతవార్త):*

కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధికి సాదా బైనామాల క్రమబద్ధీకరణనే సాక్ష్యమని కాంగ్రెస్ పార్టీ పాలేరు డివిజన్ కాంగ్రెస్ నాయకులు రావెళ్ళ కృష్ణారావు వెల్లడించారు. శనివారం నేలకొండపల్లి నందు స్థానిక విలేకరులతో రావెళ్ళ కృష్ణారావు మాట్లాడుతూ గత ప్రభుత్వం సాదాబైనామాల క్రమబద్ధీకరణ కోసం తెరపైకి తీసుకొచ్చిందని అన్నారు. కానీ ఆర్వోఆర్ చట్టం 2020 లో



చిత్తశుద్ధి లోపించి న్యాయపరమైన వివాదాలతో మధ్యలోనే నిలిచిపోయిందని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత ఇచ్చిన మాటకు కట్టుబడి సాదాబైనామా క్రమబద్ధీకరణ ప్రక్రియ ను ప్రారంభించిందని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండేళ్ళు ఇంకా పూర్తి కాకముందే ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తుందని అన్నారు. ప్రజా ప్రభుత్వం నిబద్ధతను నిరూపించుకుంటుందన్నారు. సాదాబైనామాల క్రమబద్ధీకరణ కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్వోఆర్ 2025 భూభారతి చట్టంను తీసుకొచ్చిందని అన్నారు. సెక్షన్ 6 సబ్ సెక్షన్1 ద్వారా దరఖాస్తులు క్రమబద్ధీకరణ చేసుకునే అవకాశం కల్పించిందన్నారు. ఈ చట్టం వలన సన్న, చిన్న కారు రైతులకు ప్రయోజనం చేకూరుతుందని ఆయన సంతోషం వ్యక్తం చేశారు.ఈ చట్టం ను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి లకు సన్న, చిన్న కారు రైతుల తరుపున ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# దోస్త్ స్పాట్ అడ్మిషన్ లు ప్రారంభం

**డిగ్రీ ప్రవేశాల కోసం చివర విడత షెడ్యూల్ విడుదల**

**ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆలేటి పరంజ్యోతి వెల్లడి**

*నేలకొండపల్లి, సెప్టెంబర్ 13 (ప్రభాతవార్త):*

నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు మిగిలిన సీట్లను భర్తీ



చేయడానికిదోస్త్ స్పాట్ అడ్మిషన్ లు ప్రారంభమైనాయని ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆలేటి పరంజ్యోతి వెల్లడించారు. శనివారం నేలకొండపల్లి నందు స్థానిక విలేకరులతో ప్రిన్సిపాల్ డాక్టర్ ఆలేటి పరంజ్యోతి మాట్లాడుతూ ఈ నెల 12 నుంచి కాలేజీలు, కోర్సుల వారీగా ఖాళీగా ఉన్న స్థానాలను కాలేజీ నోటీసు బోర్డులు, వెబ్ సైట్లలో ఉంచామని చెప్పారు. ఈ నెల 15, 16 తేదీల్లో స్పాట్ అడ్మిషన్స్ జరుగుతాయి. 17న అడ్మిషన్ పొందిన విద్యార్థుల వివరాలను కాలేజీలు దోస్త్ ఆన్ లైన్ పోర్టల్ లో అప్ లోడ్ చేయాల్సి ఉంటుంది. అలాగే, కళాశాలల్లో ఇంకా మిగిలిపోయిన సీట్ల కోసం ఈనెల 18, 19వ తేదీల్లో వన్ టైమ్ స్పెషల్ స్పాట్ అడ్మిషన్ రౌండ్ నిర్వహిస్తారు. ఈ రౌండ్ లో మొదట లోకల్ అభ్యర్థులకు ప్రాధాన్యమిస్తామని చెప్పారు. స్పాట్ అడ్మిషన్లలో ప్రవేశం పొందిన వారికి ఫీజు రీయింబర్స్ మెంట్ వర్తించదని చెప్పారు. విద్యార్థులు అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లతో కళాశాల లోని కళాశాల దోస్త్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్. శ్యామ్ ప్రసాద్ లేదా నాగసుధను సంప్రదించాలని చెప్పారు. మరింత సమాచారం కోసం ఈ సెల్ నెంబర్ లు 9885079090, 9550272092 లేదా కళాశాల ఆఫీసును సంప్రదించాలని ఆమె తెలిపారు.

# అమరవీరుల పోరాట స్ఫూర్తితో ఉద్యమించాలి

**మండల సిపియం కార్యదర్శి కే.వి.రామిరెడ్డి పిలుపు**

*నేలకొండపల్లి, సెప్టెంబర్ 13 (ప్రభాతవార్త) :*

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట అమరవీరుల స్ఫూర్తి తో ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించాలని నేలకొండపల్లి మండల



సిపియం కార్యదర్శి కే.వి. రామిరెడ్డి పిలుపు నిచ్చారు. శనివారం బోదులబండ గ్రామం నందు సిపియం పార్టీ ఆధ్వర్యంలో సాయుధ రైతాంగ పోరాట వార్షికోత్సవ సభ జరిగింది. అంతకు ముందు గ్రామంలోని తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట అమరవీరుడు రావులపల్లి సీతారామయ్య స్థూపం వద్ద గల చిత్రపటంకు సిపియం నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మండల సిపియం కార్యదర్శి కే.వి. రామిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట అమరవీరుడు రావులపల్లి సీతారామయ్య ఆశయ సాధన కోసం కార్యకర్తలు కృషి చేయాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో సిపిఎం డివిజన్ నాయకులు కట్లెకోల వెంకన్న, మండల సిపిఎం నాయకులు కొరదల సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు పొంగులేటి ఆత్మీయ భరోసా అందజేత

*కూసుమంచి, సెప్టెంబర్ 13 (ప్రభాతవార్త) :*

కూసుమంచి మండలంలో పొంగులేటి ఆత్మీయ భరోసా విరివిగా కొనసాగుతోంది. శనివారం కూసుమంచి, మునిగేపల్లి, నేలపట్ల కోక్యా తండా ,గట్టుసింగారం,పెరకసింగారం, జక్కపల్లి ఎస్సీ కాలనీ, మంగళ్ తండా, భగత్ వీడ్ తండా, నాయకేన్ గూడెం, పాలేరు, నరసింహులగూడెం, ఉడతలగూడెం, గైగోళ్లపల్లి, పోచారం, కిష్టాపురం, ముత్యాల గూడెం, ధర్మ తండా, లోక్యా తండా, గంగబండతండా, గురువాయిగూడెం గ్రామాల్లో అనారోగ్య కారణాలతో మరణించిన కుటుంబాలకు పొంగులేటి శ్రీనన్న ఆత్మీయ భరోసా కింద రూ.10వేల రూపాయలు కూసుమంచి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఇంచార్జ్ భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు మాట్లాడుతూ ఈ సహాయం మానవతా విలువలకు మారుపేరుగా నిలుస్తుందని స్థానికులు తెలిపారు. బాధిత కుటుంబ సభ్యులు మంత్రి పొంగులేటి శ్రీనన్న సేవను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామ నాయకులు, సీడీసీ చైర్మన్ యరబోలు సూర్యనారాయణ రెడ్డి, మాజీ



ఎంపీటీసీ మాదాసు ఉపేందర్, కూసుమంచి మండల నాయకులు బజ్జూరి వెంకటరెడ్డి, మహమ్మద్ అఫీజుద్దీన్, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కంచర్ల సుధీర్ రెడ్డి, బొంగా నాయక్, జర్పుల శ్రీను నాయక్, అంతోటి వెంకన్న, కొండా మహిపాల్, మహమ్మద్ రఫీ, శేఖర్ రెడ్డి, సోషల్ మీడియా గోకినపల్లి గోపి, బోయిన సాయి, తదితరులు పాల్గొన్నారు.




# ముగ్గురు మంత్రులు ఉన్నా తప్పని యూరియా కష్టాలు..

**సీపీఎం పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్**

**రైతులకు తక్షణమే యూరియా అందించాలి**

**పంట బోనస్ అందించాలని మండలకేంద్రంలో నిరసన**

**ఏచూరి, చిర్రావూరిలకు నివాళులు.**

*.కూసుమంచి, సెప్టెంబర్ 13 (ప్రభాతవార్త) :*

ఖమ్మం జిల్లా నుండి ముగ్గురు మంత్రులు ఉన్నా కూడా రైతన్నలకు జిల్లాలో యూరియా కష్టాలు తప్పడం లేదని సీపీఎం పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్ విమర్శించారు. శనివారం మండలకేంద్రంలోని పద్మారెడ్డి భవనం నుండి కూసుమంచి ప్రధాన రహదారి, నేలకొండపల్లి రోడ్డు వెంబడి రైతులతో కలిసి సీపీఎం, తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో ఖాళీ యూరియా బస్తాలతో నిరసన ప్రదర్శన నిర్వహించారు. అనంతరం మండలకేంద్రంలో ఆయన మాట్లాడుతూ..రైతులు వరి నాట్లు వేసిన దగ్గర నుండి నేటి వరకు రైతులు యూరియా కోసం పడరాని పాట్లు పడుతున్నారని, రైతుల నుంచి యాసంగి పంటలను కొనుగోలుచేసిన సంధ్య రకం, సన్న రకం, ధాన్యానికి క్వింటాలుకు రూ.500 బోనస్ ఇస్తామని ప్రకటించిన ప్రభుత్వం నేటికీ ఆ బోనస్ రైతులకు అందలేదని, మండలంలో రైతులకు సుమారు 6 కోట్ల బోనస్ డబ్బులు రావాలని వాటికోసం రైతులు ఎదురుచూస్తున్నారని, జిల్లా నుంచి ముగ్గురు మంత్రులు ఉన్న జిల్లాలో రైతన్నలకు యూరియా కష్టాలు తీరడం లేదని, మండలంలో రైతులకు రైతుల దగ్గర నుండి కొనుగోలు చేసిన ధాన్యంకు బోనస్ బకాయిలను రైతు ఖాతాలో వెంటనే జమ చేయాలని డిమాండ్ చేశారు. పాలేరు నియోజకవర్గ వ్యాప్తంగా యూరియా కోసం సబ్ సెంటర్లు, సొసైటీల దగ్గర తెల్లవారుజామున నుండే క్యూ లైన్లు కట్టి, కూపన్లు తీసుకోవడం ఒక ఎత్తు అయితే, తర్వాత యూరియా బస్తాలు తీసుకోవడం మరో కష్టంగా మారిందన్నారు. విప్లవ ధ్రువతారలు ఏచూరి, చిర్రావూరిభారత విప్లవోద్యమ ధ్రువతారలు సీతారాం ఏచూరి, చిర్రావూరి లక్ష్మీనారాయణల ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని సీపీఎం



పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్ అన్నారు. మండల కేంద్రంలోని పద్మారెడ్డి భవనంలో శనివారం సీపీఎం అఖిలభారత మాజీ జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి, ఖమ్మం మాజీ మున్సిపల్ చైర్మన్ చిర్రావూరి లక్ష్మీ నారాయణలకు వర్ధంతి సభ మండల కార్యదర్శి తోటకూరి రాజశేఖర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఏచూరి, చిర్రావూరి చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి తోటకూరి రాజశేఖర్, మండల కార్యదర్శి వర్గ సభ్యులు మల్లెల సన్మతరావు, శీలం గురుమూర్తి, యడవల్లి రమణారెడ్డి, బిక్కసాని గంగాధర్, కర్ణబాబు, చేగొమ్మ సొసైటీ చైర్మన్ బడేటి శీను, మండల కమిటీ సభ్యులు వెంగళరావు, వీరారెడ్డి, జవ్వాజి శ్రీను, బాబు, వెంకటయ్య, శేషయ్య, సురేష్, ఉపేందర్, సోషల్ మీడియా ఇన్చార్జి కార్తీక్, ఆఫీస్ సెక్రటరీ ప్రసాద్, పలు గ్రామాల కార్యదర్శులు, రైతులు, రైతు సంఘం నాయకులు పాల్గొన్నారు.

# వింతగొర్రెపిల్ల జననం..!! వెంటనే మరణం..!!!

**ఎనిమిది కాళ్లు, మూడు చెవులు, ఒక తలతో జననం**

**జన్యుపరమైన లోపాలే కారణమన్న వైద్యాధికారి నీలకాంత్**

**అరుదుగా జరుగుతాయని వెల్లడి..**

*కూసుమంచి, సెప్టెంబర్ 13 (ప్రభాతవార్త) :*

కూసుమంచి మండలకేంద్రంలోని పశువుల ఆసుపత్రిలో వింత గొర్రెపిల్ల జన్మించింది. కొద్దినిమిషాలకే కన్నుమూసింది. ఈ ఘటనకు సంబంధించి ఆసుపత్రి వైద్యాధికారి నీలకాంత్ వివరాలు వెల్లడించారు. మండలంలోని నాయకన్ గూడెం గ్రామానికి చెందిన రామదాసు అనే గొర్రెలకాపరికి చెందిన గొర్రె శనివారం పురిటినొప్పులతో బాధపడుతుండగా, కాన్పు కష్టంగా మారడంతో వెంటనే మధ్యాహ్నం కూసుమంచి ఆసుపత్రికి తీసుకుని వచ్చాడు. పరీక్షించిన వైద్యసిబ్బంది ఆపరేషన్ చేసి గొర్రెపిల్లను బయటికి తీశారు. జన్మించిన ఆ గొర్రెపిల్ల కొద్ది నిమిషాలు మాత్రమే బతికి ఉన్నట్లు వైద్యాధికారి నీలకాంత్ తెలిపారు. ఆ గొర్రెపిల్లను చూసిన సిబ్బంది, గొర్రెలకాపరి ఆశ్చర్యానికి గురయ్యారు. ఆ గొర్రెపిల్లకు మొత్తం ఎనిమిది కాళ్ళు, మూడు చెవులు, ఒకతల, కడుపులోని ఇతర అవయవాలు అన్నీ రెండురెండు ఉన్నట్లు గుర్తించారు. ఈ ఘటనపై వైద్యాధికారి నీలకాంత్ మాట్లాడుతూ..ఇలాంటివి జన్యుపరమైన లోపం వల్లనే సంభవిస్తాయని,



కొంచెం ఆలస్యం అయినట్లయితే తల్లి గొర్రె ప్రాణాలకే ప్రమాదం తలెత్తేదని తెలిపారు. చాలా అరుదుగా జరిగే అవకాశం ఉంటుందని తెలిపారు. ఇన్ని రకాల అవ అవలక్షణాలతో పుట్టిన గొర్రెపిల్లను బతికించడం కూడా కష్టమని ఆయన తెలిపారు. రెండు గంటలపాటు శ్రమించి తల్లిని మాత్రం రక్షించగలిగామన్నారు. వైద్యాధికారి నీలకాంత్ కు వెటర్నరీ అసిస్టెంట్ నరేంద్రకుమార్ సహకరించారు.

# ఉట్టి కొట్టే కార్యక్రమం విజయవంతం చేయండి

*కూసుమంచి, సెప్టెంబర్ 13 (ప్రభాతవార్త) :*

కూసుమంచి మండలంలోని జీళ్లచెరువు సీతారామచంద్ర స్వామి దేవస్థానం కార్యనిర్వహణాధికారి, చైర్మన్ అండ్ ధర్మకర్తల మండలి సభ్యుల ఆధ్వర్యంలో సోమవారం శ్రీ వైష్ణవ కృష్ణాష్టమి పర్వదినం సందర్భంగా సాయంత్రం 4గంటలకు ఉట్టి కొట్టే కార్యక్రమం నిర్వహించనున్నట్లు కార్యనిర్వహణాధికారి, చైర్మన్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. భక్తులు, గ్రామప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. అనంతరం స్వామివారి తీర్థ ప్రసాదములు పంపిణీ ఉంటుందని భక్తులు స్వీకరించి స్వామివారి కృపా కటాక్షములు పొందాలని వారు కోరారు.

# మావోయిస్టు పార్టీని రూపుమాపలేరు

## - పేదరికం ఉన్నంతకాలం పార్టీ ఉంటుంది

## - సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు

ఖమ్మం బ్యూరో ప్రభాతవార్త :

మావోయిస్టు పార్టీని అంతం చేస్తామని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పగటి కలలు కంటోందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు పేర్కొన్నారు ఖమ్మంలోని భక్త రామదాసు కళాక్షేత్రంలో శనివారం సాయంత్రం జరిగిన సిపిఐ జాతీయ నాయకులు సురవరం సుధాకర్ రెడ్డి సంస్మరణ సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు పేదరికం దోపిడి ఉన్నంతకాలం మావోయిస్టు పార్టీ ఉంటుందని దానినిఅంతం చేయటం బిజెపి ప్రభుత్వం వల్ల కాదని ఆయన పేర్కొన్నారు2026మార్చి చివరి కల్లా ఆ పార్టీని రూపుమాపుతామని కేంద్ర హోంశాఖ మాత్యులు అమిత్ షా డెడ్లైన్ ప్రకటించడం పట్ల ఆయన ఆందోళన వ్యక్తం చేశారు దేశంలో రోజురోజుకు మతోన్మాద ఉన్మాదం పెరిగిపోతుందని కులాలు మతాల పేరుతో విద్వేషాలు రెచ్చగొట్టి బిజెపి ప్రభుత్వం పబ్బం గడుపుకుంటుందని సాంబశివరావు విమర్శించారు మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శి నంబాల కేశవరావును అలాగే ఆ పార్టీ నాయకులను ఎన్కౌంటర్ల పేరుతో హతమార్చినందున కనుమరుగైపోతుందని భావించటం అమిత్ షా అవివేకమన్నారు ఈ దేశం కోసం కమ్యూనిస్టులు చేసిన త్యాగాలు మరవలేనివని చండ్ర రాజేశ్వరరావు మొదలుకొని పుచ్చలపల్లి సుందరయ్య నుండి సురవరం సుధాకర్ రెడ్డి వరకు సోషలిస్టు రాజ్య స్థాపన కోసం తమ విలువైన జీవితాలను త్యాగాలు చేశారని ఆయన కొనియాడారు బిజెపికి మతం పేరుతో ప్రజలను విడదీయడం తప్ప మరో పని లేదని ఎద్దేవా చేశారు ప్రజలు ప్రజాస్వామిక వాదులు ఆర్ఎస్ఎస్ బిజెపి మతోన్మాదులు ఎడల అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు దేశంలోని వామపక్ష వాదులు రకరకాల పేర్లతో ఉన్న కమ్యూనిస్టు పార్టీలన్నీ ఏకం కావాలనికోరుకుంటున్నారని ఆ దిశగా కమ్యూనిస్టులు పయనించాలని ఆయన కోరారు ఎర్రజెండాలన్నీ ఒక తాటిపై రావటం ద్వారానే శ్రామిక




రాజ్యాన్ని స్థాపించగలుగుతామని దోపిడీని లేని వ్యవస్థను నిర్మించగలుగుతామని అదే సుధాకర్ రెడ్డికి అర్పించే నివాళి అని ఆయన తెలిపారు ఈ సందర్భంగా జరిగిన సంస్మరణ సభలో పలువురు నాయకులు సుధాకర్ రెడ్డి త్యాగాలను కొనియాడారు ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సుదర్శన్ జిల్లా కార్యదర్శినున్నా నాగేశ్వరరావు సిపిఐ కేంద్ర కమిటీ సభ్యులు భాగం హేమంతరావు జిల్లా కార్యదర్శి దండి సురేష్ సీనియర్ నాయకులు మహమ్మద్ మోలానా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు దుర్గాప్రసాద్ కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు సిపిఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి గోగినేని వెంకటేశ్వరరావు న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు మధు సీసీఏ జిల్లా నాయకులు రవి మారుతి డాక్టర్ రవీంద్రనాథ్ ఐజేయు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామనారాయణ టీజె ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆకుతో ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.



# మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రైవేటుపరం చేస్తే ప్రతిఘటన తప్పదు

## - పనిభద్రత, కనీస వేతనాలకోసం సమిష్టిగా పోరాడుదాం

## - వేతనపెంపు హామీని ప్రభుత్వం నిలబెట్టుకోవాలి

## - మధ్యాహ్న భోజన యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవీందర్

## - సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా

కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 13 – ప్రభాతవార్త:

మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రైవేటు సంస్థలకు అప్పగిస్తే ప్రతిఘటన ఉద్యమాలు తప్పవని ఏఐటీయూసీ అనుబంధ మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా హెచ్చరించారు. యూనియన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా 3వ మహాసభ సిపిఐ జిల్లా కార్యాలయం శేషగిరిభవన్లో శనివారం జరిగింది. మహాసభకు ముఖ్య అతిధులుగా హాజరైన నాయకులు మాట్లాడుతూ పేద విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందించేందుకు ప్రారంభించిన మధ్యాహ్నభోజన పథకాన్ని ప్రైవేటు సంస్థలకు అప్పగిస్తే లక్ష్యం నెరవేరదనే ఉద్దేశంతో గౌరవ సుప్రీం కోర్టు ప్రైవేటుకు నిరాకరిస్తూ గైడ్లైన్స్ విడుదల చేసిందని దీన్ని రాష్ట్ర ప్రభుత్వం కచ్చితంగా పాటించి సెంట్రలైజ్డ్ కిచెన్ విధాన్ని విరమించుకోవాలని డిమాండ్ చేశారు. మధ్యాహ్న కార్మికులకు రూ.10వేల గౌరవ వేతనం ఇస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న రాష్ట్ర ప్రభుత్వం రెండేళ్లు కావస్తున్నా ఆ హామీని అమలుచేయకుండా కార్మికులను మోసం చేస్తోందని, వేతన పెంపు హామీని




నిలబెట్టుకొని తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు. ఈ పథకం లక్ష్యం నెరవేరాలంటే స్లాబ్ రేటు రూ.25లకు నిర్ణయించి విడుదల చేయాలని, సాధ్యంకాని పక్షంలో నిత్యావసరాలు, కోడిగుడ్లు ప్రభుత్వమే సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు పనిభద్రత కల్పించేందుకు గుర్తింపు కార్డులతోపాటు, తహసీల్దార్ల ద్వారా ప్రొసీడింగ్ అర్డార్లు ఇచ్చి డ్రస్ కోడ్ అమలు చేయాలని కోరారు. ఏ సంస్థలో లేని విధంగా ప్రభుత్వం ఏడాదికి 10 నెలల వేతనం మాత్రమే చెల్లించి చేతులు దులుపుకుంటోందని, ఏది సరైంది కాదని, తొమ్మిది, పదో తరగతి విద్యార్థులను పరిగణలోకి తీసుకొని పూర్తి వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కంచర్ల జమలయ్య, నరాటి ప్రసాద్ మాట్లాడుతూ వంట కార్మికులను నాలుగవ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని, ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యం కల్పించాలని, ప్రమాద భీమా, టర్మినల్ బెనిఫిట్ అమలు చేయాలని కార్మికులు, కార్మిక సంఘాలు చేస్తున్న డిమాండ్ న్యాయమైందని ఆ దిశగా ప్రభుత్వం చర్యలు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. కార్మికుల పక్షాన నిలబడి వారి హక్కుల సాధన, పరిరక్షణకోసం నిలబడి పోరాడేది ఏఐటీయూసీనేనని, ఏఐటీయూసీ పక్షాన చేరి కార్మికోధమాలకు మరింత బలాన్ని అందించాలని పిలుపునిచ్చారు. మహాసభలో మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి మున్నా లక్ష్మి కుమారి, వేర్పుల మల్లికార్జున్, నిమ్మటూరి రామకృష్ణ, సత్తెనపల్లి విజయలక్ష్మి, దాసుల పుష్పవతి, ఎన్ ప్రభావతి, పైడిపల్లి, లక్ష్మీ, షహీన్, మంగ, నర్సమ్మ, కాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# శభాష్... లక్ష్మీదేవిపల్లి ఎస్సై

## - పడిపోయిన భారీ వృక్షాన్ని తొలగించిన ఎస్సై

లక్ష్మీదేవిపల్లి, సెప్టెంబర్ 13 – ప్రభాతవార్త:





మండలంలో శనివారం సాయంత్రం కురిసిన భారీ వర్షానికి ఇల్లెందు క్రాస్‌రోడ్ వద్ద జాతీయ ప్రధాన రహదారిపై భారీ వృక్షం కుప్పకూలిపోయింది. దీంతో వచ్చిపోయే వాహనాలు రోడ్డుపైనే నిలిచిపోయాయి. ఈ విషయం తెలుసుకున్న ఎస్సై రమణారెడ్డి స్పందించారు. ట్రాఫిక్ ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని వెంటనే ఆయన ప్రత్యేక చొరవతో ఆ చెట్టు కొమ్మలను నరికించి రోడ్డు పక్కన పడవేయించి దగ్గరుండి ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు. దీంతో వాహనదారులు ఎస్సైకి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# మొహిందర్‌సింగ్‌జైన్‌ని కలిసిన నాయకులు

పాల్వంచ టౌన్, సెప్టెంబర్ 13 – ప్రభాతవార్త:



ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ యూఎస్ఏ చైర్మన్ మోహిందర్ సింగ్ జైని పాల్వంచ గుడిపాడు గ్రామంలో శ్యామల గోపాలన్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ చైర్మన్ నల్లా సురేష్ రెడ్డి ఆహ్వానం మేరకు పర్యటించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పాల్గొనడానికి వచ్చిన మోహిందర్ సింగ్ జైని ను పాల్వంచ మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు బండి నాగరాజు ,చర్ప అశోక్ ఆదివాసి నాయకులు మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. పుష్పగుచ్ఛాన్ని అందించారు.

# మొహిందర్ సింగ్ గిల్జియాన్‌ను సన్మానించిన కొత్వాల

పాల్వంచ టౌన్, సెప్టెంబర్ 13 – ప్రభాతవార్త:




ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ (అమెరికా) అధ్యక్షులు మొహిందర్ సింగ్ గిల్జియాన్‌ను రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు ఘనంగా సన్మానించారు. పాల్వంచ మండలం పరిధి సీతానగర్ కాలనీలోని శ్యామల గోపాలన్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ చైర్మన్ నల్ల సురేష్ రెడ్డి ఆహ్వానం మేరకు శుక్రవారం రాత్రి పాల్వంచకు వచ్చిన మొహిందర్ సింగ్ ను కొత్వాల ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి, ఆయనను శాలువా, బొకేలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కొత్వాల తోపాటు పెద్దమ్మతల్లి గుడి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు వై. వెంకటేశ్వర్లు, పైడిపల్లి మహేష్, కాపర్తి వెంకటాచారి, తదితరులు పాల్గొన్నారు.

# గ్రీన్ భద్రాద్రి సేవలు అమూల్యం

## - సీనియర్ రాజకీయ నాయకులు యస్. ఏ. రసూల్

భద్రాచలం టౌన్ ప్రభాతవార్త:



భద్రాచలం వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో రిటైర్డ్ డివిజనల్ ఇంజనీర్ దారా మల్లిఖార్జున రావు 82 వ పుట్టినరోజు సందర్భంగా వాకర్స్ క్లబ్, భద్రాచలం ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధిగా విచ్చేసిన గ్రీన్ భద్రాద్రి అధ్యక్షురాలు చిట్టే లలిత మాట్లాడుతూ, పుట్టినరోజు,పెళ్లిరోజుల సందర్భంగా ప్రతీ ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణం కాపాడాలని అన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు యస్. ఏ. రసూల్ మాట్లాడుతూ భద్రాచలం పట్టణంలో వేల మొక్కలు నాటి పచ్చని భద్రాద్రిగా తీర్చి దిద్దిన ఘనత గ్రీన్ భద్రాద్రిదే అని, గ్రీన్ భద్రాద్రి సేవలు అమూల్యం అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ భద్రాద్రి కో ఆర్డినేటర్ పామరాజు తిరుమలరావు,లీగల్ అడ్వైసర్ పేరాల నాగరాజు,ఇ. రంగారెడ్డి, రామరాజు,దారా బాలాజీ రావు, కొదుమూరి రామక్రిష్ణ, గాలి రామ్ మోహన్ రావు, వాసు,యేగి రమణ, వాకర్స్ క్లబ్, భద్రాచలం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ ఉద్యమకారుడు ఆర్.కృష్ణయ్య ను కలిసిన జాలే శ్రీను యాదవ్

*కామేపల్లి, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త:*

బీసీ ఉద్యమకారుడు ఆర్.కృష్ణయ్య ను బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు జాలే శ్రీను యాదవ్ శనివారం మర్యాదపూర్వ కంగా కలిశారు.ఈ సందర్భంగా ఎంపీ కృష్ణయ్యకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.5 దశాబ్దాలుగా ఉద్యమాలు నిర్వహిస్తున్న ప్రజా నాయకుడు,సంక్షేమ హాస్టళ్లకు ఆద్యుడు,విద్యార్థుల స్కాలర్షిప్, రియంబర్స్మెంట్



కు కృషి చేసిన మహనీయుడు కృష్ణయ్య అన్నారు. అనునిత్యం బీసీల అభివృద్ధికి,నిరుద్యోగ,విద్యార్థుల సమస్యల మీదా పోరాడే ఉద్యమ సూర్యుడు రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య పుట్టినరోజు సందర్భంగా హైదరాబాద్ లోని విద్యానగర్ లో బీసీ భవన్ వారి స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో సన్మానించి పుష్పగుచ్ఛని అందజేసి శుభాకాంక్షలు తెలిపి,కేక్ కట్ చేపించటం జరిగింది.

# 17న ఖమ్మంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట సభ

*కొణిజర్ల సెప్టెంబర్ 13 ప్రభాత వార్త:*

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట సభ ఈ నెల17న ఖమ్మం కేంద్రంలో నిర్వహించ తలపెట్టినారని. ఇట్టి సభా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఎం అఖిలభారత ప్రధాన కార్యదర్శి ఎంఏబీ హాజరవుతున్నారని. ప్రతి ఒక్కరు జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నున్నా నాగేశ్వరరావు కోరినారు. శనివారం కొణిజర్ల పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశానికి పార్టీ జిల్లా డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు నున్నా నాగేశ్వరరావు, వీరభద్రం,హాజరై మాట్లాడుతూనాడు నిజాం సర్కార్ ఎట్టి చాకిరికి వ్యతిరేకంగా భూమి పంచాలని, విముక్తి కోసం కమ్యూనిస్టుల నాయకత్వన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం నడిపి దొరల గడీల నుంచి వెళ్ళగొట్టి పది లక్షల ఎకరాల భూమి పంచి ఎట్టి నుంచి విముక్తి కల్పించిన చరిత్ర కమ్యూనిస్టులదని, సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరావు తెలిపారు, ప్రజా పోరాటాల చరిత్రను బిజెపి వక్రీకరించి మతాల మధ్య హిందూ ముస్లిం అని చిత్రీకరించడం దుర్మార్గమైన



చర్యని ఆయన విమర్శించారు, ఆనాటి ఉద్యమ చరిత్రలో కమ్యూనిస్టులు నాలుగువేల మంది బలిదానం అయ్యారని గుర్తు చేశారు, సాయుధ పోరాటంలో ఖమ్మం జిల్లా కిలక పాత్ర పోషించిందని తెలిపారు, చరిత్రను గుర్తు చేస్తూ సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 17న భక్త రామదాసు కళాక్షేత్రంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాల ముగింపు సభ వేలాది మందితో జరుగుతుందని, సభకు ముఖ్య అతిథులుగా సిపిఎం అఖిలభారత ప్రధాన కార్యదర్శి ఎంఏ బేబీ, కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు, పార్టీ శ్రేణులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు, సిపిఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం మాట్లాడుతూ ప్రజలు అనేక సమస్యలతో సతమతం అవుతున్నారని ప్రభుత్వాలు వాటి పరిష్కారం కోసం కృషి చేయకుండా కాలయాపన చేస్తుందని విమర్శించారు, రైతులకు సరిపడా యూరియాను అందించాలని డిమాండ్ చేశారు, గ్రామీణ ప్రాంతాల్లో రహదారులు రోడ్లు దెబ్బతిని ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని రోడ్ల సమస్యపై ప్రజలను సమీకరించి ఆందోళన పోరాటాలను సిపిఎం ఆధ్వర్యంలో చేపడతామని ప్రజలు భాగస్వాములు కావాలని కోరారు.సమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు తాళ్లపల్లి కృష్ణ, పార్టీ మండల కార్యదర్శి చెరుకుమల్లి కుటుంబరావు, సీనియర్ నాయకులు కొప్పుల కృష్ణయ్య, డివిజన్ కమిటీ సభ్యులు తాతా పద్మ, బోయినపల్లి శ్రీనివాసరావు, మండల నాయకులు చింతపల్లి ప్రసాద్, లింగాల దానయ్య, చింత నిప్పు నరసింహారావు, బానోతు హరిచంద్, తాళ్లపల్లి విజయ,వీరభద్రం, షేక్ అఫ్జల్, దారాగాని రాములు, బుర్రి గోపయ్య, రామారావు, నాగేశ్వరరావు, నాగయ్య, తదితరులు పాల్గొన్నారు,

# కీయోస్కు యంత్రాలతో భక్తులకు ఆధునీకరణ సేవలు

## యాదగిరిగుట్ట దేవస్థానంలో 6 కియోస్కు యంత్రాలు ఈవో

*. యాదగిరిగుట్ట సెప్టెంబర్ 13 ప్రభాతవా*

భక్తులకు ఆధునిక సేవలు అందించేందుకు యాదగిరిగుట్ట లో 6 యంత్రాలను అందుబాటు లోకి తీసుకురానున్నట్లు ఆలయ ఈవో వెంకట్రావు తెలిపారు. గురువారం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామివారి దేవస్థానం, యాదగిరిగుట్టకు విచ్చేసే భక్తులకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించే క్రమంలో భక్తుల సౌకర్యార్థం దేవస్థానం ఆరు కొత్త కియోస్క్ యంత్రాలను అందుబాటులోకి తీసుకువచ్చింది. సుమారు పది లక్షలు విలువతో యంత్రాలను భక్తుల సౌకర్యార్థం కెనరా బ్యాంక్ తమ సేవా కార్యక్రమంలో భాగంగా విరాళంగా అందించింది.ఈ కియోస్క్ యంత్రాలను భక్తులకు మరింత అనుకూలంగా ఉండే విధంగా ఆలయ ప్రాంగణంలోని వివిధ ప్రాంతాలలో ఏర్పాటు చేస్తున్నారు.!!

మూడు యూనిట్లు – ప్రసాదం విభాగంలో!!





ఒక యూనిట్ – చౌల్ట్రీస్ లో!! ఒక యూనిట్ – డోనార్ సెల్ వద్ద !! ఒక యూనిట్ – వ్రత మండపంలో ఏర్పాటు చేస్తున్నట్లు ఈవో వివరించారు.ఈ స్వీయ సేవా కియోస్క్ యంత్రాల యందు భక్తులు తమ అవసరమగు టికెట్లను క్యాష్లెస్ అనగా డిజిటల్ పేమెంట్ ద్వారా పొందవచ్చునని,ఈ స్వీయ సేవా కియోస్క్ యంత్రాల ద్వారా భక్తులు సులభంగా దర్శన టిక్కెట్లు, సేవలు, ప్రసాదాలు, వ్రతాలు ఇతర అనేక సేవలను పొందవచ్చునన్నారు. దీని ద్వారా భక్తులు పెద్ద క్యూలలో నిలబడకుండా, సమయాలపై స్పష్టమైన సమాచారంతో , కౌంటర్ల వద్ద ఆలస్యం లేకుండా వెంటనే బుకింగ్ చేసుకోనుటకు,వేగవంతంగా, సులభంగా, పారదర్శకంగా ఉంటుందన్నారు. కియోస్క్ యంత్రాల ప్రవేశపెట్టడం ద్వారా ఆలయ సేవల్లో ఆధునికీకరణ దిశగా ఒక కీలకమైన ముందడుగు వేసిందని, ఇవి భక్తుల అమూల్యమైన సమయాన్ని ఆదా చేయడమే కాకుండా, కౌంటర్ల వద్ద రద్దీ తగ్గించడంలో సహకరిస్తాయనీ, దీంతో భక్తులకు మరింత ఆనందదాయకం, పారదర్శకతతో కూడిన, ఇబ్బందులేని ఆధ్యాత్మిక అనుభవం కలుగుతుందని పేర్కొన్నారు. అదేవిధంగా భక్తుల సౌకర్యాల అభివృద్ధి కోసం చేసిన ఈ గొప్ప సహకారానికి కెనరా బ్యాంక్ కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# న్యూస్ రిపోర్టర్ పై కేసు నమోదు

*.కొణిజర్ల ప్రభాత వార్త:*

మండల పరిధిలోఈనెల 11వ తేదీన యూరియా బస్తాల కోసం కొణిజర్లలోని పీఏసీఎస్ కేంద్రానికి వచ్చి క్యూలో నిలబడి ఉన్న రైతులతో టీ న్యూస్ ఛానల్ కు చెందిన రిపోర్టర్ సాంబశివరావు,అతని వీడియోగ్రాఫర్, మరో అసిస్టెంట్ ముగ్గురూ కలిసి ముఖాముఖి మాట్లాడుతూ...ప్రభుత్వం రైతులకు సరఫరా చేస్తున్న యూరియా అందరికీ సరిపడా ఉన్నా కూడా,సక్రమంగా చేయడం లేదని, కాంగ్రెస్ పార్టీకి చెందిన వారికి మాత్రమే ఇస్తున్నదని, బీఆర్ఎస్ పార్టీకి చెందిన వారికి ఇవ్వడం లేదని, ప్రభుత్వానికి వ్యతిరేకంగా ధర్నా చేస్తామని వాయిస్ ఇవ్వండని..తనతో పాటు అక్కడ వున్న రైతులకు చెబుతూ.. రెచ్చగొట్టారని కొణిజర్ల గ్రామానికి చెందిన రైతు గంధం నాగరాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు శుక్రవారం కొణిజర్ల పోలీస్ స్టేషన్ లో క్రైం నెం. 259/2025 బీఎన్ఎస్ చట్టంలోని 151, 196, 353(2), రెడ్ విత్ 3(5), రెడ్ విత్ 62 సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని, విచారణ అనంతరం చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఎస్సై సూరజ్ తెలిపారు.

# 17న తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి



*తుర్కపల్లి, సెప్టెంబర్ 13 ప్రభాత వా*

సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని బిజెపి రాష్ట్ర నాయకుడు సుర్వి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శనివారం తుర్కపల్లి మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షుడు మేకల శ్రీనివాస్ ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ విమోచనములు బిజెపి పార్టీ ఎంతో ముఖ్యపాత్ర పోషించిందని ఆ సమయంలో జన సంఘ పార్టీ ఉన్న రోజుల్లో రజాకారులపై ఎన్నో పోరాటాలు చేసి తెలంగాణ ప్రజల తో మమేకమై తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకోవడం జరిగిందని, నరేంద్ర మోడీ 75 జన్మదినం సందర్భంగా దేశవ్యాప్తంగా రక్తదాన శిబిరాలతో పాటు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా ప్రతి గ్రామంలో జాతీయ జెండాను ఎగరవేసి తెలంగాణ విమోచన పోరాటంలో అసువులు బాసిన అమరులకు ఘన నివాళులు అర్పించాలని అన్నారు .ఈ కార్యక్రమంలో నాయకులు కొక్కొండ లక్ష్మీ నారాయణ, యాట పెంటయ్య, కందుకూరి చిన్న చలమయ్య, ఆకుల రమేష్, ఆకుల సైదులు, చాంద్ పాషా, పాముల రామచంద్రం, గొర్ల రామచంద్రం, డొంకెన రాజు గౌడ్, జక్కుల వెంకటేష్, బానోతు శంకర్ నాయక్, మోత్కుపల్లి బిక్షపతి, భీమారం కనకయ్య, తాడికొండ నరసింహులు, ఆకుల భాస్కర్, కందుకూరి వేణు, చిలుకూరి రమేష్, బత్తుల అనిల్ కుమార్, భీమారం నరసింహులు, గుండెబోయిన మల్లేశం, రమేష్ నాయక్, శోభన్ బాబు, జహంగీర్, బొడ్డెల్లి వంశీ పాల్గొన్నారు

# ముందస్తు అరెస్టులు సరైందికాదు

## త్రిబుల్ ఆర్ బాధితులు

*గట్టుప్పల్,13సెప్టెంబర్,ప్రభాతవార్త:*

గట్టుప్పల్ పోలీసులు రైతులు,వామపక్ష నాయకులను శనివారం తెల్లవారుజామున ముందస్తు అరెస్టు చేయడం సరైన విధానం కాదని రైతుసంఘం జిల్లా నాయకుడు చాపల మారయ్య అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యఆర్ఆర్ర్ అలైన్మెంట్ మార్పు చేయాలని భూములు,ఇండ్లు కోల్పోయిన రైతులకు న్యాయమైన మద్దతు కల్పించాలని వామపక్షాలు నిరంతరం ముందుకు వస్తున్నాయని తెలిపారు.చౌటుప్పల్ మండల కేంద్రంలో శుక్రవారం జరిగిన ధర్నా కార్యక్రమాన్ని దృష్టిలో పెట్టుకుని వామపక్ష నాయకులు,సిపిఐ మండల కార్యదర్శి భీమనపల్లి రమేష్,మరికొంతమంది రైతు నాయకులను అక్రమంగా ముందస్తు అరెస్టు చేయడం అస్వీకరించదగిన చర్య అని,ఇది ప్రజాసంక్షేమాన్ని దాటటి ప్రభుత్వ నిర్బంధ



చర్యగా భావించామని ఆయన పేర్కొన్నారు.

భూములు కోల్పోయిన రైతులకు మార్కెట్ కంటే డబుల్ రేటు నష్ట పరిహారం చెల్లించాలని,భూమికి భూమి,ఇండ్లకు ఇండ్లు కట్టించి వారికి ఆశ్రయం కల్పించాలని డిమాండ్ చేశారు.సరైన న్యాయం జరుగకపోతే వామపక్షాల ఆధ్వర్యంలో న్యాయ మార్గాలకోసం నిరంతర ప్రజా ఉధ్యమాలు చేపడతామని మారయ్య తెలిపారు.ఈ కార్యక్రమంలో మోదుగు సత్తిరెడ్డి,శేఖర్రెడ్డి,బండారు అంజయ్య, భీమనపల్లి మారయ్య,కట్ట వెంకన్న,పబ్బు మారయ్య,గుమ్మికొండ అల్వాల్రెడ్డి,వర్కాల యాదగిరి,చెరిపెల్లి చంద్రమౌళి,తదితరులు పాల్గొన్నారు.